Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 02 | సంచిక : 39 | బుధవారం | సెప్టెంబర్ 16, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 39 | Wednesday | 16 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## విద్యే అత్యుత్తమ ఆస్తి, జీవితాంతం నేర్చుకోవడమే అసలైన విజయం

» నిర్మలా సీతారామన్


ప్రజాభూమి ప్రతినిధి, చెన్నై :

"సంపాదించిన సంపద కాలక్రమేణా కరిగిపోవచ్చు, కానీ మనిషిని చివరివరకు వీడని ఏకైక ఆస్తి విద్య మాత్రమే" అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఉద్ఘాటించారు. మంగళవారం చెన్నైలోని 'డాక్టర్ ఎంజీ ఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్' 36వ పట్టభద్రుల సదస్సులో (కాన్వోకేషన్) ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

- మిగతా 2లో..

## రాజకీయ ప్రేరేపిత చర్యలకు కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు

» జీవో నెంబరు 9 మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు » ఈ అంశంపై సమీక్ష నిర్వహించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమి, ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు వేదిక కాకూడదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దురుద్దేశ పూర్వకంగా కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తమ వద్ద పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులపై ఒత్తిడి తెచ్చి ఈ తరహా ఆందోళనలకు, నిరసనలకు పాల్ప డేలా చేస్తున్నట్టు అధికారులు వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధం చేయాల్సిన అభ్యర్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ఆందోళనలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు.

2 పేజీలో..

## ఎపిలో 163 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఎపిలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబర్ 6 నుండి 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రకటించింది. డిప్యూటీ కలెక్టర్లు 11, ట్యాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు 14, డిఎస్పి సివిల్ 36, డిఎస్పి కమ్యూనికేషన్స్ 3, డిఇఒలు 14, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు 1, ఆర్టీవోలు 3, డిప్యూటీ రిజిస్ట్రర్ కోఆపరేటివ్ సర్వీసెస్ 15, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టులు 12, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ 2, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 14, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ 35 పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నటుల్ వెల్లడించింది.

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్..

### పలు కార్యక్రమాలకు శ్రీకారం

» నెల్లూరు నగరంలో ఆధునికీకరించిన రెండు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవం » కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న లోకేశ్ » కోవూరు నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు నెల్లూరు జిల్లాలో పర్యటిం చనున్నారు. ఒకే రోజు రెండు నియోజకవర్గాల్లో ఆయన పలు అభివృద్ధి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందుకు సంబంధిం చిన అధికారిక షెడ్యూల్ వివరాలు విడుదలయ్యాయి.పర్యటనలో భాగంగా తొలుత ఉదయం నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులను, 11:10 గంటలకు మూలపేటలోని డీఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారు.



⏭ వివరాలు 2లో..



## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు:

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు. ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో..

## డీఎస్సీలో అక్రమాలపై సీబీఐ విచారణ జరగాలి

» మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి » ఈనెల 21న శాప్ కార్యాలయం ఎదుటనిరసన » మాజీ మంత్రి అంబటి రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి: మెగా డీఎస్సీ--2025లో జరిగిన అక్రమాలపై, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగిన అవకతవకలపై తక్షణం సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో విజయవాడ శాప్ కార్యాలయం ముందు నిరసన చేపట్టనున్నట్టు మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

2 పేజీలో..



## హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

### » ఏనేటి కోంద్స్ సంక్షేమానికి సీఎం భరోసా

» రాష్ట్ర వ్యవసా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు » సీఎం చంద్రబాబు సానుకూల నిర్ణయం.. ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు » EWC ధ్రువపత్రాలు అందించేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయం » సీఎం చంద్రబాబుకు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపిన ఏనేటి కోంద్స్ కుల ప్రతినిధులు » ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : కోటబొమ్మాళిలి, ఏనేటి కోంద్స్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఆదేశాలు జారీ చేయడం పట్ల ఏనేటి కోంద్స్ కుల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

2 పేజీలో..

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏనేటి కోంద్స్ సామాజిక వర్గం సమస్య చాలా సున్నితమైనదని, ముఖ్యంగా పేద కుటుంబాలు గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నాయని తెలిపారు. గతంలో ఈ సామాజిక వర్గానికి గిరిజనులుగా గుర్తింపు ఉండటంతో పాటు ధ్రువీకరణ



## హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

» 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలి
» కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల నిర్మాణం
» గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందిం చాలనే లక్ష్యంతో ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని

- మిగతా 2లో..



## ట్రామాడోల్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు

» 100 మందుల దుకాణాల్లో తనిఖీలు..
» 55 చోట్ల నిబంధనల ఉల్లంఘనలు
» జంగారెడ్డిగూడెంలో భారీగా ట్రామాడోల్ ఇంజెక్షన్లు స్వాధీనం..
» ఐదుగురి అరెస్టు
» మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : రాష్ట్రవ్యాప్తం గా 100 మందుల దుకాణాల్లో నిర్వహించిన తనిఖీల్లో 55 చోట్ల నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయి. ట్రామాడోల్, ఇతర కఠిన నిబంధనలున్న మందుల కొనుగోలు, విక్రయాల్లో ఈ అక్రమాలు గుర్తించారు.



## సన్మానం తెచ్చిన తంటా..



» మైత్రి లేఅవుట్‌లో టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ » గాల్లోకి కాల్పులు

ప్రజాభూమి, పులివెందుల :

పులివెందుల పట్టణంలోని మైత్రి లేఅవుట్‌లో వినాయక చవితి వేడుకల్లో చిన్న సన్మానం వివాదం పెద్ద ఘర్షణకు దారితీసింది. టీడీపీకి చెందిన పుష్పనాథ్ రెడ్డి, ఆకులగారి విజయ్ కుమార్ రెడ్డి వర్గాల మధ్య బుధవారం రాత్రి జరిగిన ఘర్షణ స్థానికంగా కలకలం రేపింది. మైత్రి లేఅవుట్ లో పుష్పనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.



బుధవారం రాత్రి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డిని సన్మానించలేదని ఆగ్రహించిన ఆయన, పుష్పనాథ్ రెడ్డిని నిలదీశారు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి, తోపులాట జరిగి పుష్పనాథ్ రెడ్డిపై విజయ్ కుమార్ రెడ్డి దాడి చేసినట్లు తెలుస్తోంది.ఈ విషయం తెలుసుకున్న కొత్తపల్లె గ్రామానికి చెందిన పుష్పనాథ్ రెడ్డి వర్గీయులు రాడ్లు, రాళ్లు, కర్రలతో మైత్రి లేఅవుట్ లోని విజయ్ కుమార్ రెడ్డి ఇంటిపైకి దండెత్తారు.


4 లో..

## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు..

777 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

» భారీగా పతనమైన సెన్సెక్స్
» 279 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ
» భారీగా పడ్డ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు
» 4 శాతం క్షీణించిన రియల్టీ సూచీ
» 2 శాతం లాభపడ్డ ఐటీ సూచీ


2లో..



ప్రజాభూమి
బుధవారం, సెప్టెంబర్ 16, 2026


## స్టాక్ మార్కెట్లకు భారీ నష్టాలు..

- 777 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- భారీగా పతనమైన సెన్సెక్స్
- 279 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ
- భారీగా పడ్డ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు
- 4 శాతం క్షీణించిన రియల్టీ సూచీ
- 2 శాతం లాభపడ్డ ఐటీ సూచీ



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. ముడిచమురు ధరలు పెరగడంతో మదుపర్లలో ఆందోళన పెరిగింది. దీంతో మెటల్, రియల్టీ, కెమికల్ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. చివరి గంటలో ఒత్తిడి మరింత పెరగడంతో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 777.94 పాయింట్లు పడిపోయి 74,003.82 వద్ద ముగిసింది. నిఫ్టీ 279.50 పాయింట్లు కోల్పోయి 23,118.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కీలకమైన 23,300 స్థాయిని కోల్పోయింది. ఇప్పుడు 23,000 స్థాయిపై మదుపర్ల దృష్టి నెలకొంది. ఈ స్థాయి కూడా కోల్పోతే నిఫ్టీ 22,800 వరకు పడిపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ పుంజుకుంటే 23,300-23,500 మధ్య నిరోధం ఎదురుకావచ్చని అంచనా వేస్తున్నారు.భారీ షేర్లలో భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్), శ్రీరామ్ ఫైనాన్స్, ఇండిగో ఎక్కువగా నష్టపోయాయి. విస్తృత మార్కెట్‌లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. మిడ్‌క్యాప్ సూచీ 2.12 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 2.43 శాతం పడిపోయాయి. రంగాల వారీగా రియల్టీ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ రియల్టీ సూచీ 4 శాతం క్షీణించింది. కెమికల్ షేర్లు కూడా భారీగా పడిపోయాయి. అయితే ఐటీ షేర్లు మాత్రం మార్కెట్ ధోరణికి భిన్నంగా రాణించాయి. నిఫ్టీ ఐటీ సూచీ దాదాపు 2 శాతం లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 56,000 స్థాయికి దిగువకు వచ్చింది. తదుపరి కీలక మద్దతు 55,500 వద్ద ఉండొచ్చని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.

## రాజకీయ ప్రేరేపిత చర్యలకు కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు



తమ స్వార్థ ప్రయోజనాల కోసమే కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థల యజమానులు దురుద్దేశంతో అభ్యర్థులను నిరసనలకు, ఆందోళనల కోసం ప్రోత్సహించినట్టు తేలిందన్నారు. ఈ అంశాలపై దృష్టి సారించిన సీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన ఈ కోచింగ్ కేంద్రాలు కొందరు అభ్యర్థులను రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9 లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు మార్గదర్శకాలను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అటు అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకూ లోను కాకుండా తమ భవిష్యత్తుపై, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచనలు జారీ చేసింది.

## విద్యే అత్యుత్తమ ఆస్తి, జీవితాంతం నేర్చుకోవడమే అసలైన విజయం

ఈ సందర్భంగా 3,500 మందికి పైగా విద్యార్థులకు పట్టాలు, 26 మందికి పీహెచ్‌డీ డాక్టరేట్లు, 17 మందికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలేజీ విద్య పూర్తవ్వడం అంటే చదువు ముగిసినట్లు కాదు, నిరంతర అభ్యాసం వుండాలని, అది జీవితాంతం సాగే నిజమైన అభ్యాసానికి ఆరంభం మాత్రమేనని తిరుక్కురళ్‌లోని సూక్తులను ఉదాహరిస్తూ మంత్రి పేర్కొన్నారు రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-ఇరాన్ వంటి ప్రపంచ యుద్ధవాతావరణం, ముడిచమురు, ఎరువుల దిగుమతుల కొరత ఉన్నప్పటికీ, దేశం 7.8% ఆర్థిక వృద్ధి రేటుతో సుస్థిరంగా దూసుకుపోతోందని అన్నారు. శాస్త్రవేత్త ఐజాక్ న్యూటన్ సాధించిన విజయాల్లో వినయాన్ని ప్రదర్శించినట్లే, పట్టభద్రులు కూడా వినయాన్ని, నమ్రతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ (ూ×) వంటి నూతన సాంకేతికతలను ఆహ్వానిస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, దేశ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇస్తూ నాయకులుగా ఎదగాలని కోరారు. అలాగే, తమ పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, విద్యాసంస్థలు చేసిన త్యాగాలను, శ్రమను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు.

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

ఏలూరు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నేత ఆళ్ల నాని(ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్). కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం వైఎస్సార్‌సీపీలో చేరి 2019లో మళ్లీ ఏలూరు నుంచి విజయం సాధించారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంతో పాటు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. కోవిడ్ సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన పాత్ర కూడా చర్చనీయాంశమైంది. ఏలూరు రాజకీయాల్లో ఆళ్ల నాని రాజకీయ ప్రస్థానం ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. ఆయన మృతి పట్ల పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

### ఏనేటి కోండ్స్ సమస్యపై మంత్రి అచ్చెన్న చొరవకు

# అభినందనలు



పత్రాలు, ఐటీడీఏ పాఠశాలలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు అందేవని గుర్తు చేశారు.2004 వరకు ఈ సమస్య లేదని, ఆ తర్వాత ప్రభుత్వాలు మారిన నేపథ్యంలో ఏనేటి కోండ్స్ కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో సమస్యలు తలెత్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్య కారణంగా అనేక పేద కుటుంబాలు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు, గృహాలు, విద్యా, హాస్టల్ తదితర సంక్షేమ పథకాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏనేటి కోండ్స్ సమస్య పరిష్కారం కోసం గత రెండేళ్లుగా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నానని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రులతో పలుమార్లు చర్చించినట్లు చెప్పారు. కుల ధ్రువీకరణ అంశానికి శాశ్వత పరిష్కారం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరినట్లు వెల్లడించారు. తన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ఏనేటి కోండ్స్ కుటుంబాలకు తాత్కాలికంగా సంక్షేమ పథకాలు అందేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం పట్ల మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశం సందర్భంగా తమ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, సంక్షేమ పథకాలు అందేలా సానుకూల నిర్ణయం తీసుకునేందుకు కృషి చేసిన మంత్రి అచ్చెన్నాయుడికి ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి చొరవ చూపడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఒకటి రెండు రోజుల్లో సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, ఇళ్లులేని వారికి గృహాల కోసం దరఖాస్తులు, ఇంటి స్థలాలు అవసరమైన వారికి వాటి కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. విద్య, హాస్టల్, గృహ నిర్మాణం తదితర సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ఏనేటి కోండ్స్ పేద కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఏనేటి కోండ్స్ సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేశాను. రెండేళ్లుగా ఈ అంశంపై నిరంతరం ప్రయత్నాలు కొనసాగించాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సానుకూల నిర్ణయంతో ఇప్పుడు తాత్కాలికంగా పరిష్కారం లభించింది. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఏనేటి కోండ్స్ సామాజిక వర్గం ఐక్యంగా ఉండాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. తమకు అండగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉండాలని కుల ప్రతినిధులను కోరారు. ఏనేటి కోండ్స్ సమస్యపై సానుకూలంగా స్పందించి తాత్కాలిక పరిష్కారం చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఈ సందర్భంగా కుల ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోటబొమ్మాళి, సారవకోట, పాతపట్నం, టెక్కలి, సంతబోమ్మాళి మండలాలకు చెందిన ఏనేటి కోండ్స్ ప్రతినిధలు రాజేష్, గణపతి, రాజేష్. తదితరలు పాల్గొన్నారు,

## హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక

సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్ మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1.5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లోనూ నిర్మాణం చేయాలని సీఎం సూచించారు. డిసెంబరు 2026 నాటికల్లా 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద రాష్ట్రంలో 18.72 లక్షల ఇళ్ల మంజూరు కాగా.. ఇప్పటి వరకూ 13.20 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 16.11 లక్షల ఇళ్లకు గానూ ఇప్పటికే 11.31 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గానూ 1.88 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని సీఎంకు వివరించారు. 2027 డిసెంబరు నాటికి 75 వేల కొత్త గృహాలను మంజూరు అయ్యేలా చూడటంతో పాటు 1.5 లక్షల ఇళ్లను పైప్ లైన్ లోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి,



పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని సీఎం స్పష్టం చేశారు.

**ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణ :** ఇంటి స్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసుకుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించిన అనంతరం తుది జాబితాలను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లే అవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్ధిదారులకు మ్యాపింగ్, నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సీఎం సూచించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

**పారిశ్రామిక టౌన్ షిప్ ల నిర్మాణం :** కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్ షిప్ లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీసిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్ షిప్ ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హౌసింగ్ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ట్రామాడోల్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు

వీటిలో 53 చిన్నస్థాయి ఉల్లంఘనలు కాగా, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు చోట్ల పెద్ద మొత్తంలో మందుల కొనుగోలు, విక్రయాలు జరిగినా సంబంధిత బిల్లులు చూపించలేదు. అధికారులు కొనుగోలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వానికి అందిన సమాచారం మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో గుర్తించిన అంశాలతో అధికారులు మంత్రి సత్యకుమార్‌కు నివేదిక అందజేశారు.ఈ రాష్ట్రవ్యాప్త తనిఖీలకు దారితీసిన ఘటన జంగారెడ్డిగూడెంలో వెలుగుచూసింది. జీలుగుమిల్లి గ్రామంలోని ఆయిల్‌పామ్ తోటలో పెద్ద సంఖ్యలో ఖాళీ, పగిలిన ఇంజెక్షన్ సీసాలు, వాడిన సిరంజీలు కనిపించడంతో జంగారెడ్డిగూడెం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పి.మల్లికార్జున్ అక్కడికి వెళ్లి పరిశీలించారు. అవి ట్రామాడెక్స్, ట్రామెక్ పేర్లతో ఉన్న ట్రామాడోల్ ఇంజెక్షన్లుగా గుర్తించారు.ట్రామాడోల్‌ను తీవ్రమైన నొప్పిని తగ్గించేందుకు వైద్యపరంగా ఉపయోగిస్తారు. అయితే మత్తు కలిగించే ప్రభావం ఉండటంతో కొందరు దీనిని మాదకద్రవ్యాలకు ప్రత్యామ్నాయంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందువల్ల వైద్యుల సూచన మేరకు, నిబంధనల ప్రకారం మాత్రమే ఈ మందును విక్రయించాలి. అయితే కొందరు మందుల దుకాణాల నిర్వాహకులు మధ్యవర్తులతో కలిసి సరైన బిల్లులు, రికార్డులు లేకుండా విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ట్రామాడోల్ తయారీ సంస్థల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పంపిణీ వివరాలను అధికారులు సేకరించి పరిశీలించారు. జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని కొన్ని మందుల దుకాణాలు పెద్ద



మొత్తంలో ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. దీంతో శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, డి.రూప పెడ్డింటి మెడికల్ ఏజెన్సీల్లో తనిఖీలు నిర్వహించారు.శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ ఈ ఏడాది రెండు బిల్లుల ద్వారా 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే వాటి విక్రయ బిల్లులు, నిల్వ వివరాలను చూపించలేదు. విచారణలో నాలుగు పెట్టెల ట్రామాడెక్స్ ఇంజెక్షన్లను స్నేహితుడి చెక్కపనుల దుకాణంలో దాచినట్లు బయటపడింది. అక్కడ తనిఖీ చేయగా 7,550 ఇంజెక్షన్లు లభించడంతో అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇంజెక్షన్లను జంగారెడ్డిగూడెం, మేడ్యానపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్లు విచారణలో వెల్లడైంది.

మరోవైపు డి.రూప పెడ్డింటి మెడికల్ ఏజెన్సీ గత రెండేళ్లలో 5,200 ట్రామెక్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిలో 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు చూపించారు. అయితే తెలంగాణ అధికారులు ఆ లావాదేవీ నకిలీదని గుర్తించారు.

నకిలీ బిల్లులు తయారు చేసి, వాస్తవానికి ఆ మందులను ఇతర దుకాణాలకు బిల్లులు లేకుండా సరఫరా చేసినట్లు విచారణలో బయటపడింది. ఈ వ్యవహారంపై డ్రగ్స్ నియంత్రణ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జంగారెడ్డిగూడెం పోలీసులు ఐదుగురిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అరెస్టయిన వారిలో మందుల దుకాణాల యజమానులు, ఒక ఉద్యోగి ఉన్నారు.జంగారెడ్డిగూడెం ఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాలపై ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ తదుపరి చర్యలకు సిద్ధమైంది. పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు చేసిన మందుల దుకాణాల లైసెన్సులు రద్దు చేసేందుకు చర్యలు చేపడుతోంది. ట్రామాడోల్ లేదా ఇతర కఠిన నిబంధనలున్న మందులను అక్రమంగా తరలించడం, అనుమతి లేకుండా నిల్వ చేయడం, సరైన రికార్డులు లేకుండా విక్రయించడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పోలీసులతో, ఇతర అమలు సంస్థలతో కలిసి దర్యాప్తు కొనసాగిస్తూ, రికార్డుల పరిశీలన ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు పేర్కొన్నారు.

## డీఎస్సీలో అక్రమాలపై సీబీఐ విచారణ జరగాలి

స్పోర్ట్స్ కోటాలో తప్పుడు సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారని వైఎస్సార్సీపీ మొదటి నుంచీ ప్రశ్నిస్తోందని అంబటి రాంబాబు గుర్తు చేశారు. అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు దక్కకుండా అన్యాయం చేసి, అనర్హులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆయన విమర్శించారు. చివరకు ప్రభుత్వ శాఖల్లోనే కొన్ని స్పోర్ట్స్ సర్టిఫికెట్లు తప్పుడువని తేలుతున్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు సైతం తమకు ఉద్యోగం ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదని చెప్పే పరిస్థితి వచ్చిందంటే.. ఈ నియామక ప్రక్రియ ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

**ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ :**

**సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారు? :** డీఎస్సీ నియామక ప్రక్రియలో రోజుకొక అక్రమం బయటకు వస్తోన్నా, అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు న్యాయవిచారణ జరపడం లేదు. వైయస్సార్‌సీపీ అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అధికారుల చేత మాట్లాడించే ప్రయత్నం చేస్తున్నారు. డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా జరిగాయని తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేష్ చెబుతున్నారని, తప్పు జరగలేదని భావించినప్పుడు విచారణ జరిపించి నిజాలను ప్రజల ముందు పెట్టాలి. మరి ఆ పని ఎందుకు చేయడం లేదు? డీఎస్సీ నియామకాల్లో మీరు ఏ తప్పు చేయనప్పుడు, సీబీఐ విచారణకు ఎందుకు వెనుకాడుతున్నారు.

**నిరుద్యోగులకు అన్యాయం జరిగితే వైయస్సార్‌సీపీ చూస్తూ ఊరుకోదు:** అర్హత ఉన్నవారికి ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. తమకు కావాల్సిన వారికి ఉద్యోగాలు ఇచ్చుకునే కార్యక్రమం జరిగింది. అహర్నిశలు కష్టపడి చదువుకుని, ఉద్యోగం వస్తుందనే ఆశతో పరీక్షలకు హాజరైన నిరుద్యోగులకు ఈ విధంగా అన్యాయం చేయడం దారుణం. డీఎస్సీ గురించి ప్రశ్నిస్తే ఏపీపీఎస్సీలో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ఆరోపిస్తోంది. దానికి గట్టిగా బదులిచ్చిన శ్రీ వైయస్ జగన్, దాంతో పాటు, డీఎస్సీ--2025పైనా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కానీ, దానికి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు సమాధానం లేదు. ఈ మెగా డీఎస్సీలో అన్యాయానికి గురైన అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పార్టీ తరపున పోరాడుతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.

## నేడు నెల్లూరు జిల్లాకు మంత్రి లోకేశ్..


విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించే అవకాశం ఉంది. మధ్యాహ్నం కోవూరు నియోజకవర్గంలో పర్యటన కొనసాగుతుంది. 12:15 గంటలకు కోవూరు పట్టణంలోని నెల్లూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చెన్నై-విజయవాడ హైవే వద్ద ఏర్పాటు చేసిన వేదికపై కోవూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగే సమన్వయ సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. ఈ పర్యటనకు సంబంధించి స్థానిక టీడీపీ నేతలు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## సన్మానం తెచ్చిన తంటా..

ఇంటి కిటికీ అద్దాలను, ఇంటి ముందు ఉన్న మూడు వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.ఘర్షణ విషయం తెలుసుకుని ఇరువర్గాలను శాంతింపజేసేందుకు హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే అక్కడ పరిస్థితి అదుపు తప్పడంతో ఆయన వెంట ఉన్న భద్రతా సిబ్బంది గాల్లోకి కాల్పులు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కాల్పుల శబ్దంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న ఎస్పీ, సీఐ, ఎస్ఐలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఘర్షణకు కారణమైన ఆకులగారి విజయ్ కుమార్ రెడ్డి, పుష్పనాథ్ రెడ్డి వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వినాయక చవితి వేడుకల్లో రాజకీయ విభేదాలు చోటుచేసుకోవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ**



లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ముమ్మనేని నాని మాతృమూర్తి కోటేశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక నిమ్మల తోట లోని సీయోనూ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోపిదేవి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు ముమ్మనేని నాని, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నర్రా సాయి బాబు,కస్తూరి ప్రసాద్, వరద హర గోపాల్, ఉప్పాల సాంబశివరావు, పామర్తి వెంకటేశ్వరరావు, అంబటి బసవ శంకరరావు,టీడీపీ నాయకులు మోర్ల రాంబాబు, ఐనంపూడి భాను తదితరులు పాల్గొన్నారు

## కృష్ణాజిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విక్కుర్తి

**ప్రజ భూమి ప్రతినిధి అవనిగడ్డ**



ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా నియమితులైన విక్కుర్తి శ్రీనివాసరావు మచిలీపట్నం కలెక్టరేట్‌లో కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు దుశ్శాలువ కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం అవనిగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను విక్కుర్తి శ్రీనివాసరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విక్కుర్తి ప్రస్తావించిన సమస్యలపై కలెక్టర్ డి.కె. బాలాజీ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అంశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేకుండా పని చేయాలి

**ఇంజినీరింగ్ అధికారులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలు**

**సర్ ఆర్థర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కే.ఎల్.రావులను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి వేడుకలు, ఇంజినీర్స్ దినోత్సవ వేడుకలు**

**ఎమ్మెల్యే సత్కారం అందుకున్న డీఈఈ పగడాల సురేష్**

**ఉత్తమ పనితీరుకు ప్రశంసాపత్రాలు, పోటీలో విజేతలకు నగదు బహుమతులు అందించిన ఎమ్మెల్యే**



**ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ**

అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాల్లో ఇంజినీరింగ్ అధికారులు రాజీపడకుండా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం అవనిగడ్డ ఎంపీడీఓ కార్యాలయంలో సుప్రసిద్ధ సివిల్ ఇంజినీర్ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 166వ జయంతి వేడుకలు, జాతీయ ఇంజినీర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయతీ రాజ్ శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖలోని ఇంజినీరింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనల ప్రకారమే పని చేయాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలతో పనిచేసే ఇంజినీర్లు మాత్రమే ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారన్నారు. దేశం గర్వించదగ్గ మహోన్నత ఇంజినీర్లు సర్ ఆర్థర్ కాటన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కే.ఎల్.రావు అంకితభావంతో ప్రాజెక్టులు నిర్మించి దేశ ప్రగతికి బాటలు వేశారన్నారు. వారి స్ఫూర్తితో నేటి యువ ఇంజినీర్లు ప్రజల్లో గుర్తింపు తెచ్చుకునేలా పని చేయాలని పిలుపునిచ్చారు. రహదారుల నిర్మాణంలో నిబంధనలకు కీలక ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యతా ప్రమాణాలతో పది కాలాల పాటు నిలిచే రహదారులు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా నామినేషన్ విధానంలో మంజూరయ్యే నిధులతో చేసే అభివృద్ధి పనుల్లో అధికారులు, సిబ్బంది ఖచ్చితంగా నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు నూరు శాతం పాటించి ప్రజలకు పటిష్టమైన రహదారులు అందించి, ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయటంతో పాటు, తమ నిరంతర ప్రయత్నంతో ప్రభుత్వం కేటాయించే నిధులకు సార్థకత చేకూర్చాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాలు, ఈ వేడుకలు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎంపీపీ తుంగల సుమతి, తహసీల్దార్ బీ.అంకాలు, ఇంచార్జి ఎంపీడీఓ వనజ, పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, ఏఈఈలు బొప్పన శ్రీనివాసరావు, సీహెచ్ బ్రహ్మానంద బాబు, వి.విజయకుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ఇంజనీర్లు వినూత్న ఆలోచనలతో మెరుగైన ఫలితాలు సాధించాలి

**స్థానిక పరిష్కారాలతో అభివృద్ధికి కొత్త మార్గాలు అన్వేషించాలి**

**ఇంజనీర్స్ డే సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఘన నివాళులు**

**ప్రజా భూమి ప్రతినిధి మచిలీపట్నం:**



పరిమిత వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ స్థానిక సమస్యలకు తక్కువ ఖర్చుతో, వేగంగా, సమర్థవంతమైన పరిష్కారాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఇంజనీర్లకు సూచించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమన్నారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా, మౌలిక వసతులు మెరుగుపడాలన్నా ఇంజనీర్ల సేవలు ఎంతో అవసరమన్నారు. అందువల్ల ప్రతి ఏడాది జిల్లాలో ఇంజనీర్స్ డేను ఒక సంప్రదాయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాయకమన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన వినూత్న ఆలోచనలు, క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావంతో భారతరత్న స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. పరిమిత వనరులతోనే అద్భుతమైన పరిష్కారాలను కనుగొనడమే ఇంజనీరింగ్ నైపుణ్యానికి అసలైన నిదర్శనమన్నారు. ప్రభుత్వ పనుల్లో సాధారణ విధానాలను మాత్రమే అనుసరించకుండా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను రూపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రహదారులు, తాగునీటి పథకాలు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల పనుల్లో తక్కువ వ్యయంతో మెరుగైన ఫలితాలు సాధించే విధానాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. నిబంధనల్లోని షెడ్యూల్ ఆఫ్ రేట్స్‌కు సరిపోకపోయినా, ప్రజలకు మెరుగైన సేవలు అందించే పరిష్కారాలను పరిశీలించాలని అన్నారు. మనకు అపరిమిత వనరులు, అపరిమిత సమయం ఉంటే ఇంజనీర్ అవసరం ఉండకపోవచ్చు. పరిమిత వనరులతో అసాధారణ పరిష్కారాలను కనుగొనడమే ఇంజనీర్ అసలైన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పనిని ఇంకా సమర్థవంతంగా, ఇంకా త్వరగా, ఇంకా తక్కువ ఖర్చుతో ఎలా చేయగలం? అనే ఆలోచనతో చేపట్టాలని ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. ఇలాంటి ఆలోచనా విధానంతో పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు, ఇంజనీరింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణరావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ హరిబాబు, హౌసింగ్ పీడీ వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణా యూనివర్సిటీలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం: వీసీ ఆచార్య కె. రాంజీ**

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**



భారతరత్న, ప్రఖ్యాత భారతీయ ఇంజనీర్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 15న నిర్వహించే ఇంజనీర్స్ డే వేడుకలను కృష్ణా విశ్వవిద్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య వై.కె. సుందరకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విద్యా, ఇంజనీరింగ్ రంగాల్లో విశేష సేవలు అందించి దేశ అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన సేవలకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు లభించిందన్నారు. కర్ణాటకలోని బెలగావిలో ఉన్న విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఆయన ప్రతిభకు లభించిన గౌరవానికి నిదర్శనమన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష మాట్లాడుతూ వ్యవసాయ, సాగునీటి రంగాల అభివృద్ధికి విశ్వేశ్వరయ్య అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ డీన్ ఆచార్య ఆర్. కిరణ్ కుమార్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఎం. బాబు రెడ్డి, డా. ఆర్. విజయకుమారి, ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగరతీరంలో కొలువుదీరిన విజయగణపతి



**63 అడుగుల మట్టి మహాగణపతికి వైభవంగా పూజలు.**

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు.**

**11 రోజుల పాటు ఉత్సవాలు.**

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం మంగినపూడి సాగర తీరంలో మహాగణపతి ఉత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో [illegible] ప్రారంభమయ్యాయి. సాగరతీరంలో 63 అడుగుల ఎత్తులో మట్టితో రూపొందించిన విజయగణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గణనాథుని దర్శించుకునేందుకు కృష్ణాజిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విజయగణపతి విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, నీలిమ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాగణపతికి విశేష పూజలు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర--నీలిమ దంపతులతో పాటు పలువురు దంపతులు శ్రీ లక్ష్మీ గణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తదితర ప్రముఖులు మంగినపూడి సాగరతీరానికి చేరుకుని మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయగణపతిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. దీంతో మంగినపూడి సాగర తీరం భక్తజన సందోహంతో సందడిగా మారింది. గణనాథుని దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉత్సవాల్లో భాగంగా మహాగణపతి ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళావేదికపై సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి, ఆధ్యాత్మికత, కళా కార్యక్రమాల సమ్మేళనంగా ఉత్సవ ప్రాంగణం సందడిగా కనిపించింది. 11 రోజుల పాటు జరిగే మహాగణపతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రత, జనసమూహ నియంత్రణ, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు.

## హిందీలో దొడ్డాక మోక్షజ్ఞ విశేష ప్రతిభ

**మూడు ప్రతిభా పురస్కారాలు సొంతం**

**మచిలీపట్నం,ప్రజా భూమి ప్రతినిధి**



జాతీయ భాష హిందీలో విశేష ప్రతిభ కనబరిచిన దొడ్డాక మోక్షజ్ఞ మూడు ప్రతిభా పురస్కారాలను సాధించాడు. స్థానిక భారతీ హిందీ మహావిద్యాలయ భవనంలో 'స్వతంత్ర భారత జాతి సమైక్య సంక్షేమ దినోత్సవం'గా 77వ హిందీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన మోక్షజ్ఞకు మూడు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో వై.వి. నాగభూషణరావు, యర్రంశెట్టి మోహనసింధు, డా. ఇంద్రజానాయుడు తలుపుల, శ్రీమతి రజియా బేగమ్, 'గోస్వామి' పలాస్త్రీ అధినేత డా. యర్రా సుబ్రహ్మణ్యం, భారతీ హిందీ మహావిద్యాలయ ట్రస్ట్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శ్రీమతి సిహెచ్. విజయభారతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రాదేశిక, మాతృభాషలతో పాటు జాతీయ స్థాయి వ్యవహారాల్లో ఉపయోగపడే హిందీ భాషను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హిందీ భాషపై విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మోక్షజ్ఞ తండ్రి విశ్వనాథ రాఘవన్ ప్రముఖ హిందీ అధ్యాపకులుగా సేవలందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హిందీ భాషాభిమానులు, ప్రచారకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీల అమలుకు కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత పోరుబాట

**రెగ్యులరైజేషన్, 100 శాతం స్థూల వేతనం ఇవ్వాలి అని డిమాండ్..**

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.**

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**



వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ ఉద్యోగులు శాంతియుత పోరుబాటకు సిద్ధమయ్యారు. ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 30 రోజులపాటు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని, ప్రధాన డిమాండ్‌గా ఉన్న ఉద్యోగుల క్రమబద్ధీకరణను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 100 శాతం స్థూల వేతనం చెల్లించడంతో పాటు ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి, కమిషనర్, సంయుక్త సంచాలకులు, వైద్య విద్య సంచాలకులు, ప్రజారోగ్య సంచాలకులు, వైద్య సేవల సంచాలకులు తదితర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినట్లు కమిటీ నాయకులు తెలిపారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి 30 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 100 శాతం స్థూల వేతనం తదితర ఆర్థిక అంశాలపై కూడా 30 రోజుల్లో చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే హామీలు ఇచ్చి అమలులో మాత్రం జాప్యం చేయడం సరికాదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 30 రోజుల శాంతియుత నిరసన కార్యక్రమాల అనంతరం కూడా ప్రభుత్వం స్పందించకపోతే, హామీల అమలు తీరును బట్టి తదుపరి కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని కాంట్రాక్ట్ ఉద్యోగుల కమిటీ నాయకులు హెచ్చరించారు.

## కేబుల్ బిల్లు చెల్లించలేదని వినియోగదారుడిపై దాడి

**రాడ్డుతో తలపై మోదడంతో తీవ్ర గాయం..**

**ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**మచిలీపట్నం ప్రజా భూమి ప్రతినిధి**



మచిలీపట్నం పంచాయతీరాజ్ కాలనీలో కేబుల్ బిల్లు చెల్లించలేదన్న కారణంతో ఓ వినియోగదారుడిపై కేబుల్ ఆపరేటర్, అతని కుమారుడు దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. పంచాయతీరాజ్ కాలనీకి చెందిన వేణుగోపాలరావు కేబుల్ బిల్లు చెల్లించలేదన్న విషయంపై తండ్రి, కొడుకులు అతనితో గొడవకు దిగినట్లు ఈ క్రమంలో కేబుల్ ఆపరేటర్ కుమారుడు రాడ్డు తీసుకుని వేణుగోపాలరావు తలపై మోదినట్లు బాధితుడు మీడియాకి తెలిపారు. ఈ దాడిలో వేణుగోపాలరావు తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**



మచిలీపట్నం మంగినపూడి బీచ్ రోడ్డులో సోమవారం పండుగ సందర్భంగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కుక్క అకస్మాత్తుగా అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. పండుగ సందర్భంగా మంగినపూడి బీచ్‌లోని విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కుక్క అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డుపై పడిపోయాడు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు క్షతగాత్రుడికి చికిత్స అందించారు.

## గూడూరు మండలంలో వీర్నాల ఫౌండేషన్ సేవా సందడి

**- ఉచిత కంటి పరీక్షల శిబిరం సక్సెస్**

**17న భారీగా ఉచిత కళ్లజోళ్ల పంపిణీకి సన్నాహాలు - ఫౌండర్ వీర్నాల బాలాజీ**

**మచిలీపట్నం,ప్రజా భూమి ప్రతినిధి**



పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే మహోన్నత లక్ష్యంతో వీర్నాల ఫౌండేషన్ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గం, గూడూరు మండలం కొకనారాయణపాలెం గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఫౌండేషన్ ఫౌండర్, యువ సామాజిక సేవకులు వీర్నాల బాలాజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ శిబిరం జరిగింది. ఉదయం నుండే గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ప్రత్యేక వైద్య బృందంతో పరీక్షలు. ప్రముఖ కంటి వైద్య నిపుణుల బృందం అత్యాధునిక పరికరాలతో ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు సమస్యలు, శుక్లాలు, దృష్టి లోపాలను గుర్తించి తగిన మందులు, జాగ్రత్తలను సూచించారు. 17 వ తేదినఉచిత కళ్లజోళ్ల పంపిణీ. ఈ సందర్భంగా ఫౌండర్ వీర్నాల బాలాజీ మాట్లాడుతూ... "ఈ రోజు పరీక్షల్లో కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించిన వారందరికీ ఈ నెల 17వ తేదీన ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేయబోతున్నాము. డబ్బు లేక కంటి చూపు కోల్పోకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేపట్టాము. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే మా ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం. రాబోయే రోజుల్లో మచిలీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామ పెద్దలు బాలాజీ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వీర్నాల ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, పాల్గొన్నారు

## బీసీ విద్యార్థులకు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణకు ప్రముఖ శిక్షణా సంస్థల నుండి టెండర్ల ఆహ్వానం....

**సంచాలకులు డా. ఏ.మల్లికార్జున.**


**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ,**

రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని బీసీ భవన్ నందు గల 'ఏపీ స్టేట్ స్టడీ సర్కిల్' ద్వారా 2026--27 విద్యా సంవత్సరానికి గాను వెనుకబడిన తరగతుల (బీసీ) అభ్యర్థులకు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్ మరియు మెయిన్స్) ఉచిత శిక్షణ (3వ బ్యాచ్) అందించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయటం జరిగిందని సంచాలకులు డా. ఏ మల్లికార్జున తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హత గలిగిన ప్రముఖ శిక్షణా సంస్థల నుండి ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారన్నారు. ఆన్‌లైన్ షార్ట్ టెండర్ నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేయడం జరిగింది అన్నారు. టెండర్ల దాఖలుకు ఈనెల17 ఆఖరి తేదీ అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రీ-బిడ్ సమావేశం అక్టోబర్ 1న నిర్వహిస్తామని, టెండర్ల పరిశీలన మరియు ఖరారు ప్రక్రియ అక్టోబర్ 5న నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చునని బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ.మల్లిఖార్జున ఆ ప్రకటనలో తెలిపారు

## ఏపీసీపీడీసీఎల్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**ఇంజనీర్ల ఆలోచనలు -- దేశ ప్రగతికి పునాదులు: సీఎండీ పి. పుల్లారెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ,**



భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విజయవాడలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇంజనీర్లకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం, సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలను స్వీకరిస్తూ విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ భద్రత, సరఫరా నాణ్యత, అంతరాయాల నివారణకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సాంకేతిక నైపుణ్యం, దేశ సేవా స్ఫూర్తి ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని సీఎండీ పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల ఆలోచనలు -- దేశ ప్రగతికి పునాదులు" అనే స్ఫూర్తితో నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యుత్ రంగంలో మరింత ప్రగతి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంజనీర్‌గా వివిధ విశిష్ట పదవుల్లో సేవలందించి, ప్రస్తుతం ఏపీసీపీడీసీఎల్ సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న పి. పుల్లారెడ్డిను ఇంజనీరింగ్ అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ టెక్నికల్ శ్రీ ఆవుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఉ హెచ్ఆర్డీ టీవీఎస్ఎన్ మూర్తి, ఇతర ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగులు పాల్గొని ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఆరుగురు అరెస్టు.. రూ.9,700 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం సింహాద్రి అప్పారావుపేట గ్రామంలో సోమవారం పేకాట స్థావరంపై పోలీ సులు దాడి చేశారు. ఎస్సై నాగరాజుకు అందిన సమాచారం మేరకు ఆయన సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9,700 నగదు, రెం డు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగ రాజు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు, పేకాట తదితర జూద కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఆళ్ళ నాని మృతి తీవ్ర దిగ్భ్రాంతికరం: బడేటి చంటి

**మూడుసార్లు ఎమ్మెల్యేగా,మాజీ ఉప ముఖ్య మంత్రిగా పనిచేసిన నాని**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని విశాఖపట్నంలో గుండెపోటుతో మృతి చెందారన్న వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టీడీపీ జిల్లా అధ్యక్షు లు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆళ్ళ నాని హేలాపురి అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని ఆయన గుర్తుచేశారు.చిన్న వయసు లోనే రాజకీయ రంగప్రవేశం చేసిన ఆళ్ళ నాని, పలు ఓటములు ఎదురైనా మొక్కవోని దీక్షతో రాజకీయాల్లో కొనసాగి విజయా లు సొంతం చేసుకున్నారని కొనియాడారు.ఆళ్ళ నాని మళ్లీ క్రియాశీలక రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తారని భావిస్తున్న తరుణంలో ఆయన మృతి వార్త వినడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు.ప్రజా జీవితంలో ఆళ్ళ నాని చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన మృతికి ప్రగాఢ సంతాపం, నివాళులు అర్పిస్తూ కుటుంబ సభ్యులకు బడేటి చంటి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇంజనీర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక దుర్గా తేజ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంగా కావేరి సీడ్స్ కార్యాలయంలో ఇంజనీర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.క్లబ్ అధ్యక్షురాలు ఎస్. మాణిక్యాంబ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఫాదర్ పి.బాల, లయన్స్ ఇండియా మ్యాగజైన్ అసోసియేట్ ఎడిటర్ వి.కె. పంకజాక్షన్, గంగా కావేరి సీడ్స్ జనరల్ మేనేజర్ వి.వి. అనంతరామం మాట్లాడుతూ విశ్వేశ్వర య్య దేశ అభివృద్ధికి ఇంజనీరింగ్‌ను వినియోగించిన మహనీయుడని అన్నారు.అనంతరం ఇంజనీర్లు సిహెచ్.మారుతి వెంకటరత్నం, ఎస్.ఎస్.ఎల్.కె.రవికాంత్, బి.ఎన్.ఎస్.మూర్తిబాబు, కొమ్మారెడ్డి నరేంద్రబాబు, బలుసు రామకృష్ణలను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కోఆర్డినేటర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, వ్యాఖ్యాత వి. వెంకటస్వామి,క్లబ్ సభ్యులు డి.వి.రమణ, యు.నాగేశ్వరరావు,గీత పంకజ్ పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని మృతి.

**-ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విషాదం చోటుచేసుకుంది..**

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.



ఏలూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ అలి యాస్ ఆళ్ల నాని ఉదయం విశాఖపట్నంలో గుండె పోటుతో ఆయన తుది శ్వాస విడిచారు.ఆళ్ల నాని మృతి వార్తతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో విషాద ఛాయలు అలుముకున్నా యి.2004, 2009లో ఏలూరు ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించిన ఆళ్ల నాని.. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరా రు.2019 ఎన్నికల్లో ఏలూరు నుంచి విజ యం సాధించి.. వైఎస్ జగన్ మంత్రివర్గంలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టా రు. అదే సమయంలో డిప్యూటీ సీఎంగా కూడా పనిచేశారు.రాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా గుర్తింపు పొందిన ఆళ్ల నాని మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎస్ఎంఆర్ పెదబాబు , డాక్టర్ ఘంటా ప్రసాదరావు, తదితర ప్రముఖులు, అభిమానులు, అనుచరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నా రు.ఆళ్ల నాని మృతి.. ఏలూరు రాజకీ యాల్లో విషాదం చోటు చేసుకుంది. రాజకీయాల్లో తనదం టూ ప్రత్యేక పాత్ర పోషించినటువంటి నేత నేడు మృతి చెందడంతో రాజకీయ వర్గాలవారు జీర్ణించుకోలేకపోతున్నారు.

## జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అజయ్ కుమార్ ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అయిన డి. వి.ఆర్. యస్ ఎస్.ఎస్. హెచ్. యస్ మూర్తిని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రోజు భారత రత్న, గొప్ప ఇంజనీర్, మైసూర్ దివాన్ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి. ఆయన 1861 సెప్టెంబర్ 15న జన్మించారు. ఆయన దేశానికి చేసిన సేవలకు గుర్తుగా 1968 నుండి ఈ రోజును ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నాము.సర్ విశ్వేశ్వరయ్య కృష్ణ0రాజ వడయార్ సాగర్ డ్యామ్, భద్రావతి ఐరన్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ వంటి ఎన్నో అద్భుత కట్టడాలను నిర్మించా రు. ఆయనను "ఆధునిక భారతదేశ ఇంజనీరింగ్ పితామహుడు" అంటారు.ఈ రోజు ఇంజనీ ర్లందరూ దేశ అభివృద్ధిలో తమ పాత్రను గుర్తుచేసుకుంటారు. రోడ్లు, వంతెనలు, భవనాలు, సాఫ్ట్ వేర్, మిషన్లు అన్నీ ఇంజనీర్ల సృష్టే..దేశాన్ని నిర్మిస్తున్న ప్రతి ఇంజనీర్ కు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగినీడి వెంకట రంగారావు. శ్రీధర్. నిట్టల శివ శైలజ. సుబ్బారావు పాల్గొన్నారు.

# అందరూ పూజించాల్సిన దైవం విశ్వకర్మ పరమాత్మ

- **కులమతాలకు అతీతంగా విశ్వకర్మ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**
- **ఆం.ప్ర విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు శివ శ్రీ.**

ప్రజా భూమి బ్యూరో ఏలూరు జిల్లా.

విశ్వాన్ని సృష్టించి, పాలిస్తూ ప్రళయకాలంలో తనలో లయంచేసుకునే పరమాత్మ ముక్కోటి దేవతలను 84లక్షలజీవరాసులను సృష్టించి వారికి శక్తినిచ్చిన కులమతాలు, వర్ణవర్గాలకు అతీతంగా సమస్త మానవాళి పూజించవలసిన మహోన్నత దైవం విశ్వకర్మ పరమాత్మ అని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు , ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) అన్నారు. స్థానికధర్మపీఠం కార్యాల యంలో స్థానిక నాయకులతో కలశి విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ ఆహ్వాన పత్రిక ను ఆవిష్క రించారు.ఈసందర్భంగా శివశ్రీ మాట్లాడుతూ వేద వాఙ్మయం ప్రామాణికంగా ఈవిశ్వాన్ని విశ్వంలోని జీవరాసులను సృ ష్టించి, పాలిస్తూ ప్రళయకాలంలో తనలో లయంచేసుకునే పరమాత్మ, ముక్కోటి దేవతలను 84లక్షలజీవ రాసులను సృష్టించి వారికి శక్తినిచ్చి వారిలో ప్రాణ శక్తిగా ఆత్మగా కొలువై ఉన్న పరమాత్మ యే విశ్వకర్మ అని పేర్కొన్నా రు.సెప్టెంబర్ 17న కన్యా సంక్రమణం సందర్భంగా దేశ వ్యాప్తంగా విశ్వకర్మ పూజా మహోత్సవాలు, యజ్ఞ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించ డం ఆనవాయితీగా వస్తోందన్నారు. విశ్వకర్మ పరమాత్మను ఒక కులానికి లేదా వర్గానికి పరిమితం చేయకుం డా సమస్త సృష్టికి మూలమైన విశ్వసృష్టికర్తగా ప్రజలు దర్శిం చాలని ఆయన కోరారు.వేదమే ప్రమాణం అని పేర్కొంటూ, ఋగ్వేదం, యజు ర్వేదం, సామ వేదం, అధర్వణవేదాలలో సృష్టి కర్త తత్వం విశదీకరించబడిందన్నారు. విశ్వ కర్మ పర మాత్మనే సమస్త సృష్టికి మూలకర్తగా వేదసూ క్తాలు స్తుతిస్తున్నాయని తెలిపారు. భారతదేశం వేదభూమి, ధర్మభూమి, కర్మభూమి, పుణ్యభూ మి, జ్ఞానభూమి అని, మహర్షులు అందించిన వేదజ్ఞానం మానవాళికి మార్గదర్శకమని శివశ్రీ అన్నారు.సెప్టెంబర్ 17న ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పండుగగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో విశ్వ కర్మ పూజా మహోత్సవాలు నిర్వహించడం



అభినందనీయమన్నారు. అలాగే వివిధ సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తం గా నిర్వహిస్తున్న కార్యక్రమాలు విశ్వకర్మ తత్వ ప్రచారానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో పడమరవీధి విశ్వకర్మ-వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆలయకమి టి, ఏలూరు పట్టణ స్వర్ణకార సంఘం సం యుక్తంగా ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఈకార్యక్రమానికి ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణ చంటి హాజరవుతున్నారు. వైఎమ్ఏ హెచ్ ఏ హాలులో శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి , కైకలూరులో ప్రత్యేకంగా సంఘం నిర్మించిన రథాన్ని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాద వ్ కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించ నున్నారు, పెదకడిమి లో పెదవేగి విశ్వబ్రాహ్మ ణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయం వద్ద ఉత్సవానికి దెందులూరు ఎమ్మెల్యే చింత మనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవు తున్నారు.జిల్లాలో వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న విశ్వకర్మ పూజా మహోత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శివశ్రీ పిలుపునిచ్చారు.కులమత భేదాలకు అతీతంగా విశ్వకర్మ పరమాత్మ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, వేదధర్మాన్ని మరియు మానవతా ధర్మాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శివశ్రీ, స్పష్టం చేశారు.కాగా ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శింహాద్రి భృంగాచార్యులు, కార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు,కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొట్నూరి శివరావు,కార్యదర్శి కెళ్ళ దుర్గా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ దరఖాస్తుదారులకు స్లైటింగ్ సౌకర్యం కల్పించాలి

- **పింఛన్లు దరఖాస్తుల గడువు తేది పొడిగించాలి**
- **తాసిల్దార్, ఎంపీడీవోల ద్వారా ప్రతి అర్హుడికి పింఛన్లు అందించాలి**

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పింఛన్ దరఖాస్తుదారులకు స్లైటింగ్ సౌకర్యం కల్పించాలి:సామాజిక పింఛన్లు అర్హులైన వారు అందరికీ అందించే విధంగా స్లైటింగ్ ఆప్షన్ సౌకర్యం కల్పించాలని అర్హులు అయిన దరఖా స్తుదారులు కోరుతున్నారు. లేదంటే హౌస్ ఓల్డ్ మ్యాపింగ్ కొనసాగించాలని కోరుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఈ సౌకర్యం కల్పిం చి అర్హులందరికీ పింఛన్లు అందేలా అవకాశం కల్పించారని అంటున్నారు. అవకాశం కల్పిం చకపోతే ఎంతోమంది అర్హులైన వారు సామా జిక పింఛన్లకు అందకుండా పోతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అర్హులందరికీ కూటమి ప్రభుత్వం లో కూడా పింఛన్లు అందాలంటే తప్పనిసరిగా స్లైటింగ్, సౌకర్యం కల్పించాలని కోరుతున్నా రు. కావున సీఎం చంద్రబాబు నాయుడు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పింఛన్లు దరఖాస్తుల గడువు తేది పొడిగించాలి**

సామాజిక పింఛన్లు దరఖాస్తులు పంపడానికి కనీసం ఈ నెలాఖరు నాటి వరకు గడువు తేదీని పెంచాలని దరఖాస్తుదారులు కోరుతు న్నారు. పింఛన్ల దరఖాస్తుల సమయం ఏడో తేదీ నుంచి 16వ తేదీ వరకు తీసుకునే సమ యం ఇచ్చినప్పటికీ ఇందులో నాలుగు రోజులు ప్రభుత్వ సెలవులే ఉన్నాయని మిగిలి న ఏడు రోజుల్లో ఇన్ని కాగితాలు సమర్పించి దరఖాస్తులు సమర్పించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల కోసం దరఖాస్తులు కు జతపరిచే కొన్ని కాగితాలు సమర్పణకు ఎంతో సమయం పడుతుందని అందువల్ల తప్పక గడువును పొడిగించాల్సిన అవసరం ఉందంటున్నారు. గడువు పెంచకపోతే వేలాదిమంది అర్హులైన నిరుపేదలకు సామాజిక పింఛన్లు అందకుండా పోతాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. అందరికీ సంతృప్తికరంగా పింఛన్లు పూర్తిస్థాయిలో అందాలంటే గడువు పెంచక తప్పదు అంటున్నారు. అదేవిధంగా హౌస్ హో ల్డ్ మ్యాపింగ్ సౌకర్యం కూడా తక్షణమే కల్పిం చాలని కోరుతున్నారు. ఈ విషయమై సీఎం చంద్రబాబు నాయుడు దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**తాసిల్దార్, ఎంపీడీవోల ద్వారా ప్రతి అర్హుడికి పింఛన్ దారులను ఎంపిక చేయాలి :**

సామాజిక పింఛన్లకు అర్హత కలిగిన పేదల పేర్లు పొరపాటున ఉద్యోగుల రేషన్ కార్డులో కలిసిపోవడం, ఒకే రేషన్ కార్డు కుటుంబము లో ఇద్దరు సామాజిక పింఛన్లకు అర్హులైన వారున్నప్పటికీ పింఛను దరఖాస్తులు తీసుకోవడం లేదు. దీంతో వేలాదిమంది అర్హులైన వారు పింఛన్లకు నోచుకోకుండా కోల్పోతున్నారు. అందువల్ల నిజమైన అర్హులైన పింఛన్ లబ్ధిదారులను గుర్తించడానికి ఎంపీడీవో, తాసిల్దార్ల నేతృత్వంలో ఎంపిక చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు. దీనికోసం గడువు ను కూడా ఈ నెలాఖరు వరకు కనీసం పెంపుదల చేయాలని, దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# రామారావు సస్పెన్షన్ రద్దు చేయాలి

**ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా**

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ బి.రామారావు సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎం ప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూని యన్ విజయవాడ జోనల్ సెక్రెటరీ వై. శ్రీనివా సరావు మాట్లాడుతూ, రామారావుకు సంబం ధం లేని విషయంలో సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు.1/2019 సర్క్యులర్‌ను అమలు చేయకుండా సస్పెన్షన్ చేయడం దారుణమని,వెంటనే సస్పెన్షన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంత రం ఆర్టీసీ ఏలూరు రీజినల్ డిప్యూటీ పర్సనల్



ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ (డిపిటిఓ) షబ్నంకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజే శారు. రామారావును రిమూవ్ చేస్తామని అధి కారులు చెప్పారని,సస్పెన్షన్ రద్దు చేయకుండా రిమూవ్ చేస్తే బుధవారం నుంచి కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు తెలిపారు.కార్యక్రమానికి యూని యన్ ఏలూరు రీజినల్ అధ్యక్షులు కొలుసు వీర రాఘవులు అధ్యక్షత వహించగా, కార్య దర్శి బి.రాంబాబు, కేఎన్ఎం రావు,ఈవీ కుమార్,డి.ఆంజనేయులు పాల్గొన్నారు. అమరావతి జేఏసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు కే.రమేష్ కుమార్,ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్,డాంగే జిల్లా ఉపాధ్య క్షులు బండి వెంకటేశ్వరరావు సంఘీభావం తెలిపారు.ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీ డు డిపోలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తక్షణమే ఉపాధి కార్మికుల వేతనాలు చెల్లించాలి.

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్ పురం.

మండలంలోని రేకపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని చేసినటువంటి కార్మికులకు సుమా రు రెండు నుంచి మూడు నెలల వరకు వేత నాలు చెల్లించక పోవడంతో విఆర్ పురం ఎంపీడీవో కార్యాలయం ముందు ఏపీఓ ఆఫీసులోనీ సిబ్బందికి మంగళవారం ఉపాధి కార్మికులు ధర్నా చేసి వినతిపత్రం అందించా రు. ఈ సందర్భంగా సి పి ఎం మండల కార్య దర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఒకపక్క ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక పంటలు వేయక కూలీలకు కూలి దొరకడం లేదని, మరోపక్క ఉపాధి హామీ పని చేయిం చుకొని వారికి వేతనాలు రెండు మూడు నెలల



నుంచి చెల్లించకపోవడం అనేది దారుణమని, ప్రభుత్వ నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని అన్నారు. కోట్లాది రూపాయలు ఉపాధి హామీ పనికి చెల్లిస్తున్నామని ప్రచారం చేస్తూ ఆర్భా టాలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఇవాళ కోట్లాది రూపాయలు ఎవరు ఎకౌంట్లో చేరా యో చెప్పాలని కోరారు. కూలీల ఖాతాలో రాకుండా ఆ డబ్బులన్నీ ఏమైనట్టు అని ప్రశ్నిం చారు. తక్షణమే ఉపాధి కార్మికులకు వేతనాలు చెల్లించాలని లేదంటే మండల వ్యాప్తంగా కార్మికుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, పూనెం ప్రదీప్ కుమార్, తుర్రం బాబురావు సారా పాండురాజు, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

చేయూత చారిటబుల్ సొసైటీ కాకినాడ వారి 9వ వార్షికోత్సవం సందర్భంగా అందించే అక్షర మోదా - స్టేట్ లెవెల్ టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డు-2026కు ఆదర్శ ప్రాథమిక పాఠశాల (జెబి), బల్లిపాడు ఉపాధ్యాయురాలు శ్రీమతి గూడపాటి వరలక్ష్మి ఎంపికయ్యారు.ఈ సంద ర్భంగా పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి నెహ్రూ సమక్షంలో ప్రధానోపాధ్యా యులు కె.వి. చెల్లాజీ ఆధ్వర్యంలో వరలక్ష్మిని ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, మధ్యా హ్న భోజన నిర్వాహకులు, విద్యార్థులు ఘనం గా సన్మానించారు.విద్యారంగంలో ఆమె అంది స్తున్న సేవలను గుర్తించి చేయూత చారి టబుల్ సొసైటీ, కాకినాడ వారు ఈ రాష్ట్రస్థా యి పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయురాలికి అవార్డు లభించడం పాఠ శాలకు, బల్లిపాడు గ్రామానికి గర్వకారణ మని పలువురు అభినందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు జి. విజయకుమార్ రాజు, కె. రాజ్యలక్ష్మి, ఎస్ఎంసీ సభ్యులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కీటకాల (వెక్టర్స్ ) ద్వారా సంక్రమించే ప్రమాదకరమైన వ్యాధులపై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

దోమలు, ఈగలు వంటి కీటకాల ( వెక్టర్స్ ) ద్వారా సంక్రమించే ప్రమాదకరమైన వ్యాధుల ను నివారించడానికి, నియంత్రించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై, మంగ ళవారం జీడిగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతంపేట గ్రామం వద్ద, డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆగోగ్య సిబ్బంది స్తానిక ప్రజలకు అవ గాహన కల్పిస్తూ ఆరోగ్యాన్ని ఎలా కాపాడు కోవాలి, పరిసరాలని శుభ్రంగా ఎలా ఉంచు కోవాలి, అనే విషయాలు గురించి మాట్లాడి అవగాహన కల్పించి, అనంతరం దోమతెర లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ మెంబర్స్ ఎంఎల్హెచ్పి ఏ ఉషా రాణి, హెల్త్ అసిస్టెంట్ పి రామారావు, ఏఎన్ ఎం లు ఆర్ భూబమ్మ, సునీత, అనూరాధ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ం

## పైడిమెట్టలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో మంగళవారం ప్రముఖ ఇంజినీ ర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రధానో పాధ్యాయులు దున్నా దుర్గారావు మాట్లాడు తూ, విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ రంగంలో చేసిన సేవలు, దేశ అభివృద్ధికి ఆయన అందించిన కృషిని విద్యార్థులకు వివరిం చారు. నేటి తరం విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సహోపాధ్యా యులు ధర్మాన రాము, ఆయా చిట్టెమ్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు రామలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారులకు మహర్దశ : కార్మిక శాఖ మంత్రి సుభాష్

- 4.90 లక్షలతో అంద్రంగి-గొప్పిరేవు రహదారికి శంకుస్థాపన.
- రూ.22.25 కోట్ల అభివృద్ధి పనులకు పలు చోట్ల శంకుస్థాపనలు.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

కోట్లాది రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న మారుమూల రహదారులకు మహర్దశ పట్టనుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు . ఈ మేరకు ఆయన పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు . ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కాజులూరు మండలం అంద్రంగి గ్రామంలో మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గాన్ని 270 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని సుభాష్ ఈసందర్భంగా వెల్లడించారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల పరిధిలో రూ.22.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఈసందర్భంగా శంకుస్థాపనలు చేశామన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయని విమర్శించారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు. కాజులూరు మండలంలో 9 రహదారులను రూ.16 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. ఏసిఆర్ (ప్రాజెక్ట్స్)- రాణా ప్రతాప్ ఆధ్వర్యంలోచేపట్టిన ఈ రోడ్ల నిర్మాణం త్వరిత గతిన, నాణ్యతతో పూర్తిచేస్తారని మంత్రి సుభాష్ వెల్లడించారు.

**శంకుస్థాపన చేసిన రోడ్లు ఇవే.**

తుమ్మనపల్లి నుండి ముతుకుమిల్లి రోడ్డు (వయా ఆర్యవటం , బందనపూడి) -రూ.2.51 కోట్లు.ఆర్యవటం నుండి జగన్నాథగిరి రోడ్డు (వయా తర్లంపూడి, టీ. మామిడాడ ) - రూ.2.61 కోట్లు.అంద్రంగి నుండి యానాం ద్రాక్షారామం రోడ్డు -రూ.4.90 కోట్లు.గొప్పిరేవు నుండి పల్లిపాలెం రోడ్డు(వయా నామవానిపాలెం) రూ.1.78 కోట్లు.యానాం - ద్రాక్షారామం ప్రధాన రోడ్డు నుండి పోలమరుపాడు రోడ్డు - రూ.0.47 కోట్లు.కోలంక నుండి పెద్దలంక రోడ్డు - రూ.0.49 కోట్లు. కోలంక నుండి చలివేంద్రపాడు రోడ్డు - రూ.1.14 కోట్లు.కోలంక నుండి నామవారిపాలెం రోడ్డు - రూ.1.39 కోట్లు.పల్లిపాలెం నుండి ఎర్రగుంటపేట రోడ్డు -- రూ.0.68 కోట్లు.మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు పనుల వివరాలను వివరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చవ్వాకుల నారాయణమూర్తి, మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, ఏసీఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు, కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీటీసీ , జడ్పీటీసీ పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా విడుదల

అభ్యంతరాలపై నేడు మధ్యాహ్నం 2 గంటలకు అఖిలపక్ష సమావేశం.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జడ్పీటీసీ) ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితాను మంగళవారం ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించారు. ఈ జాబితాను మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ (ఎంఆ ర్వో) కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీఓ తెలిపారు. ముసాయిదా జాబితాపై రాజకీయ పార్టీలు లేదా ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించేందుకు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెల్లడించారు. సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు.

## కొక్కెరగూడెం, కుందులూరు గ్రామాలలో దోమతెరలు పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

పోలవరం జిల్లా కలెక్టర్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ, రేఖపల్లి వైద్య అధికారి డాక్టర్ నీలూఫర్ ఆధ్వర్యంలో మండలంలోని ములకనపల్లి సచివాలయం పరిధిలోని కొక్కెరగూడెం, కుందులూరు గ్రామాలలో మంగళవారం దోమతెరలు పంపిణీ కార్యక్రమంనీ నిర్వహించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమతెరలు పంపిణీ కార్యక్రమం పూర్తయింది. ఇప్పుడు రెండో విడత లో భాగంగా కొక్కెరగూడెం, కుందులూరు గ్రామాలలో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ నివారణ చర్యలలో భాగంగా క్రిమిసంహిత దోమతెరల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక పెద్దలు, వి.ఓ.చంద్రకళ, వి. ఓ.ఏ ఎం రజిని, గ్రామ పెద్ద, సింగయ్య, వైద్య సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓ సమ్మయ్య, హెల్త్ అసిస్టెంట్ ఎస్.సత్యనారాయణ, ఆశ వర్కర్ ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్ ఎస్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమలకు భక్తుల ఉదార విరాళాలు

నిత్య అన్నప్రసాదానికి రూ.72,530 నగదు.. దేవస్థానానికి 403 గ్రాముల వెండి పళ్లెం సమర్పణ.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి భక్తులు ఉదారంగా విరాళాలు సమర్పించారు. నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి నగదు విరాళంతో పాటు వెండి పళ్లెన్ని భక్తిశ్రద్ధలతో అందజేశారు. రాజమండ్రికి చెందిన పరమల్ల లాస్విని, నాగమణి, వారి కుటుంబ సభ్యులు స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి రూ.72,530 విరాళంగా సమర్పించారు. అదేవిధంగా గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన గద్దె అజయ్ కుమార్ (తండ్రి: సత్యనారాయణ) వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి 403 గ్రాముల బరువున్న వెండి పళ్లెన్ని సమర్పించారు. దీని విలువ సుమారు రూ.98,800 ఉంటుందని దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను శేషవస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

భక్తులు సమర్పిస్తున్న విరాళాలు ఆలయ అభివృద్ధి, అన్నప్రసాద సేవల విస్తరణకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజాదర్బార్

వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గం చూపించడమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలో గల క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి నేరుగా వివరించి, పరిష్కారం కోరుతూ మొత్తం 28 అర్జీలు స్వీకరించారు. రోడ్లు, డ్రైన్లు, ఇళ్ల స్థలాలు కోరుతూ ఈఅర్జీలు అందాయి. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని మంత్రి సుభాష్ శ్రద్ధగా స్వీకరించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా ప్రజాదర్బార్ నిర్వహించడం ద్వారా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ అందరికీ అందుబాటులో ఉండే పాలనకు మంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, రామచంద్రపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్జీదారులు పాల్గొన్నారు.

# తాడిపూడిలో ప్రకృతి వ్యవసాయ విత్తనాల పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

రైతులకు ప్రకృతి వ్యవసాయ విత్తనాలను గ్రామంలో సహకార సంఘ అధ్యక్షుడు నామా కొండబాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు తమ పొలంలో కొంత భాగంలోనైనా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు.ఇంటి అవసరాలకు కావాల్సిన బియ్యం, కూరగాయలను ప్రకృతి పద్ధతుల్లో పండించుకోవడం ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు భూసారం పెరిగి, పంట దిగుబడి మెరుగుపడుతుందని తెలిపారు. భూగర్భ జలాలు కలుషితం కాకుండా పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ధన రాధాకృష్ణ, తిరుమలశెట్టి సత్యనారాయణ (అనిపండు), ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డి. భీష్మాంబ, కె. నాగలక్ష్మి, ఎస్. భవాని, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోనీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని, మంగళవారం ఒక ప్రకటనలో ఎంపీడీవో పి. ఇమ్మానియేల్ తెలిపారు. మండలంలోని మొత్తం 7 ఎంపీటీసీ స్థానాలకు గాను 24 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే తెలియజేయుటకు గాను బుధవారం నాడు వి.ఆర్.పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున, ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై తమ అభ్యంతరాలు, సూచనలను తెలియజేయవచ్చని ఆయన కోరారు.

# మంత్రి సుభాష్ సమక్షంలో వైసిపి నుంచి పలువురు టిడిపిలో చేరిక



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణంలో కొత్తూరు రోడ్డు స్టీల్ వెల్‌పేట ప్రాంతానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మంత్రి సుభాష్ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.టీడీపీలో చేరిన వారిలో వైసీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ పాటి వరప్రసాద్, 2వ వార్డు వైసీపీ ప్రెసిడెంట్ నీలం శివశంకర్ తో పాటు పలువురు ఉన్నారు. మంత్రి సుభాష్ చేస్తున్న ప్రజా రంజక పాలన, ప్రభుత్వ పరంగానే కాకుండా, వ్యక్తిగతంగా సేవ చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తోందని అన్నారు.

పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపా రు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుని టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో రోజురోజుకు టిడిపికు ప్రజాదారణ పెరుగుతోందని మంత్రి సుభాష్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, వార్డు పెద్దలు దంగేటి భద్రరావు, దొమ్మలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, కట్టా నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావూరుపాడులో ఆర్.ఆర్. హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తాళ్లపూడిలోని శ్రీ ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవికుమార్ రెడ్డి తెలిపారు.తాళ్లపూడి మండలం రావూరుపాడు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు డాక్టర్ సత్యనారాయణ, తాళ్లపూడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు, తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్, ఆసుపత్రి మేనేజర్ చింటూ, పీఆర్వోలు వెంకట్, సాగర్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు చప్పిడివారిపాలెం విద్యార్థుల ఎంపిక

-ఆదోనిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటేందుకు సిద్ధం.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చప్పిడివారిపాలెం విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. సెప్టెంబర్ 13న రావులపాలెం జూనియర్ కళాశాల మైదానంలో కోనసీమ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో పాఠశాలకు చెందిన ఎం. లిఖిత, కె. అనూష, బి. వైష్ణవ్ మణికంఠ అండర్-14 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఎంపికైన ఈ క్రీడాకారులు అక్టోబర్ 2 నుంచి 4 వరకు కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కోనసీమ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వై. శ్రీనివాస్ ను, ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఘనంగా అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

## తాడిపూడిలో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపూడి గ్రామంలోని శెట్టిపేటలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సొసైటీ అధ్యక్షుడు నామా కొండబాబు కుటుంబ సమేతంగా సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, యువతకు విజయాలు చేకూరాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.మండపం వద్ద మంగళ వాయిద్యాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సిద్ధన రాధాకృష్ణ, చింతపల్లి బుజ్జి, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపా పర్యవేక్షణలో ఘనంగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో ప్రబోధానంద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నూజివీడు మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ ఉత్సవంలో కులమతాలకు అతీతంగా గ్రామస్తులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రబోధానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణుని ప్రతిమను ప్రతిష్ఠించారు. అనంతరం 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గత 11 సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతోందని కాపా శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన గ్రంథాల్లోని శ్రీకృష్ణుని దివ్య సందేశాలను, భగవద్గీత సారాంశాన్ని 11 రోజులపాటు ప్రజలకు వివరించినట్లు కాపా శ్రీనివాసరావు తెలిపారు. శ్రీకృష్ణుని బోధనలు మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## సప్తగిరి సర్కిల్లో శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో: ఎంపీ, ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని వినాయక చౌక్, సప్తగిరి సర్కిల్లో శ్రీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి పాల్గొని గోపూజ, వినాయక ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి నిర్వహిస్తున్న 44వ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతపురం నగరంలోని ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ సమితి సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. విఘ్నాలను తొలగించే వినాయక స్వామి వారి ఆశీస్సులతో అనంతపురం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో జీవించాలని ఆకాంక్షిస్తున్నారు ఎంపీ, ఎమ్మెల్యే. ప్రతి ఒక్కరూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు పరిచూరు రమేష్ బాబు, ప్రమోద్ స్వామి, వేణుగోపాల్, ఉత్సవ సమితి సభ్యులు, బీజేపీ లలిత్, హాస్పిటల్ కమిటీ నరసింహులు, వెంకటేశ్వర రెడ్డి, వినాయక భక్తులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూరగానిపల్లిలో ఉచిత వైద్య శిబిరం




ప్రజా భూమి నార్పల

వినాయక చవితి పండుగ సందర్భంగా నార్పల మండలం కూ రగానిపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించా రు. గ్రామ వినాయక ఉత్సవ కమిటీ, ఎస్వీఎస్ హాస్పిటల్, ఆరాధ్య చిల్డ్రన్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఆర్. రఘు రాములు, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. భాస్కర్ నాయుడు, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కె. మంజుల గ్రామస్థులకు, మహిళలకు, చిన్నారులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. వైద్య సేవలు అందించిన వైద్యులు, ఆస్పత్రి సిబ్బందిని గ్రామ పెద్దలు, యువకులు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులు, నిర్వాహకులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పింఛన్ దరఖాస్తు గడువు మరో నెల పెంచండి

### తాహసిల్దార్ బాలమ్మకు వినతిపత్రం సమర్పించిన సిపిఐ మండల కార్యదర్శి డి. పెద్దయ్య.




ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో భారత కమ్యూని స్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పింఛన్ దరఖాస్తు గడువు మరో నెల పెంచాలి, అని తహసిల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ మం డల కార్యదర్శి డి. పెద్దయ్య మాట్లా డుతూ ప్రభుత్వం పింఛన్ల దరఖాస్తు చేసుకోవడానికి ఎందుకు పరిమిత సమయం మాత్రమే ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల్లోని అనేక మంది అర్హులు దరఖాస్తును పూర్తి చేసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయితీలు, గ్రామ సచివాలయాల పరిధిలోని సర్వర్ సమస్య రావడం, వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో సంబంధిత అధికారుల వద్ద సమయానికి సేవలు అందించలేకపోవడం వంటి కారణాలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం నిర్ణయించిన గడువులో సాంకేతిక సమస్యల కారణంగా దరఖాస్తు చేసుకో లేకపోయినా అర్హులైన పేదలకు మరో అవకాశం కల్పించాలి, అందుకు గడు కనీసం మరో నెల రోజులపాటు పొడిగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మీ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి, బాలు, పెద్దన్న, దేవరాజు, నడిపి నారాయణ, శివయ్య యాదవ్, లింగమలీయ్య యాదవ్, నారాయణ, లక్ష్మయ్య, కొండారెడ్డి పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల యర్రిస్వామి (92) వారి మృతదేహానికి నివాళులు అర్పించిన: రఘువీరా రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాల యర్రిస్వామి (92) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా రెడ్డి మంగళవారం వారి స్వగృహానికి చేరుకుని, వారి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. యర్రిస్వామి పార్టీ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 'పురం' చైర్మన్ పీఠం ఎవరికో...!!

- హిందూపురంలో 59 శాతం బీసీ ఓటర్లు
- రిజర్వేషన్‌పై పెరుగుతున్న ఉత్కంఠ
- 2014లో మహిళ.. -2021లో జనరల్, ఈసారి బీసీ వైపంటూ ఊహాగానాలు
- తుది నిర్ణయం ప్రభుత్వ రొటేషన్, రిజర్వేషన్ విధానంపైనే




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. వార్డుల పునర్విభజన, ఓటర్ల జాబితా ప్రక్రియ అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తికావడంతో ఇప్పుడు అందరి చూపు మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్‌పై పడింది. 52 వార్డుల పరిధిలో సామాజికవర్గాల వారీగా వెలువడిన ఓటర్ల గణాంకాల్లో బీసీలు భారీ ఆధిక్యంలో ఉండటంతో ఈసారి చైర్మన్ పీఠం బీసీ వర్గానికి దక్కుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది. హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 1,31,427 మంది ఓటర్లు ఉండగా, వారిలో బీసీ ఓటర్లు ఏకంగా 77,653 మంది ఉన్నారు. అంటే మొత్తం ఓటర్లలో దాదాపు 59.1 శాతం మంది బీసీలే. ఎస్సీ ఓటర్లు 10,469 మంది, ఎస్టీలు 1,562 మంది ఉన్నారు. ఈ గణాంకాలు మున్సిపల్ రాజకీయాల్లో బీసీల ప్రాధాన్యతను మరోసారి స్పష్టం చేస్తున్నాయి.

**బీసీలదే స్పష్టమైన ఆధిపత్యం**

52 వార్డుల గణాంకాలను పరిశీలిస్తే అత్యధిక వార్డుల్లో బీసీ ఓటర్లు ప్రధాన సామాజికవర్గంగా ఉన్నారు. అజాద్‌నగర్‌లో 2,403, చౌడేశ్వరి కాలనీలో 2,142, ఆర్ఎఫ్ రోడ్డులో 2,111, అహ్మద్‌నగర్‌లో 2,101, జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, నంది సర్కిల్ ప్రాంతంలో 2,071, అవినాష్‌నగర్‌లో 2,021, శివ బాలయోగి నగర్‌లో 1,938, కొల్లకుంట, ఇందిరమ్మ కాలనీలో 1,886 మంది బీసీ ఓటర్లు నమోదయ్యారు. ఇదే సమయంలో కొన్ని వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ ఓటర్ల కేంద్రీకరణ కూడా కనిపిస్తోంది. అంబేడ్కర్‌నగర్‌లో 1,610 మంది ఎస్సీ ఓటర్లు ఉండగా, బాపూజీనగర్, కరుణాపురంలో 1,162, చాకలికుంట, ఇందిరానగర్‌లో 922 మంది ఎస్సీ ఓటర్లు ఉన్నారు. ఎస్టీల విషయానికి వస్తే బోయపేటలో 259, విద్యానగర్‌లో 190, బోయపేట, శ్రీహరి కాలనీలో 131 మంది ఉన్నారు.

**చైర్మన్ రిజర్వేషన్‌పై కొత్త లెక్కలు**

హిందూపురం చైర్మన్ పదవికి సంబంధించి గత రిజర్వేషన్ చరిత్రను పరిశీలిస్తే 2014లో ఈ పదవి మహిళ (జనరల్)కు కేటాయించబడింది. 2020లో ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గెజిట్‌లో హిందూపురం చైర్మన్ పదవి అన్ రిజర్వ్‌డ్‌గా పేర్కొంది. 2021లో కూడా హిందూపురం చైర్‌పర్సన్ పదవి అన్‌రిజర్వ్‌డ్‌గానే నమోదైంది. దీంతో గత రెండు ఎన్నికల చక్రాల్లో బీసీ రిజర్వేషన్ హిందూపురం చైర్మన్ పదవికి రాకపోవడం, ఇప్పుడు మున్సిపాలిటీలో బీసీ ఓటర్లు 59 శాతానికి పైగా ఉండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే చైర్మన్ రిజర్వేషన్‌ను కేవలం మున్సిపాలిటీలోని బీసీ ఓటర్ల శాతాన్ని బట్టి నిర్ణయించరు. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చైర్మన్ పదవుల రిజర్వేషన్ రాష్ట్రస్థాయిలో నిర్ణయించబడుతుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మున్సిపాలిటీల మధ్య రొటేషన్ పద్ధతిలో కేటాయించే విధానం ఉంది.

**ఈసారి బీసీకి అవకాశం పెరిగిందా...**

ఇక్కడే ప్రస్తుత రాజకీయ పరిణా మాలు కీలకంగా మారుతున్నాయి. 2026 స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పట్టణ స్థానిక సంస్థల్లో 33.3 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా చర్యలు చేపట్టింది. బీసీ జనాభా, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై కమిషన్ ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయించే ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన పరిశీలన కూడా కొనసాగుతోంది. సెప్టెంబర్ 10న హైకోర్టు 34 శాతం బీసీ రిజర్వేషన్‌కు ప్రభుత్వం సమర్పించాల్సిన ఆధారాలపై వివరాలు కోరింది. దీంతో ఈ సారి హిందూపురం చైర్మన్ పదవి బీసీ కేటగిరీలోకి వచ్చే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. పైగా బీసీ రిజర్వేషన్ అమలులోకి వస్తే హిందూపురం వంటి బీసీ ఓటర్లు అధికంగా ఉన్న మున్సిపాలిటీలపై రాజకీయ ఆసక్తి మరింత పెరగడం సహజం.

**బీసీ మహిళకు వస్తుందా...**

మరో ఆసక్తికరమైన అంశం బీసీ మహిళ రిజర్వేషన్. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ విధానంలో మహిళలకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ ఉంది. హిందూపురం చైర్మన్ పదవి బీసీ కేటగిరీకి కేటాయించినా అది బీసీ జనరల్‌నా, బీసీ మహిళకా... అన్నది తుది కేటాయింపు సమయంలోనే స్పష్టమవుతుంది. ఇదే ఇప్పుడు బీసీ సామాజికవర్గంలోని ఆశావహుల్లో చర్చకు కారణమవుతోంది. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీల్లోని నాయకులు తమకు అనుకూలంగా రిజర్వేషన్ వస్తుందన్న అంచనాలతో లెక్కలు వేసుకుంటున్నారు.

**బీసీ వైపు రాజకీయ వర్గాల చూపులు**

మొత్తం ఓటర్లలో దాదాపు 59 శాతం బీసీలు ఉండటం ఒక అంశమైతే, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ పెంపు దిశగా వెళ్లడం మరో అంశం. దీనికి తోడు గత రెండు ఎన్నికల చక్రాల్లో హిందూపురం చైర్మన్ పదవి బీసీకి కేటాయించబడలేదు. ఈ మూడు అంశాలను కలిపి చూస్తే ఈసారి హిందూపురం చైర్మన్ పీఠం బీసీకి దక్కే అవకాశముందా అన్న చర్చకు బలం చేకూరుతోంది. అయితే రిజర్వేషన్ రొటేషన్ వివరాలు, రాష్ట్రంలోని మొత్తం మున్సిపాలిటీల సంఖ్య, వాటి ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా నిష్పత్తి, గత కేటాయింపులు, ప్రభుత్వం జారీ చేసే తుది రిజర్వేషన్ నోటిఫికేషన్ ఆధారంగానే ఖచ్చిత నిర్ణయం వెలువడనుంది. ప్రస్తుత దశలో బీసీకి అవకాశం బలపడిందని చెప్పవచ్చు. హిందూపురం మున్సిపాలిటీలో బీసీల సంఖ్య బలం రాజకీయంగా స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో జనరల్, మహిళా రిజర్వేషన్లను చూసిన హిందూపురం. ఈసారి బీసీ రిజర్వేషన్ వైపు మళ్లుతుందా లేక మరో కేటగిరీకి వెళ్తుందా అన్న ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది.

# 52 వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల ముసాయిదా జాబితా

- 1,31,427 మంది ఓటర్లలో బీసీలు 77,653 మంది
- 17వ తేదీ వరకు క్లెయిములు, అభ్యంతరాలకు అవకాశం
- విలేకరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించిన ముసాయిదా జాబితాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తన ఛాంబర్ లో అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం దానికి సంబంధించిన వివరాలను విలేకరులకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలు, చైర్‌పర్సన్ పదవుల రిజర్వేషన్ల ఖరారులో భాగంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు,



పురపాలక శాఖ నిర్దేశించిన కాలపట్టిక మేరకు ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు మున్సిపాలిటీ పరిధిలోని 52 వార్డుల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించినట్లు చెప్పారు. మొత్తం 1,31,427 మంది ఓటర్లలో ఎస్టీలు 1,562 మంది, ఎస్సీలు 10,469 మంది, బీసీలు 77,653 మంది, మహిళా ఓటర్లు 65,945 మంది ఉన్నట్లు ముసాయిదా జాబితాలో గుర్తించినట్లు వివరించారు. వార్డుల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలను మున్సిపల్ కార్యాలయం, సంబంధిత వార్డు కార్యాలయాలు, వార్డు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ తెలిపారు. జాబితాలో తమ వివరాలపై క్లెయిములు ఉన్న వారు ఫారం-2లో, అభ్యంతరాలు ఉన్న వారు ఫారం-3లో తగిన ధ్రువపత్రాలతో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు కార్యాలయ పని వేళల్లో సమర్పించవచ్చన్నారు. అసంపూర్ణ దరఖాస్తులు, అవసరమైన ధ్రువపత్రాలు జతచేయని దరఖాస్తులను ఎలాంటి విచారణ లేకుండా తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. అందిన క్లెయిములు, అభ్యంతరాలపై ఈ నెల 19, 20 తేదీల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి మెరిట్ ఆధారంగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం తుది వార్డు వారీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల జాబితాలను ఈ నెల 21న ఫారం-6లో ప్రచురిస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ముసాయిదా జాబితాలను పరిశీలించి, తమకు సంబంధించిన క్లెయిములు లేదా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, టీపీఓ అబ్దుల్ సత్తార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పనులు పెరిగాయి.. వేతనం పెరగలేదు..!

### -వీఆర్ఏల ఆవేదన -పే స్కేలు అమలు చేయాలని నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థకు వెన్నుదన్నుగా పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) పరిస్థితి దయనీయంగా మారిందని, పనిభారం పెరుగుతున్నా వేతనాలు మాత్రం పెరగడం లేదని వీఆర్ఏలు ఆవేదన వ్యక్తం చేశారు. పే స్కేలు అమలు చేసి తమకు న్యాయం చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో 20 వేల మందికి పైగా గ్రామ రెవెన్యూ సహాయకులు రెవెన్యూ శాఖలో వివిధ సేవలు అందిస్తున్నారని తెలిపారు. 2015లో అప్పటి ప్రభుత్వండ వీఆర్ఏల వేతనాన్ని రూ.10,500కు పెంచిందని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పెరగలేదని పేర్కొన్నారు. నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చులు భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో రూ.10,500 వేతనంతో కుటుంబాలను పోషించడం అత్యంత కష్టంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో తమ సమస్యలను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏలు




ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. పక్క రాష్ట్రం తెలంగాణ తరహాలో తమను రెగ్యులర్ చేసి పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వన్‌టైం సెటిల్‌మెంట్ తరహాలో వీఆర్ఏలుగా నియమించాలని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. విధుల్లో ఉండగా మృతి చెందిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీసర్వేలు, ఎన్నికల విధులు, భూమిశిస్తుల వసూళ్లతో పాటు కొత్త జిల్లాల ఏర్పాటుతో కార్యాలయాల్లో వాచ్ మెన్ విధులు కూడా నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. తమపై పెరుగుతున్న అదనపు పనిభారాన్ని పరిగణనలోకి తీసుకుని అదనపు డ్యూటీల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే నీవు సమాజ నిర్మాతలు

### -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఎఫ్ ఘన సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించే గురువుల వృత్తి ఎంతో గొప్పదని వక్తలు కొనియాడారు. పట్టణంలోని స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న శ్రీవాణి, లక్ష్మీ ప్రసన్న, రామకృష్ణ, నరసింహమూర్తి, ఓబులేసులను ఎంఈఎఫ్ నాయకులు, అతిథులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందడం వారి సేవలకు దక్కిన గౌరవమని, ఈ స్ఫూర్తితో మరింత అంకితభావంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల బాధ్యత అత్యంత ప్రాధాన్యమైనదన్నారు. తరగతి గదిలో పాఠాలు బోధించడమే కాకుండా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు గురువులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిలో సృజనాత్మకత, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఎంఈఎఫ్ నాయకులు రామకృష్ణ, అంజినమూర్తి, ఆది, రాము, శంకర్, రమేష్, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకుడు అంజి, బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీరాములు, ఎస్‌డీజీఎస్ కళాశాల ఎంబీఏ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్రకుమార్, ఎన్‌జీవో సంఘం అధ్యక్షులు నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, లెక్చరర్ నరసింహులు, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, నాగరాజు, శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాములు, లైఫ్ వరల్డ్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆత్మీయ విందు

### జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో కీలకం



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జిల్లా ప్రజాప్రతినిధులకు మంగళవారం ఆత్మీయ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఆత్మీయంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి టి.జి. భరత్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, స్థానిక సంస్థల ఎన్నికల అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ యేసు ప్రతాప్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, తదితరులు హాజరయ్యారు.



ఈ ఆత్మీయ విందు కార్యక్రమం ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా కార్యక్రమంలో చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లా ప్రజాప్రతినిధుల మధ్య ఆత్మీయత, పరస్పర సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, బంధువుకు రాజా, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

### - ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి
### - గండి దేవస్థానం మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని రెడ్డెయ్య కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి గండి దేవస్థానం మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విఘ్నే శ్వరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా కావలి కృష్ణతేజ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, విఘ్నాలన్నీ తొలగిపోయి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడు జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక అని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక చైతన్యానికి వినాయక చవితి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దోళ్ల ఈశ్వర్, జయశేఖర్, అశోక్, ప్రదీప్, తేజ, షరీఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి-కడప ఆర్డీవో మురళి సూచన



ప్రజాభూమి, సిద్ధవటం: విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ అర్జీదారుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కడప ఆర్డీవో మురళి సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మంగళవారం సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామంలోని సచివాలయం-2ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అర్జీదారులు వివిధ సమస్యలపై సమర్పించే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై బయోమెట్రిక్‌తో పాటు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని సూచించారు. ఫీల్డ్ వర్క్‌కు వెళ్లే సమయంలో తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిద్ధవటం మండల తహసీల్దార్ విజయ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### - పలుచోట్ల పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు



ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వేంపల్లె పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన కూడళ్లు, వీధుల్లో యువత, భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచే ఆయా మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా మండపాల వద్దకు చేరుకుని గణనాథుడిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పుష్పాలు, పత్రాలు, పండ్లు, ఉండ్రాళ్లు, కుడుములు తదితర నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. విఘ్నాలను తొలగించి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని గణనాథుడిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం పలు మండపాల వద్ద నిర్వాహకులు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సీఐ టి.నరసింహులు సిబ్బందితో కలిసి బందోబస్తును పర్యవేక్షించారు.

# ప్రముఖ వైద్యుడు డాక్టర్ విలియం సత్యానంద రెడ్డి ఆకస్మిక మృతి - వైయస్ కుటుంబంలో విషాదం



ప్రజాభూమి,పులివెందుల

వైయస్ కుటుంబంలో వరుస విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల కమలమ్మ మృతి చెందిన తరుణంలో మరో విషాద సంఘటన జరిగింది.పులివెందులలో ప్రముఖ నేత్ర వైద్యుడిగా పేరుపొందిన డాక్టర్ ఎస్. పురుషోత్తమ రెడ్డి పెద్ద కుమారుడు డాక్టర్ విలియం సత్యానంద రెడ్డి (67) సోమవారం ఉదయం కడపలో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.విలియం సత్యానంద రెడ్డి ప్రతిష్టాత్మక వేలూరు సీఎంసీ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించి, ఎండీ కోర్సు పూర్తి చేసి మదనపల్లె మిషనరీ హాస్పిటల్ లో చాలా కాలం సేవలందించారు. అనంతరం కడప పట్టణంలో దీప నర్సింగ్ హోమ్ ఏర్పాటు చేసి ప్రముఖ వైద్య నిపుణుడిగా రోగులకు విశేష సేవలు అందించారు. ఆయన కుమార్తె దీప కడప పట్టణంలో ప్రముఖ స్పెషలిస్ట్ వైద్యురాలిగా సేవలందిస్తున్నారు.ఆయన ఆకస్మిక మృతితో వైయస్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విలియం గారి అంత్యక్రియలు పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాల రోడ్డులోని వైయస్ సమాధుల తోటలో బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రజా వైద్యుడిగా విశేష సేవలందించిన డాక్టర్ విలియం సత్యానంద రెడ్డి గారి మృతి పట్ల సంఘ సేవకులు బ్రదర్ రఘుకర్, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రా రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు

### - రూ.47.90 లక్షల నగదు, బంగారం, వెండి వస్తువులు



ప్రజాభూమి, చక్రాయపేట

గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. పక్కీరుపల్లి శ్రీరామస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి.సురేష్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి సమక్షంలో ఆలయంలోని ఏడు శాశ్వత హుండీలను ఉదయం 10 గంటలకు తెరిచి లెక్కించారు. హుండీల ద్వారా రూ.47,37,791 నగదు, అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.52,343 నగదు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. అలాగే 6.700 గ్రాముల మిశ్రమ బంగారు వస్తువులు, 426.700 గ్రాముల మిశ్రమ వెండి వస్తువులు, 11 కువైట్ నాణేలు కూడా లభించాయి. ఈ ఆదాయం జూలై 28 నుంచి సెప్టెంబరు 14 వరకు 48 రోజుల వ్యవధికి సంబంధించినదని ఆయన పేర్కొన్నారు. హుండీల లెక్కింపు సందర్భంగా బందోబస్తు కోసం ఆర్కే వ్యాలీ ఇడుపులపాయ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై ఎన్.నాగరాజు, సిబ్బంది హాజరయ్యారు. ప్రధాన అర్చకులు వి.కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు వి.రాజారమేష్ స్వామి, ఏపీజీబీ బ్రాంచ్ సిబ్బంది, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

### -కడప ఆర్డీవో మురళి హెచ్చరిక



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రభుత్వ రెవెన్యూ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కడప ఆర్డీవో మురళి హెచ్చరించారు. మంగళవారం సిద్ధవటం మండలం మాధవరం గ్రామ పరిధిలోని పెద్దపల్లి రెవెన్యూ పొలం సర్వే నంబర్ 937లోని భూములను ఆయన పరిశీలించారు. సర్వే నంబర్ 937లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన జింక ఓబులేసు సెప్టెంబర్ 7న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చేసిన ఫిర్యాదు మేరకు పరిశీలన చేపట్టినట్లు ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టడం, జేసీబీలతో చదును చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎస్.కె.నగర్‌కు చెందిన దళిత రైతులు తాము కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్య కారణజన్ముడు, గొప్ప ఇంజనీర్

### - క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఇంజనీర్లకు ఆదర్శం
### - ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

భారతరత్న అవార్డు గ్రహీత, ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కారణజన్ముడని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. విశ్వేశ్వరయ్య 165వ జయంతి సందర్భంగా మంగళవారం వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజనీర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. విశ్వేశ్వరయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మైసూరు సంస్థానానికి దివాన్‌గా పనిచేస్తూ పారిశ్రామిక, విద్యా రంగాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. కావేరీ నదిపై కృష్ణరాజ సాగర్ ఆనకట్ట నిర్మాణంతో అపర భగీరథుడిగా గుర్తింపు పొందారని అన్నారు. హైదరాబాద్‌లో డ్రైనేజీ వ్యవస్థ, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ నిర్మాణాల్లోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన క్రమశిక్షణ, నిరంతర శ్రమ ఇంజనీర్లకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య, రాజేష్, బద్రీనాథ్, రాఘవయ్య, వినయ్, సాయి, ఐచర్ రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం మండలంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..
- రెండవరోజు పలుచోట్ల అన్నప్రసాద వితరణ
- విద్యుత్ కాంతులతో వెలుగొందిన వినాయక మండపాలు



ప్రజాభూమి, సిద్ధవటం: వినాయక చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధవటం మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో వైభ వంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, దాతల సహకారంతో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి న వినాయక మండపాల్లో విఘ్నేశ్వరునికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. వివిధ మండపాల వద్ద పలువురు రాజకీయ నాయకులు, గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు ఆధ్యాత్మిక సందడి నెలకొల్పారు. వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో ఆయా గ్రామాల్లో పండుగ శోభ వెల్లివిరిసింది. చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మండల వ్యాప్తంగా రెండవ రోజు కూడా పండుగ వాతావరణం నెలకొనడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

# శివాలయ అభివృద్ధికి రూ.లక్ష ఆర్థిక సాయం

### దాతలను సన్మానించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని బలజకోటవీదిలో వెలసిన పురాతన శివాలయ అభివృద్ధికి పోరుమామిళ్ల గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ చెన్ను నాగలక్ష్మి, చెన్ను శ్రీనివాసులు దంపతులు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా శివాలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన దాతలు చెన్ను నాగలక్ష్మి, శ్రీనివాసులు దంపతులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యనమల సుధాకర్ నాయుడు మాట్లాడుతూ పోరుమామిళ్ల బలిజకోటలో ఉన్న శివాలయం ఎంతో పురాతనమైనదని, ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం దాతలు అందిస్తున్న ఆర్థిక సహాయం అభినందనీయమని పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం మరింతగా అందితే పురాతన ఆలయానికి మరింత మెరుగైన వసతులు కల్పించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. దాతలు నాగలక్ష్మి--శ్రీనివాసులు దంపతులు అందించిన రూ.లక్ష సాయం ఆలయ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్ను రమణ, నీటి సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



ప్రజాభూమి,పులివెందుల

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, చేయించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్నలత హెచ్చరించారు. మంగళవారం నగరిగుట్ట పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. రెడ్డెమ్మ స్ట్రీట్‌లో డాక్టర్ స్నేహ ప్రత్యూష ఆధ్వర్యంలో నిర్వహించిన లింగ సమానత్వం, బేటీ బచావో - బేటీ పడావో, టీనేజ్ గర్భాల నివారణపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, ఆడపిల్లల పుట్టుకను స్వాగతించి వారికి విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీనేజ్ గర్భధారణ తల్లి, శిశువు ఆరోగ్యానికి ప్రమాదకరమని, 18 ఏళ్లలోపు వివాహం చట్టరీత్యా నేరమని తెలిపారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు.ప్రతి గర్భిణీ ప్రతినెలా 9వ తేదీన నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఎన్‌సీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రమాద లక్షణాలు కనిపిస్తే వెంటనే 108, 102కు సమాచారం ఇవ్వాలని, సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు.లింగ వివక్షను నిర్మూలించి ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈవో హెప్సిబా, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు రమీజ, రామాంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో ఆసుపత్రిలో దేవిరెడ్డి సంజీవ రెడ్డిని పరామర్శించిన బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

వెన్నునొప్పితో బాధపడుతూ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డితో కలిసి ఆసుపత్రికి వెళ్లిన బీటెక్ రవి, సంజీవ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల వివరాలను ఆరా తీశారు.అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ, లింగాల మండలంలో పార్టీ బలోపేతానికి దేవిరెడ్డి సంజీవ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, పార్టీకి ఆయన సేవలు ఎంతో అవసరమని అన్నారు. సంజీవ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలో, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.లింగాల మండల టీడీపీ శ్రేణులు, నాయకులు సంజీవ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారం నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన ప్రధాన రహదారి.. హ్యూమన్ రైట్స్ ఫైర్

### వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్



ప్రజా భూమి పోరుమామిళ్ల, :

వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్లలోని కడప-విజయవాడ ప్రధాన రహదారిపై కాలువకట్ట సమీపంలో రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై గుంతలను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడిన ఘటనలు ఉన్నాయని స్థానికులు తెలిపారు.వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి ఎగసిపడటంతో రోడ్డుపక్కన నివసించే ప్రజలు, వ్యాపారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే మరమ్మతులు చేసిన రోడ్డు ఏడాది కూడా గడవకముందే గుంతలమయంగా మారడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు స్పందిస్తూ.. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించకపోతే కలెక్టరేట్‌కు ఫిర్యాదు చేస్తామని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు, ఆఫీస్ సెక్రటరీప్రవీణ్, కిసాన్ మోక్ష జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# జాతీయ రహదారి పక్కన బావి.. పొంచి ఉన్న ప్రమాదం

### సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారి సమీపంలో ప్రమాదకరంగా ఉన్న బావి వద్ద సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మిట్టపల్లి గ్రామస్తులు అధికారులను కోరారు. సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పక్కనే బావి ఉండటంతో రాత్రి వేళల్లో వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో బావి వద్ద రక్షణ చర్యలు చేపట్టి, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు నరసింహనాయుడు, శివకుమార్ నాయుడు తెలిపారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
బుధవారం 16 సెప్టెంబరు 2026

# వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు

### రికార్డులను పరిశీలించిన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వర్‌రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడులోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. నాగమల్లేశ్వర రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా స్టేషన్‌కు చేరుకున్న ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించి, అధికారులు మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసులకు సంబంధించిన వివరాలు, రిజిస్టర్లు, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన పత్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు సంబంధించిన కార్యకలాపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం, గీత కార్మిక కార్యకలాపాలు, ఇతర ఎక్సైజ్ నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు చేపడుతున్న చర్యల గురించి కూడా సిబ్బందితో చర్చించినట్లు తెలిసింది. శాఖకు సంబంధించిన కేసుల్లో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి భద్రపరచాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులు, ప్రజలకు సంబంధించిన అంశాలపై అధికారులు స్పందించే తీరును కూడా ఆయన పరిశీలించారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, శాఖకు సంబంధించిన అంశాలపై నిరంతరం నిఘా కొనసాగించాలని సిబ్బందికి సూచించినట్లు తెలిసింది. ఈ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఏఈఎస్ ప్రసాద్, స్థానిక సీఐ సురేష్‌కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఉన్నతాధికారి ఆకస్మిక తనిఖీతో స్టేషన్ సిబ్బంది అప్రమత్తమయ్యారు.

# సురభి గో సంరక్షణశాలలో ఓంకార గణపతికి విశేష పూజలుచ

### లోకకల్యాణం, సర్వజీవుల రక్షణ కోసం ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



వినాయక చవితి సందర్భంగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం గొల్లపల్లి గ్రామంలో సురభి గో సంరక్షణశాలలో ప్రతిష్ఠించిన ఓంకార గణపతికి విశేష పూజలు, అష్టోత్తర శతనామావళి (అష్టోత్తరం) నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ భక్తిశ్రద్ధలతో ఓంకార గణపతికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించి, సర్వ జీవరాశుల రక్షణ, లోకకల్యాణం, ప్రకృతి పరిరక్షణ మరియు సమస్త ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని సురభి గో సంరక్షణశాలకు విచ్చేసిన భక్తులు మరియు ప్రజలకు ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిఫిన్ పంపిణీ చేశారు. భక్తులకు సేవ చేయడం, అవసరమైన వారికి ఆహారం అందించడం కూడా దైవసేవలో భాగమేనని ఈ సందర్భంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభం, జ్ఞానం, శాంతిని ప్రసాదించే గణపతిని ఆరాధిస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, కరుణ, ధర్మం మరియు సేవాభావం పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు. "సర్వే జనాః సుఖినో భవంతు -- లోకాః సమస్తాః సుఖినో భవంతు" అనే సంకల్పంతో ఈ పవిత్ర పూజా చేసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు .

# షికార్లుకు (నక్కల వాళ్ళు)ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి కాంగ్రెస్ పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ శ్రీకాళహస్తి పట్టణం లో సుమారు 50 సంవత్సరాలుగా పైబడి జీవిస్తునటువంటి షికార్లుకు(నక్కల వాళ్ళు) ఇళ్ల స్థలాలు లేకపోవడం వల్ల శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహసీల్దార్ రవి చంద్ర కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ సుమారుగా 50 సంవత్సరాలుగా జీవిస్తునటువంటి షికార్లకు ఇళ్ల స్థలాలు లేకపోవడం స్వతంత్ర భారతదేశంలో అత్యంత శోచనీయం అని అట్టి షికార్లుకు ఇళ్ల పట్టాలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పొట్టకూటి కోసం రోడ్లపై జీవనాని కొనసాగిస్తునటువంటి షికార్లకు ఇంత అన్యాయం జరుగుతున పట్టించుకొని అధికారులు వెంటనే స్పందించి వారికి న్యాయం చేకూర్చాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికృష్ణ, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్,ఓబీసీ జిల్లా నాయకులు రజాక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 17న గూడూరు బంద్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గత 40 సంవత్సరాలుగా కోట మండలంలో ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలను మూసివేయడంతో పేద విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గురుకుల పాఠశాలను పున ప్రారంభించాలని ఈ నెల 17వ తేదీ గురువారం గూడూరు నియోజకవర్గ బంద్ నిర్వహిస్తున్నామని జేఏసీ నాయకులు మీజూరు మల్లికార్జున వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో కూడిన జేఏసీ విలేకరుల సమావేశం నిర్వహించారు నాయకులు మీజూరు మల్లికార్జున మాట్లాడుతూ కోటలోని గురుకుల పాఠశాలలో ఎంతోమంది విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి వెళ్లారని ఎంతో చరిత్ర కలిగిన గురుకుల పాఠశాలను ప్రభుత్వం ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని మూసివేయడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు ఎస్సీ నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను మూసివేసిన ఎవరు పట్టించుకోవడంలేదని జేఏసీ ఆధ్వర్యంలో 17వ తేదీ నియోజకవర్గ బంద్ నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో డాక్టర్ రామకృష్ణారావు, శశి, సునీల్, ఎల్వి సుబ్బయ్య ,జమాల్ ,తదితరులు పాల్గొన్నారు

# దేశ నిర్మాణంలో ఇంజనీర్స్ సేవలు కీలకం

- దేశ అభివృద్ధిలో ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌ల పాత్ర ఎంతో కీలకం -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- నాణ్యతతో కూడిన నిర్మాణాలతో చిత్తూరుకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి : చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: దేశ అభివృద్ధిలో ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌ల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. మంగళవారం చిత్తూరులోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఇంజనీర్స్ డే సందర్భంగా చిత్తూరు జిల్లా ఆర్కిటెక్ట్స్ అండ్ సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చుడా చైర్మన్ కటారి హేమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగానికి మార్గదర్శకుడైన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గతంలో నిర్మించిన అనేక ఆనకట్టలు, రహదారులు, నీటిపారుదల వ్యవస్థలు, పట్టణ ప్రణాళికలు నేటికీ వాటి నాణ్యతను చాటుతున్నాయని పేర్కొన్నారు. కాలానుగుణంగా మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని ఇంజనీర్లు కొత్త ఆవిష్కరణలు, నాణ్యమైన నిర్మాణాలకు కృషి చేయాలని సూచించారు. జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, భవనాలు, నీటిపారుదల ప్రాజెక్టులు తదితర మౌలిక వసతులన్నీ ఇంజనీరింగ్ నైపుణ్యంపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఇంజనీర్ల సేవలను ఒక్క ఇంజనీర్స్ డే రోజున మాత్రమే కాకుండా ప్రతిరోజూ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇంజనీర్లు మరింత సమర్థవంతంగా పనిచేసి దేశానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఇంజనీరింగ్ ప్రతిభకు తిరుమల ఘాట్ రోడ్డు, మైసూరు ప్రాంతంలోని ప్రాజెక్టులు, ఆనకట్టలు నిదర్శనమని పేర్కొన్నారు. విశ్వేశ్వరయ్య వంటి మహనీయుల స్ఫూర్తితో ఇంజనీర్లు నాణ్యత, సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ నిర్మాణాలు చేపట్టాలని కోరారు.



గతంలో నిర్మించిన అనేక భవనాలు, ఆనకట్టలు, వంతెనలు దశాబ్దాలు గడిచినా చెక్కుచెదరకుండా ఉండటం అప్పటి ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమన్నారు. చిత్తూరు నగరానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా నూతన నిర్మాణాలు, భవనాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పీసీఆర్ కళాశాల, కన్నన్ కళాశాల, షుగర్ ఫ్యాక్టరీ తదితర నిర్మాణాలు చిత్తూరుకు ఒకప్పుడు ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్మాణాల్లో అవసరానికి అనుగుణంగా సాంకేతిక ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజాధనం వృథా కాకుండా ఇంజనీర్లు ఖచ్చితమైన అంచనాలు, సమర్థవంతమైన డిజైన్లతో పనులు చేపట్టాలని కోరారు. నాణ్యతతో పాటు నిర్మాణాల రూపకల్పనలోనూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. చిత్తూరులో భవిష్యత్తులో నిర్మించే భవనాలు జిల్లాకు గర్వకారణంగా, చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలని ఆకాంక్షించారు. ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు తమ సలహాలు, సూచనలతో చిత్తూరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. భారతదేశానికి గొప్ప ఇంజనీరింగ్, నిర్మాణ, శిల్పకళా వారసత్వం ఉందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో దేశీయ నైపుణ్యాన్ని కలిపి భవిష్యత్ నిర్మాణాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే విధంగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆర్ అండ్ బి సురేష్, నేషనల్ హై వే అధికారి శ్రీనివాసు, ఇంజనీరింగ్ ప్రెసిడెంట్ విజయ్ శేఖర్, సెక్రటరీ గుణశేఖర్, ఆర్కిటెక్ట్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్‌లు, బిల్డర్లు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా ఆర్కిటెక్ట్స్ అండ్ సివిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తూపిలిపాలెంలో వినాయక నిమజ్జనానికి పటిష్ట పోలీస్ బందోబస్తు

### సీఐ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో పోలీసులకు డ్యూటీలు కేటాయింపు.. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



వాకాడు మండలంలోని తూపిలిపాలెం సముద్రతీరంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం వాకాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో తూపిలిపాలెం సముద్రతీరం వద్ద పోలీసు సిబ్బందికి విధులు, డ్యూటీ షెడ్యూల్‌ను కేటాయించారు. ఈ సందర్భంగా సీఐ హుస్సేన్ భాష మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా సముద్రతీరం వద్ద ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడం, సముద్రంలోకి భక్తులు ప్రమాదకరంగా వెళ్లకుండా పర్యవేక్షించడం, రద్దీ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచడం వంటి అంశాలపై పోలీసులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఎక్కడైనా అవాంఛనీయ పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అలాగే సముద్రతీరంలో పిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ బందోబస్తు ఏర్పాట్లలో వాకాడు ఎస్ఐ నిఖిల్ బాబు, చిట్టమూరు ఎస్ఐ నాగరాజు, రెండు మండలాలకు చెందిన ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు రామచంద్రయ్య, అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగరాజ వీధిలో ట్రాఫిక్ కష్టాలు

### బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఒకే ప్రాంతంలో.. అస్తవ్యస్త పార్కింగ్‌తో వాహనదారులకు ఇబ్బందులు
### పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ఈ ప్రాంతంలో పలు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఒకే చోట ఉండటంతో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఖాతాదారులు, వినియోగదారులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో వీధిలో వాహనాల రద్దీ పెరిగి తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలకు వచ్చే ఖాతాదారులు తమ ద్విచక్ర వాహనాలను రహదారికి ఇరువైపులా ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో రాకపోకలకు స్థలం లేకుండా పోతోందని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు వాహనాల రాకపోకలు, మరోవైపు అస్తవ్యస్త పార్కింగ్ కారణంగా పాదచారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని, అత్యవసర వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం కేటాయించాలి. త్యాగరాజ వీధిలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల యాజమాన్యాలతో చర్చించి వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని, ప్రధాన రహదారిపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని, అవసరమైతే నో-పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. త్యాగరాజ వీధిలో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమయ్యేలోపు అధికారులు స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ మరియు ట్రాఫిక్ నిర్వహణకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## గూడూరు లో ఘనంగా వినాయక చవితి సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



గూడూరు పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ వద్ద ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి స్వామివారికి పలు రకాల పుష్పాలతో విశేషాలంకరణ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు విశేష పూజలు పల్లకి సేవ ఘనంగా నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు గూడూరు పట్టణ సమీపంలోని మోదుగవనం లో ఉన్న శ్రీ వినాయక స్వామి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు గణనాధునికి విశేషాలంకరణ ఏర్పాటు చేసి మంగళ వాయిద్యాలతో పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గూడూరు పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న శ్రీ హరిద్ర గణపతి దేవస్థానంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్వామి వారు చందనాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు వినాయక చవితి పండుగ సందర్భంగా గూడూరు పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న శ్రీ హరిద్ర గణపతి దేవస్థానంలో స్వామివారికి చందనా అలంకారం నిర్వహించారు ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అందంగా అలంకరించారు స్వామివారికి విశేషాలు అలంకరణ ఏర్పాటు చేసి డాక్టర్ పై నిలిపి గ్రామోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన తెనాలి బ్యాండ్ బేతాళ నృత్యాలు కోలాటం తప్పెట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి యువకులు డాన్సులు చేస్తూ సందడి చేశారు. గూడూరు పట్టణంలోని పలు వీధుల్లో వినాయక చవితి సందర్భంగా స్థానికులు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు విద్యుత్ దీప అలంకరణ సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి . వినాయక చవితి పండుగ సందర్భంగా గూడూరు పట్టణంలోని పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు భారీ విద్యుత్ దీప కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి గణనాధునికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

# ప్రతి భోజనంలో వైవిధ్యం... ప్రతి కుటుంబంలో ఆరోగ్యం!

### "నా భోజనం -- నా మార్పు"తో తల్లులకు పోషకాహారంపై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా "ఆహార వైవిధ్యం -- తగినంత ప్రోటీన్" థీమ్--1 ఆధారంగా గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అశోకనగర్ సెక్టార్‌లోని మాయాబజార్ అంగన్వాడీ కేంద్రంలో "నా భోజనం-నా మార్పు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ షేక్ మహబూబీ గారు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, కుటుంబంలో ప్రతిరోజూ తీసుకునే భోజనంలో వివిధ ఆహార సమూహాలను చేర్చుకోవాలని, ముఖ్యంగా పిల్లలకు తగినంత ప్రోటీన్ అందేలా తల్లులు శ్రద్ధ వహించాలని సూచించారు. స్థానికంగా సులభంగా లభించే పోషకాహార పదార్థాలను రోజువారీ భోజనంలో భాగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం సూపర్‌వైజర్ ఆర్. సుజనా గారు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతిరోజూ ఇంట్లో తయారు చేసే భోజనాన్ని ఒకసారి పరిశీలించుకొని, అందులో అన్ని ఆహార సమూహాలు ఉన్నాయా, ముఖ్యంగా ప్రోటీన్ తగినంతగా ఉందా అని గుర్తించుకోవాలని వివరించారు. భోజనంలో ప్రోటీన్ లోపిస్తే పప్పులు, కందులు, శనగలు, పెసలు, మినుములు, వేరుశనగలు, పాలు, పెరుగు, గుడ్డు వంటి స్థానికంగా లభించే ఆహార పదార్థాలను జోడించడం ద్వారా భోజనాన్ని మరింత పోషకవంతంగా మార్చుకోవచ్చని అవగాహన కల్పించారు. అనంతరం "నా భోజనం-నా మార్పు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రతి తల్లి తన ఇంట్లో సాధారణంగా పెట్టే ఒక భోజనాన్ని వివరించి, అందులో ఉన్న ఆహార సమూహాలను గుర్తించారు. ఆ భోజనంలో లేని ఆహార సమూహాన్ని, ముఖ్యంగా ప్రోటీన్‌ను గుర్తించి, దానికి తగిన ఆహార పదార్థాన్ని జోడించే విధానాన్ని తల్లులు స్వయంగా ఆచరణాత్మకంగా తెలుసుకున్నారు. ఒకే రకమైన ఆహారంపై ఆధారపడకుండా వివిధ ఆహార సమూహాలను కలిపి తీసుకోవడం ద్వారా కుటుంబానికి సమతుల్యమైన పోషణ అందుతుందని, పిల్లల శారీరక మరియు మానసిక ఎదుగుదలకు తగినంత ప్రోటీన్ ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తులసి, విజయలక్ష్మి, ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం బీసీ కాలనీలో ఈరోజు వినాయక చవితినీ పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి అదేవిధంగా గ్రామ ప్రజలందరూ కూడా సంతోషమైన వాతావరణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి గ్రామ కమిటీ సభ్యులను అందరూ కూడా అభినందించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనే గ్రామ కమిటీ సభ్యులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అక్కడ ఇచ్చినటువంటి ప్రజలందరూ కూడా కోరుకున్నారు.

# బల్లవోలు గ్రామంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు...ఘనంగా మహా అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పరిధిలోని చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంలో వినాయక చవితి వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ మధ్య జరిగాయి. స్థానిక శివాలయం దేవస్థానం దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుని మండపం ప్రత్యేక అలంకరణలతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పండుగను పురస్కరించుకుని ఉదయం నుంచే స్వామివారికి వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

భారీగా తరలివచ్చిన భక్తులు గ్రామానికి చెందిన చిన్నపెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఉత్సాహంతో వినాయక చవితి వేడుకల్లో పాలుపంచుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విఘ్నేశుని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు ఆచరించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ప్రముఖ నాయకులు అమర్నాథ్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వారికి వేద పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. దువ్వూరు చెంచు రెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం



పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం

మధ్యాహ్నం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం విశేష స్పందనను రాబట్టింది. దువ్వూరు చెంచు రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకలతో బల్లవోలు గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి , ప్రదీప్ , చెంచుకృష్ణయ్య , శివ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు
## పలు మండపాల దర్శనం డ విశ్వ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు - జనసేన పార్టీ దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ శ్రేయోభిలాషులు, నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు వాగవేడు హరిజనవాడ, సూరవారిపల్లె, యార్లపూడి హరిజనవాడ, మేలచూరు గిరిజన పంచాయతీ, శ్రీకాళహస్తి పట్టణం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొని, శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకుని ఆశీస్సులు పొందడం ఎంతో ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.విఘ్నాలు తొలగి, సానుకూల శక్తి విరాజిల్లుతూ, జనసేనాని పవన్ కళ్యాణ్ రైతులు, అడవులు, పక్షులు, జంతువులు, ప్రకృతి మరియు సమస్త విశ్వం క్షేమంగా వర్ధిల్లాలని శ్రీ వినాయకుని మనస్ఫూర్తిగా ప్రార్థించాను. గ్రామీణం నుంచి పట్టణం వరకు... హరిజనవాడ నుంచి గిరిజన ప్రాంతాల వరకు --- ప్రతి వర్గం నుంచి లభిస్తున్న ఆహ్వానాలు, ఆప్యాయత, ఆదరణ నాకు ఎంతో గర్వకారణం.ప్రజల ప్రేమే నా బలం... మీ విశ్వాసమే నా బాధ్యత.మీరు చూపిస్తున్న ఈ అపారమైన ప్రేమాభిమానాలను ఎల్లప్పుడూ గౌరవిస్తూ, ప్రజల కోసం మరింత బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను."మన సంస్కృతి మన గర్వం...మన ప్రకృతి మన బాధ్యత...సమస్త జీవుల క్షేమం మన కర్తవ్యం..అని జనసేన నాయకులు దండి నరేంద్ర పేర్కొన్నారు."

# 130 కిలోల లడ్డూల ఉచిత పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని అనుపల్లి గ్రామానికి చెందిన సాంబ మిల్క్ అండ్ కోవా డైరీ ప్రొప్రైటర్ సాంబశివారెడ్డి వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గొప్ప సేవా కార్యక్రమం చేపట్టారు. పరిసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన 26 వినాయకస్వామి ఉత్సవ కమిటీలకు ఒక్కో కమిటీకి 5 కేజీల చొప్పున, మొత్తంగా 130 కేజీల లడ్డూలను ఆయన భక్తితో ఉచితంగా అందజేశారు.గత ఏడు సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా ఈ సేవను నిర్విరామంగా కొనసాగిస్తున్నట్లు సాంబశివారెడ్డి తెలిపారు. స్వామివారి అనుగ్రహం వల్లే తనకు ఈ సేవాభావం కలుగుతోందని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిస్తోందని దాత సాంబశివారెడ్డి పేర్కొన్నారు. స్వామివారి కృపతో ఈ వేడుకలు ఆగ్రామ ప్రజల మధ్య ఎంతో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి.

# తిరుపతి చేరుకున్న రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట .

తిరుపతి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ వద్ద ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, నగర పాలక సంస్థ కమిషనర్,జయ కృష్ణ, అలాగే తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సత్యవేడు ఎమ్మెల్యే కె. ఆదిమూలం మరియు కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు, సమీక్షా సమావేశాల్లో పాల్గొననున్నారు. సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, తిరుపతి జిల్లా ద్వారా విడుదల చేశారు.

# సేవా సంకల్ప అభియాన్' ని విజయవంతం చేయండీ!

## 17 నుంచి బీజేపీ "సేవా సంకల్ప్ అభియాన్" ప్రారంభం
## పార్టీ శ్రేణులకు కోలా ఆనంద్ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను అత్యంత సమర్థవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 17 వరకు ఒక నెల రోజులు పాటు దేశవ్యాప్తంగా "సేవా సంకల్ప అభియాన్" ను నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు సేవా సంకల్ప్ అభియాన్ కో కన్వీనర్ కోలా ఆనంద్ వెల్లడించారు. శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో భాజపా శ్రేణులు, మీడియా ప్రతినిధులతో కలసి మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13, దేశ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు మోదీ పాలనలో పలు సంస్కరణలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి వికసిత్ భారత్-2047 లక్ష్యాల సాధనకు విశ్రాంతి లేకుండా శ్రామిస్తున్నారని కోలా ఆనంద్ తెలిపారు. నెల రోజుల పాటు అన్ని గ్రామాలలోనూ 11 కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని నిర్దేశించుకున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే మోదీ పుట్టినరోజున భారీ రక్తదాన శిబిరాలు, ఆశీర్వాద దీపం, విద్యార్థులకు చిత్రలేఖనం, వకృత పోటీలు, గ్రామాల్లో స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమం, ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు చేరువ చేయడం తదితర కార్యక్రమాలను పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో కృషి చేయాలని కోలా ఆనంద్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్'తో పాటు కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, మహిళామోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, వన్నెకులక్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ జీపాలెం తేజోవతి, మండల అధ్యక్షులు రాఘవనాయుడుకుప్పం హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, తిరుమలశెట్టి నరేష్, భాగితి వెంకటేష్, సీనియర్ నేతలు కుప్ప ప్రసాద్, జీవి అమర్నాథ్, ఇమ్మిడిశెట్టి మోహన్, లింగాబత్తిన గోపాల్, కోనేటి అయ్యప్ప, కండ్రిగ యతీంద్ర రెడ్డి, హుకీమ్ సింగ్, ఫ్లెక్సీ కృష్ణా రెడ్డి, నాగలపురం గోవర్ధన్, సొంగ పురుషోత్తం, ఆముదల మునిరాజ, మునివేలు, సురేష్, సింగమాల కుమార్, సుధాకర్, దక్కిలి శివ తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై ఆధ్యాత్మిక యాత్ర.. 6 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణం

## - శ్రీకాళహస్తి యువకుడు విద్యాసాగర్ స్ఫూర్తిదాయక ప్రయాణం




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

ఆధ్యాత్మికతపై ఉన్న ఆసక్తిని తన సైకిల్ యాత్రగా మలుచుకున్నాడు శ్రీకాళహస్తికి చెందిన కె. విద్యాసాగర్(22). దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆలయాలను సైకిల్‌పై సందర్శిస్తూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో 6 వేల కిలోమీటర్లకు పైగా సైకిల్‌పై ప్రయాణించి అనేక పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నాడు. ఎలాంటి ప్రత్యేక వాహనం, బృందం, సౌకర్యాలు లేకుండా సొంత ఖర్చులతోనే ఈ ఆధ్యాత్మిక యాత్రను కొనసాగించడం విద్యాసాగర్ ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రతిరోజూ సైకిల్‌పై నిర్దేశించుకున్న దూరం ప్రయాణిస్తూ మార్గమధ్యంలో ఎదురయ్యే ఆలయాలను సందర్శిస్తున్నాడు. రాత్రి వేళల్లో సురక్షితమైన ప్రదేశాన్ని చూసుకుని టెంటు ఏర్పాటు చేసుకుని విశ్రాంతి తీసుకుంటూ, సాధారణ ఆహారం తీసుకుని మరుసటి రోజు తిరిగి ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాడు. ఎండ, వర్షం, అలసట వంటి ఎన్నో సవాళ్లు ఎదురైనా ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాడు. ప్రయాణంలో ప్రకృతిని ఆస్వాదించడంతో పాటు వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశిష్టతలను తెలుసుకునే అవకాశం లభిస్తోందని విద్యాసాగర్ చెబుతున్నాడు. ఈ యాత్రలో ఎదురయ్యే కష్టాలు తనకు బాధగా కాకుండా ఒక అనుభూతిగా, ఆధ్యాత్మిక అన్వేషణగా అనిపిస్తున్నాయని అంటున్నాడు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా, తన సొంత ఖర్చులతో ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఆలయ దర్శనం ద్వారా మానసిక ప్రశాంతతను పొందుతున్నానని విద్యాసాగర్ పేర్కొంటున్నాడు. యువతలో ఆధ్యాత్మికతతో పాటు సాహసం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెంచేలా తన సైకిల్ యాత్ర ఉండాలని ఆయన ఆకాంక్షిస్తున్నాడు. మరిన్ని పుణ్యక్షేత్రాలను సందర్శించాలనే లక్ష్యంతో తన సైకిల్ యాత్రను కొనసాగిస్తున్న విద్యాసాగర్ ప్రయాణం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

# అంబేద్కర్ గురుకులాన్ని కొనసాగించాలి

- దళిత బిడ్డల విద్యకు -అడ్డంకులు సృష్టించొద్దు
- వైసిపి ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సుబ్రహ్మణ్యం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

గూడూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోటలో ఎన్నో సంవత్సరాలుగా దళిత, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందిస్తూ ఆశాజ్యోతిగా నిలిచిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను కొనసాగించాలని వైఎస్సార్సీపి ఇంటలెక్చువల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వి సుబ్రహ్మణ్యం రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కోటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గురుకుల పాఠశాల ద్వారా పరిసర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది పేద కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసించారని వారు గుర్తుచేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ గురుకులం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. అలాంటి విద్యాసంస్థను ఎత్తివేయడం వల్ల ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని దళిత, పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి దూరం పెరగడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడితే పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నప్పటికీ, దళిత విద్యార్థులకు ఉపయోగపడుతున్న గురుకుల పాఠశాలను ఎత్తివేయడం అందుకు విరుద్ధంగా ఉందని సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. దళిత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే స్పందించాలి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంమైన గూడూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న గూడూరులో దళిత విద్యార్థుల విద్యకు సంబంధించిన సమస్యను ఎమ్మెల్యే చొరవ తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కోటలోనే అంబేద్కర్ గురుకుల పాఠశాలను కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ''దళిత బిడ్డల చదువులు ఆగకూడదు.. కోటలోనే అంబేద్కర్ గురుకులం కొనసాగాలి" అనే డిమాండ్‌తో ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలి.

# సమాజ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర కీలకం

**వీసీ డా. పులాల చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయి సుధీర్ ఇంజినీర్లకు శుభాకాంక్షలు**

ప్రజా భూమి ప్రతినిధి,విజయవాడ:

దేశ నిర్మాణం, సాంకేతిక అభివృద్ధి, సమాజ పురోగతిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం గౌరవ ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్, రిజిస్ట్రార్ సాయి సుధీర్ పేర్కొన్నారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించే ఇంజినీర్స్ డే సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని, ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఇంజినీరింగ్ రంగానికి ఆయన చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న ఇంజినీర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. వీసీ డా. పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దూరదృష్టి, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యం దేశ అభివృద్ధికి చిరస్మరణీయమైన సేవలను అందించాయని అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి ఇంజినీర్లకు ఆదర్శమని పేర్కొన్నారు. ఇంజినీర్లు తమ సృజనాత్మకత, సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా నిలుస్తున్నారని అన్నారు. రిజిస్ట్రార్ సాయి సుధీర్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన అంకితభావం, కార్యదక్షత, ఇంజినీరింగ్ ప్రతిభ నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల అవసరాలకు అన్వయిస్తూ సమాజానికి మెరుగైన పరిష్కారాలను అందించడంలో ఇంజినీర్ల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ సందర్భంగా డా. పులాల చంద్రశేఖర్, సాయి సుధీర్ విశ్వవిద్యాలయంలో సేవలందిస్తున్న ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి, మౌలిక వసతుల నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగడంలో వారి కృషి, నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# యువ ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాలి- పంచాయతీరాజ్ ఈ ఈ.అనిత




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు ఘనంగా ఇంజనీర్స్ డే నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ జూనియర్ శ్రీమతి ఎస్. అనిత మాట్లాడుతూ నేటి యువ ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ని ఆదర్శంగా తీసుకోవాలని, వారి నిస్వార్థ సేవ, దేశ అభివృద్ధికి సాంకేతిక పరంగా చేసిన కృషి ప్రతి ఇంజనీర్ అలవర్చుకోవాలని కోరారు. పి ఆర్ డిప్లమో ఇంజనీర్ల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇంజనీర్స్ డే సందర్భంగా గూడూరు లయన్స్ క్లబ్ ద్వారా వివిధ శాఖల ఉత్తమ ఇంజనీర్లను సన్మానించుకోవడం చాలా అభినందనీయ మని తెలిపారు. వక్తలు మోక్షగుండం గారి సేవలను కొనియాడుతూ సాంకేతికంగా వారు చేసిన కృషిని నెమరు వేసుకున్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే శివయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్లో ఉత్తమ ఇంజనీర్ గా పనిచేసి రిటైర్డ్ అయిన పి ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు, రిటైర్డ్ డి ఈ ఈలు . లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కృష్ణ బాబు, చీ. రామచంద్రయ్య,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. అనిత, క్వాలిటీ కంట్రోల్ డి. ఈ ఈ ఎం. బాబురావు, ఏ ఈ ఈ వి వి దయాల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పీ.హేమంతరావు,గూడూరు ఎలక్ట్రిసిటీ ఏఈ ఈ జీ.ఉదయ భాస్కర్, గూడూరు మున్సిపల్ లైసెన్స్ ఆర్కిటెక్ ఇంజనీర్ జి రామచంద్రయ్య లను లయన్స్ క్లబ్ సభ్యులు మరియు రిటైర్డ్ ఈ ఈ లయన్ శ్రీ యస్.గిరినాథ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేద విద్యార్థి విందు రూ గ్రామానికి చెందిన డి పార్వతి ఫస్ట్ ఇయర్ బీటెక్ ఫీజుగా 26000 రూపాయలు లయన్స్ క్లబ్ ద్వారా అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రూపేష్ రెడ్డి డిస్టిక్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మురళి రెడ్డి పాల్గొన్నారు.

# దళితులకు ఆలయ ప్రవేశం కల్పించండి:సీపీఎం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలోని చియ్యవరం దళితులకు పోలేరమ్మ జాతరలో ఆలయ ప్రవేశం కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన చియ్యవరం గ్రామంలో పోలేరమ్మ జాతర నిర్వహించేందుకు పెద్దలు, అగ్ర కులస్తులు నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేసిన చాటింపులో దళితులు జాతరలో పనులు మాత్రమే చేయాలనీ, పూజా పురస్కారాలు నిర్వహించకూడదంటూ హుకుం జారీ చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. హద్దు మీరితే గ్రామ బహిష్కరణ చేస్తామని హెచ్చరించినట్లు మండిపడ్డారు. ఎనిమిదేళ్ల కిందట పోలేరమ్మ జాతరలో ఇదే తరహాలో దళితులను అగ్రవర్ణాలు అడ్డుకుంటే దళిత సంఘాలు ఉద్యమం చేపట్టి పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆలయ ప్రవేశం కల్పించినట్లు గుర్తు చేశారు. దళితులను

# ఇలగునూరు, రౌతుసూరమాల ఎస్టీ కాలనీ వాసులకు అన్నదానం చేసిన గాలి బ్రదర్స్



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

తొట్టంబేడు మండలంలోని ఇలగునూరు, రౌతుసూరమాల పంచాయతీల పరిధిలో ఉన్న గిరిజనులకు వినాయక చవితి పండుగ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో గాలి మురళి నాయుడు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు పండగల పర్వదినాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇలగునూరు మాజీ సర్పంచ్ మధునాయుడు,లక్ష్మయ్య,శివ,ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవే మార్గంగా.. వృద్ధులకు అన్నదానం..!

## - తమ చిన్నారుల పుట్టిన రోజు నాడు సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

పుట్టినరోజులంటే హంగు ఆర్భాటాలు కావని, పదిమందికి సేవ చేయడంతోనే జన్మకు సార్థకం లభిస్తుందన్న నానుడిని ఆ తల్లిదండ్రులు పాటిస్తున్నారు. తమ ఇద్దరు పిల్లల ప్రతి పుట్టిన రోజు నాడు సేవా కార్యక్రమాలను నిర్వహిం చాలని నిర్ణయించుకుని, 9 ఏళ్లుగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి పంచాయతీ శ్రీలక్ష్మీ నగర్‌కు చెందిన భూమిరెడ్డి నరేష్ రెడ్డి, భవాని దంపతుల కుమారుడు తిషాంత్ రెడ్డి, దేవాన్షీ రెడ్డిల జన్మదినం సందర్భంగా రెండు రోజుల పాటు మండల పరిధిలోని నాగయ్యగారిపల్లి సమీపంలోని అరుణోదయ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కుటుంబ సమేతంగా వృద్ధాశ్రమానికి చేరుకుని సుమారు 65 మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం వారితో కలసి భోజనం తిన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ తమ పిల్లలు పుట్టిన నాడే వారి జన్మదినం రోజున ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అన్నదానంకు మించిన దానం లేదని, పదిమందికి అన్నదానం చేయడం ద్వారా తమ బిడ్డలో సేవాభావం నింపాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుట్టిన రోజు వేడుకల పేరుతో, డబ్బు వృధా చేయడం కన్నా, ఇలా సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లల్లో మంచి నడవడిక వస్తుందన్ని తెలిపారు. కార్యక్రమంలో సంపూర్ణమ్మ, జయచంద్ర,లలిత,లక్ష్మీ, చిన్ని, హరీష్(సాయి), వినయ్ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి


# నేడు అఖిలపక్ష సమావేశం

## -ఎంపీడీవో పులిరాం సింగ్



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అఖిలపక్ష సమావేశం బుధవారం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించినట్లు ఎంపీడీవో పులిరాం సింగ్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 సచివాలయాల పరిధిలో త్వరలో నిర్వహించనున్న 9 ఎంపీటీసీలు జడ్పీటీసీ ఎన్నికల కోసం ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలపై సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. కావున అఖిలపక్ష పార్టీల మండలాధ్యక్షులు కార్యదర్శులతోపాటు నాయకులు హాజరై తమ అమూల్యమైన సలహాలను సూచనలు అందజేయాలని ఆయన కోరారు.

# దళిత గొర్రెల కాపరి పై దాడి చేసిన అమాస చంద్ర రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలి- సిపిఎం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్
మండలంలోని నారాయణపురం పంచాయతీ జింగిలపాలెం ఎస్సీ కాలనీలోని గంధం సుబ్రహ్మణ్యం గొర్రెల కాపరిగా జీవనం కొనసాగిస్తున్నారు. అతను గొర్రెలు ఊరందరు గ్రామానికి చెందిన అమాస చంద్ర రెడ్డి పొలంలో పిల్లి పెసర పంటను గొర్రెలు మేశాయనే సాకుతో సుబ్రమణ్యం పై కర్రతో విచక్షణారహితంగా దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించడం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అంగేరి పుల్లయ్య తెలిపారు. అగ్రకుల అహంకారంతో వయసులో పెద్దవాడైన పెరాలసిస్తో బాధపడుతున్న సుబ్రహ్మణ్యం పై దాడి చేయడం శోచనీయమని వెంటనే పోలీసులు దాడి చేసిన చంద్ర రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం ను సిపిఎం నాయకులు గంధం మణి,నాగరాజు, గురవయ్య, ఈశ్వర్ తదితరులు పరామర్శించారు.

# నేటి నుంచి వీఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
రాష్ట్ర వీఆర్ఏల సంఘం ఆదేశాల మేరకు బుధవారం నుంచి విధులకు హాజరై సహాయ నిరాకరణ ఉద్యమం చేపడుతున్నట్లు ఆర్సీ పురం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. మంగళవారం వీఆర్ఏల సహాయ నిరాకరణపై తహశీల్దార్ యు మధుసూదన్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చే వరకు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం తరహాలో వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు గంగయ్య, బాల, ఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో సిద్ది వినాయకుని దర్శించుకున్న రిషితా రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట సిద్ధి వినాయక నిమజ్జన కమిటీ వి ఎస్,ధర్మరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతికాళహస్తి ఎమ్మెల్యే సతీమణి రిషిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . అనంతరం కమిటీ సభ్యులు దుశ్యాలువాలతో సత్కరించారు, రిషితా రెడ్డిగణనాధునికిప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు కూటమి నాయకులు, భక్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలం వ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి వేడుకలు



ప్రజా భూమి నార్పల
మండలం వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని నార్పలతో పాటు వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో కొలువుదీర్చారు. ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు, పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన అనంతరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో మండపాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. పలుచోట్ల భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామాల్లో చిన్నారులు, యువత, మహిళలు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా మండలంలోని ప్రధాన కూడళ్లు, వీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఉత్సవ కమిటీలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. రేపు వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఇప్పటికే కమిటీలు ఏర్పాట్లను ముమ్మరం చేశాయి. దీంతో మండలం వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి.

# జగన్ మనసు బాగు చేయి గణేషా!

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నం చేయకుండా, ఇతరులపై సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ నిత్యం బురద చల్లడం ద్వారా ఇతరులను అంతమొందించి, వారి స్థానాన్ని తాను సొంతం చేసుకోవాలనుకునే దురాలోచన కలిగిన జగన్ రెడ్డి మనసును బాగు చేయమని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు విఘ్నేశ్వరుని ప్రార్థించారు. సమస్త మానవాళికి మంచి బుద్ధిని ప్రసాదించి, వారు తలపెట్టే కార్యాలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడమని ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా నగర్ లోని వినాయకునికి తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

**ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీయవద్దు జగన్ రెడ్డి**

సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డియస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన పదహారు వేల మంది ఉపాధ్యాయ కుటుంబాల ఆత్మగౌరవం దెబ్బ తినేలా జగన్ రెడ్డి మరియు అతని సైకో బృందాలు వికృతంగా ప్రవర్తిస్తున్నారని, తాను చేయని మంచిని ఇతరులు కూడా చేయకూడదనే జగన్ రెడ్డి యొక్క పైశాచిక మనస్తత్వం కారణంగా ఉపాధ్యాయులు మనస్తాపం చెందారని విజయకుమార్ ఆరోపించారు.

**ఏపీపీయస్సీకి డియస్సీకి తేడా తెలుసుకో జగన్**

డియస్సీ ద్వారా మాత్రమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తారని, ఏపీపీయస్సీకి దీనితో సంబంధం లేదనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని, అలాగే ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికై విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పాఠశాలల వద్దకు వెళ్ళి అనధికార విచారణ చేస్తూ, వారిని భౌతికంగా మరియు మానసికంగా క్షోభకు గురి చేస్తున్న జగన్ రెడ్డి యొక్క బ్లూ మీడియా అతి చేష్టలను తీవ్రంగా ఖండిస్తూ, ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత జగన్ రెడ్డిదే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి జగన్ రెడ్డిని హెచ్చరించారు.

**జగన్ మాటల్లో.... డీఎస్సీ అంటే!**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, అటు స్వర్గీయ యన్టీఆర్ నుండి నేటి చంద్రబాబు నాయుడు వరకు 14 దఫాలు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా లక్షలాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసి చరిత్ర సృష్టించిన విషయాన్ని, ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్... డీఎస్సీ ని డ్రగ్స్ సెండ్ ,చీప్ లిక్కర్ గా నిర్వచించాడని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి ఎద్దేవా చేశారు.

**ఉత్తుత్తి ఆరోపణలు వద్దు జగన్**

ఉత్తుత్తి ఆరోపణలతో సరిపెట్టకుండా...దమ్ముంటే తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను చూపించమని జగన్ రెడ్డికి సూచిస్తూ, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపిన మెగా డియస్సీ నిర్వహణ నారా లోకేష్ నేతృత్వంలో ఎంతో పారదర్శకంగా జరిగిందని, అటువంటి డియస్సీ నియామక ప్రక్రియపై బురదజల్లే ప్రయత్నం మానుకోమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మరియు క్లస్టర్ ఇన్ఛార్జి కంటా రమేష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు గెడిపూడి విజయకుమార్ నాయుడు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గోపీనాథ్, క్లస్టర్ ఇన్ఛార్జి కంటా రమేష్, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు సుబ్రహ్మణ్యం, మణి, మహమ్మద్, విజయ, మధు, హర్ష, కార్తీక్, బిజెపి నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 150వ రోజుకి చేరిన యూత్ టైం బ్యాంక్ సేవలు

- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రత్యేక చొరవతో విజయవంతంగా ముందుకు
- సేవలో భాగస్వాములవుతున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపిన కలెక్టర్








ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ జిల్లాలో ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంకు సేవలు మంగళవారం నాటికి 150 రోజులు పూర్తిచేసుకున్నాయని యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి నందు ప్రారంభించిన యూత్ టైం బ్యాంకు సేవలు ప్రతిరోజు వృద్ధులకు వికలాంగులకు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందిస్తున్నారు. 2026, మార్చి 17న ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలు ప్రతిరోజు జిల్లా ప్రజలకు సేవలందించడం అభినందించదగ్గ విషయమని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అభినందించారు. యూత్ టైం బ్యాంకు సేవలో భాగంగా ఆదిత్య డిగ్రీ కాలేజ్ గర్ల్స్ క్యాంపస్ నుండి 30 మంది వాలంటీర్లు పాల్గొని రోగులకు వివిధ సేవలు అందించారు. యూత్ టైం బ్యాంక్ వాలంటీర్లు హాస్పిటల్ కి వస్తున్న రోగులకు ఆన్లైన్లో ఓపీ నమోదు, డాక్టర్ ను సంప్రదించడం, టెస్టులు చేయించడం, మెడిసిన్స్ తీసుకోవడం వంటి సేవలు అందిస్తున్నారని గవర్నమెంట్ హాస్పిటల్ తో పాటు కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కూడా విరు క్రమం తప్పకుండా సేవలందిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు కోఆర్డినేటర్ లను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న యూత్ టైం బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ ఇన్స్ట్రక్టర్ రామారావు , జాఫర్, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ

- నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా జాగ్రత్తలు పాటించాలి.
- నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- గజఈతగాళ్లకు ప్రత్యేకంగా టీషర్టుపంపిణీ చేసిన జిల్లా ఎస్పీ
- వినాయక నిమజ్జన ప్రాంతాల్లో డ్రోన్లు మరియు సీసీ కెమెరాల ద్వారా నిఘా

**వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలి**






ప్రజాభూమి ప్రతినిధి, మార్కాపురం:
వినాయక చవితి ఉత్సవాల అనంతరం నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో అధిక సంఖ్యలో నిమజ్జనాలు జరిగే కొత్తపట్నం, పాకాల తీర ప్రాంతాలను మంగళవారం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రదేశాలను పరిశీలించి, పోలీసు శాఖ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.నిమజ్జనం జరుగుతున్న ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నిమజ్జనల వద్ద డ్రోన్లు మరియు సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచటం, భద్రతా సిబ్బంది, ప్రత్యేక పోలీసు బృందాలు కూడా విధుల్లో భాగంగా పాల్గొన్నాయి. తీర ప్రాంతాల్లో నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా మరియు సురక్షితంగా జరిగేలా చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత తదితర అంశాలపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహాల నిమజ్జనాల్లో ఎలాంటి అపశ్రుతులు లేదా అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాదాలు సంభవించకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు జరగేలా చూడాలని, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, భక్తులు ఎక్కువ లోతులోకి వెళ్ళకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు భద్రతా సూచనలు, నిమజ్జనానికి సంబంధించిన మార్గదర్శకాలను తెలియజేస్తూ ఉండాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్ళు, హెచ్చరిక బోర్డులు, కట్ఆఫ్ బోట్లు, లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు వంటి అవసరమైన భద్రతా సామగ్రిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గజఈతగాళ్లకు ప్రత్యేక టీ-షర్టులు అందజేయడం ద్వారా వారు సులభంగా గుర్తించబడేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా మెరైన్ పోలీసులు కూడా విధుల్లో పాల్గొని సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా, బందోబస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులు, మెరైన్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. నిమజ్జనం జరిగే కొత్తపట్నం, పాకాల తీర ప్రాంతాల్లో అదనపు ఎస్సైలను ప్రత్యేకంగా నియమించినట్లు వివరించారు. భక్తులు పోలీసులకు సహకరిస్తూ, పోలీసుల సూచనలు పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాలువలు, చెరువులు, నదులు తదితర నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ స్టేషన్ అధికారులు కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో ఈత రాని వారు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు లోతైన నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ప్రజలు నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేందుకు పోలీసులు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ యన్.యుగంధర్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు,ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఒంగోలు టు టౌన్ సీఐ వీర నాయక్,ఒంగోలు రూరల్ సీఐ శేషగిరిరావు,కొత్తపట్నం మెరైన్ సీఐ రమేష్ బాబు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, సింగరాయకొండ ఎస్సై సుధీర్ కుమార్, మెరైన్ ఎస్సై సుబ్బారావు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఆకురోపల్లెలో వైభవంగా వినాయకుని పూజలు

## - స్వామివారిని దర్శించుకున్న కుప్పాల వెంకటసుబ్బయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఆకురోపల్లె ఎస్సీ కాలనీలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 14వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య హాజరై స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడంతో గ్రామీణ ప్రాంతాల్లో వేడుకలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జన సమయంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో విజయభాస్కర్, సాయికిరణ్, గంపాల చంద్రశేఖర్, ప్రశాంత్‌కుమార్, సంతోష్, వెంకటయ్య, భరణికుమార్, వంశీ, బాలాజీ, శ్యాంప్రసాద్,గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

బుధవారం 16 సెప్టెంబరు 2026

# కడప మేయర్ అభ్యర్థిత్వానికి సుంకర శ్రీనివాస్ పేరు బలంగా

- కూటమి పొత్తులో జనసేనకు కీలకంగా మారిన కడప మేయర్ సీటు
- మంగళగిరిలో జనసేన పార్టీ అధిష్టానంతో కీలక సంప్రదింపులు

ప్రజా భూమి కడప సిటీ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కడప రాజకీయాల్లో మేయర్ అభ్యర్థిత్వంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. కడప మేయర్‌ను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకునే విధానం అమల్లోకి రానున్న నేపథ్యంలో ఈ స్థానానికి ప్రాధాన్యత పెరిగింది. గ్రేటర్ రాయలసీమ పరిధిలోని ఏడు మేయర్ స్థానాల్లో కడప సీటును కూటమి, ముఖ్యంగా జనసేన పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. కూటమి పొత్తులో భాగంగా కడప మేయర్ అభ్యర్థిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ పేరు బలంగా వినిపిస్తోంది. మంగళగిరికి వెళ్లిన ఆయన జనసేన పార్టీ అధిష్టానంతో మేయర్ ఎన్నికకు సంబంధించిన అంశాలపై సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. కడపలో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల కార్యాచరణపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం**

సుంకర శ్రీనివాస్‌కు రెండు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవంతో పాటు రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఒకసారి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉంది. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు, కార్యకర్తల సమన్వయం, ఎన్నికల నిర్వహణపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో కమిషన్డ్ ఆఫీసర్‌గా సేవలందించిన నేపథ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఆయన అభ్యర్థిత్వానికి అదనపు బలంగా నిలుస్తున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



**అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ కీలకం**

ప్రత్యక్ష మేయర్ ఎన్నికలో పార్టీ బలంతో పాటు అభ్యర్థి వ్యక్తిగత ప్రతిష్ఠ, ప్రజామోదం, నాయకత్వ లక్షణాలు, పరిపాలనా సామర్థ్యం కీలకంగా మారే అవకాశం ఉంది. కూటమి ఓటుతో పాటు తటస్థ ఓటర్లను ఆకర్షించే వ్యక్తిగత ప్రజామోదం ఉన్న అభ్యర్థి అవసరమనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సుంకర శ్రీనివాస్ రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న పరిచయం, వ్యక్తిగత ప్రతిష్ఠ ఆయనకు అనుకూలంగా మారే అంశాలుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**కడప మేయర్ సీటుపై జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి**

కడప మేయర్ స్థానాన్ని గెలుచుకోవడమే లక్ష్యంగా సుంకర శ్రీనివాస్ వ్యూహాత్మకంగా, సంస్థాగతంగా సన్నద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కూటమి ఓటును సమన్వయం చేసుకోవడంతో పాటు స్థానికంగా ప్రజల మద్దతు కూడగట్టేందుకు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ రాయలసీమ పరిధిలోని ఏడు మేయర్ స్థానాల్లో కడపకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో జనసేన పార్టీ ఈ సీటుపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సుంకర శ్రీనివాస్ అభ్యర్థిత్వం కడప రాజకీయాల్లో ప్రస్తుతం ప్రధాన చర్చగా మారింది.

## అనంతపురం నగర పాలక సంస్థలో త్రాగునీటి మెరుగుదల పథకం

### మురుగునీటి నిర్వహణ వ్యవస్థ పథకం కోసం 107.71 కోట్ల రూపాయలతో రెండు భారీ ప్రాజెక్టులకు భూమి పూజ



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగర అభివృద్ధిలో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని పాతవూరులోగల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ఎదురుగా ఉన్న వాటర్ ట్యాంక్ కాంపౌండ్ లో అనంతపురం నగర పాలక సంస్థ త్రాగునీటి మెరుగుదల పథకం మరియు మురుగునీటి నిర్వహణ వ్యవస్థ పథకం (అమృత్ 2.0 పథకం ద్వారా) కింద అంచనా మొత్తం 107.71 కోట్ల రూపాయలతో రెండు భారీ ప్రాజెక్టులకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రచయిత బొల్లు రామ్మోహన్ కు ఘన సన్మానం



ప్రజాభూమి పోరుమామిళ్ల : ఢిల్లీలో జాతీయ విశేష వాగ్దేవి ప్రతిభా పురస్కార గ్రహీత రచయిత ,కవి బొల్లు రామ్మోహన్ కు పలువురు జిల్లా రచయితలు మంగళవారం పోరుమామిళ్లలో రచయిత స్వగృహంలో ఘనంగా సన్మానించారు. నగిలేరు గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రామ్మోహన్ కడప జిల్లా సాహిత్య కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొంటున్నందుకు గాను ఈ పురస్కారానికి ఎన్నికయ్యారు. భవిష్యత్తులో సాహిత్య, సాంస్కృతిక ,రచన కార్యక్రమాలలో మరింత చురుగ్గా పాల్గొంటానని రామ్మోహన్ తెలిపారు. విద్యార్థులలో చిన్ననాటి నుంచే రాయలసీమ చరిత్ర, సాహిత్య , సాంస్కృతిక,రచన ప్రక్రియలలో ఆసక్తిని పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, స్టూడెంట్స్ కెరీర్ మెంటార్, బొమ్మిశెట్టి మోహన్, రచయిత ,కవి, అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్, తిరుమల శెట్టి సుబ్బారావు, బాలయ్య, సుబ్బరాయుడు , రఘురాం ,వెంకట రామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి మెరుగుదలకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని జిల్లాలో ప్రజలకు మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో డీఆర్డీఏ, పరిశ్రమలు, మత్స్య, ఉద్యాన, బ్యాంకింగ్, ఎల్‌డీఎం తదితర శాఖల అధికారులతో జీవనోపాధి మెరుగుదలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, నిరుద్యోగ యువత, రైతులు, మత్స్యకారులు తదితరులకు ఆదాయ మార్గాలు కల్పించడంపై చర్చించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఎలిజిబిలిటీ పాలసీలపై అవగాహన కల్పించడంతో పాటు, ఆహార శుద్ధి రంగంలో సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ శిక్షణ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మత్స్య రంగంలో పీతల పెంపకం వంటి అధిక ఆదాయ కార్యకలాపాలను ప్రోత్సహించడంతో పాటు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా లబ్ధిదారులకు అందే అవకాశాలను విస్తృతంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే మిల్కీ మష్రూమ్ సాగు, బయోచార్ యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, ఆసక్తి ఉన్న వారికి అవసరమైన శిక్షణ, సాంకేతిక సహాయం, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ రాయితీలను అనుసంధానం చేయాలని, మంజూరైన యూనిట్లు గ్రౌండ్ అయ్యేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి వ్యక్తం చేసిన వారి వివరాలను సేకరించి, వారికి సంబంధిత శాఖల ద్వారా అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించాలని సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, ప్రభుత్వ పథకాలు, శిక్షణ సంస్థలు, ఆర్థిక సహాయాన్ని సమన్వయం చేసి ఉపాధి కల్పించడమే కాకుండా ప్రజలను స్వయం ఉపాధి, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ నెల 17వ తేదీన కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ఇండస్ట్రియల్ బిజినెస్ మీట్ కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమీక్షలో డిఆర్‌ఓ కే శ్రీధర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిల, డీఆర్డీఏ పీడీ హరిహరినాథ్, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఎల్డీఎం సి రవీంద్రారెడ్డి, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, ఎలిజిబిలిటీ డివిజనల్ మేనేజర్ నాగేశ్వరరావు, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ స్వర్ణ శ్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

### - అక్టోబర్ 13 వరకు దరఖాస్తులకు అవకాశం



ప్రజాభూమి, వేంపల్లె

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల గడువును అక్టోబర్ 13 వరకు పొడిగించినట్లు స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నాగేంద్ర తెలిపారు. కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో 2026-27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ, బీలిబ్ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు ప్రవేశాలకు అర్హులని, వయోపరిమితి లేదని తెలిపారు. బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బీఎస్సీలో ఎంపీసీ, బీజెడ్సీ, ఎంపీసీఎస్, బీకాంలో కంప్యూటర్స్, బీలిబ్‌లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 94919 47599, 94940 81882 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### - డీజేలు, ఆర్కెస్ట్రాల ఏర్పాటుకు అనుమతి లేదు

### - సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పోలీసుల అనుమతి లేకుండా డీజేలు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ టి. నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున డీజేలు, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేంపల్లె పట్టణం, మండల పరిధిలో డీజేలు, ఆర్కెస్ట్రాల ఏర్పాటుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. పులివెందుల డీఎస్పీ అనుమతి లేకుండా ఎవరైనా డీజేలు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల నిబంధనలను ఉల్లంఘించి డీజేలు, ఆర్కెస్ట్రాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీఐ నరసింహులు స్పష్టం చేశారు. వినాయక చవితి కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్

ప్రజాభూమి పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకత్తువ వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, వాహనాల రాకపోకలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావు, సబ్‌ఇన్స్పెక్టర్ హనుమంతుకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఘనంగా ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి నూలు పూజ ఉత్సవాలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో పురాణం ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ రంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాలు మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ అర్చకులు కృష్ణారాజశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, ఐనీడా సుబ్బారెడ్డి, శ్రీ అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ చాట్ల ప్రసాద్, దినేష్ మెడికల్ స్టోర్ అధినేత దినేష్ కుమార్ గుప్తా ,శ్రీ చైతన్య కళాశాల అధినేత ఆరవేటి నారాయణరెడ్డి ,ఆలయ ఈఓ కె.వి.రమణ ,ఆలయ మాజీ ధర్మకర్తలు పట్నాభి రామయ్య, దశావతారమిరెడ్డి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, సీనియర్ జర్నలిస్టు ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ , పలువురు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని హనుమద్ వాహనంపై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉభయ దారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ దేవస్థానం చైర్మన్ పబ్బతి నారాయణ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పులివెందుల మున్సిపాలిటీ 40 వార్డులుగా విభజనకు ఆమోదం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీని 40 వార్డులుగా విభజించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు తయారు చేసిన వార్డుల విభజన ప్రతిపాదనను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ,అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ పరిధిలోని కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ వారు ఆమోదించారు. ఈ మేరకు కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం, మంగళగిరి వారు ఉత్తర్వులు జారీ చేశారు.అదేవిధంగా వార్డుల విభజనకు సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర గెజిట్ నెం 526 ద్వారా అధికారికంగా ప్రచురించబడ్డాయి.త్వరలో వార్డుల వారీగా రిజర్వేషన్లు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.

## వినాయక చవితి సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ దొన రామేశ్వర స్వామి వినాయక మండలి ఆధ్వర్యంలో, సుబ్బరంగస్వామి వారి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని అందమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి: సురేఖ, అర్చన -- రూ.1,500 రెండో బహుమతి: అశ్విని, వైష్ణవి -- రూ.1,000 మూడో బహుమతి: ఎ. అనిత -- రూ.500 అదేవిధంగా నిర్వహించిన ఉట్టి కొట్టే పందెంలో బ్యాళ్ల సతీష్ విజేతగా నిలిచి రూ.1,000 నగదు బహుమతి అందుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, శ్రీ దొన రామేశ్వర స్వామి వినాయక మండలి సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పుట్టూరులో ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాభూమి, పుట్టూరు. పుట్టూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామాలలో కొలువుదీరిన వినాయక మండపాల వద్ద విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టగా కట్టెల కోలాటం భక్తులను అలరించింది. పలు ప్రాంతాలలో వినాయకుని చరిత్రను తెలియజేశారు. మధ్యాహ్నం, రాత్రి వేళల్లో మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## మృతి చెందిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేసిన శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



ప్రజా భూమి శింగనమల

శింగనమల వ్యవసాయ మార్కెట్ కమిటీలో జెట్ సోర్సింగ్ లో సెక్యూరిటీ గార్డుగా, పనిచేస్తున్న,ఎన్.నాగేశ్వరయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఆయన కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియా చెక్కును శింగనమల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు వైస్ చైర్-పర్సన్ ఎస్. శైలజ తమ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామని,తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,ఐ.టి. శాఖమంత్రివర్యులు నారా లోకేష్ కి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

### రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రెటరీ బొమ్మన శ్రీరాంరెడ్డి

ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల కేంద్రంలో నీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం స్థానిక సంస్థ ఎన్నికలపై రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రెటరీ బొమ్మన శ్రీరాంరెడ్డి నియోజకవర్గ యూత్ కన్వీనర్ దిద్దుకున్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికలపై రాచేపల్లి, మట్ల గొంది. సింగనమల పలు గ్రామాల నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నాయకుడు ఒక్కరే గెలిస్తే అది విజయం కాదని, కార్యకర్త గెలిస్తేనే పార్టీ గెలిచినట్లని.. పార్టీ గెలిస్తేనే ప్రజల గొంతు బలపడుతుందని వారు తెలిపారు. తమ పరిధిలో ఉన్న గ్రామాలలో బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లోస్థానిక సమస్యలను గుర్తించి. వాటిపై అధికారులను ప్రశ్నించాలని వారు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయులు. మట్లగొంది గ్రామ కమిటీ అధ్యక్షులు రాధారెడ్డి. మాజీ డీలర్ వీరాంజనేయులు. రాచేపల్లి మాజీ డీలర్ నరేష్, చిరంజీవి. రాజు. సిమెంట్ చెన్నారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి



## విఐపి దర్శనాలు కట్టడి చెయ్యండి

**సామాన్య భక్తులకూ అమ్మవారి దర్శనంకి ప్రాధాన్యత ఇవ్వండి**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**



దసరా మహోత్సవం సందర్భంగా సామాన్య భక్తులు ఎదుర్కొనే ఇబ్బందులు, విఐపి తాకిడి వాటి నియంత్రణ గురించి ఎమ్మెల్సీ వర్ల రామయ్య ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దానికి సంబందించిన ఓ లేఖ రాశారు. అయన వ్యక్త పరిచిన సారాంశం ఇలా వుంది. ప్రతి ఏటా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లిఖార్జునస్వామి వార్ల దసరా మహోత్సవాలు ఈ ఏడాది కూడా అక్టోబర్ 11 నుండి 20 వరకు బహు ఘనంగా జరుప ముహూర్తం నిర్ణయించిన విషయం అందరికీ విదితమే. ఈ మహోత్సవాల సందర్భంగా 1975 నుండి అమ్మవారి దసరా మహోత్సవాలనిర్వహణ గమనిస్తున్న వ్యక్తిగా ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలని ఈ లేఖ మీకు వ్రాస్తున్నాను.మొదటి రోజు నుండి మూలా నక్షత్రంతో సహా చివరి రోజు వరకు, తెప్పోత్సవంలో కూడా విఐపిల దర్శనాలపేరిట వారి తాకిడి చాలా ఎబ్బెట్టుగా ఉంటూ ఉన్నది. సామాన్య భక్తులందరూ దీనిని గర్హిస్తూఅసహ్యించుకుంటున్నారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుండి కమీషనర్ వరకు... రెవెన్యూ శాఖలో అటెండర్నుండి కలెక్టర్ వరకు... ఇరిగేషన్ శాఖలో బంట్రోతు నుండి చీఫ్ ఇంజనీర్ వరకు... ఇక... దేవాదాయధర్మాదాయ శాఖలో అంతే లేదు, మందలు మందలుగా విఐపి ల పేరిట ప్రత్యేక దర్శనాల కోసం గుడిపై దాడిచేస్తే ఇక సామాన్య భక్తుల గతేంటి? దీనిపై మీరు, గౌరవ పోలీస్ కమీషనర్ , మీ సమీక్షా సమయాలలోసీరియస్ గా చర్చించి, ఈ విఐపి ల దర్శనాల తాకిడిని కంట్రోల్ చేయడానికి సముచిత నిర్ణయం తీసుకోవడానికిఇది సరైన సమయమని అనుకుంటున్నాను. అమ్మవారికి ప్రాధాన్యత సామాన్య భక్తుడే.కావున, మీరు, గౌరవ విజయవాడ పోలీస్ కమీషనర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి విఐపి దర్శనాలకుప్రతిరోజూ ఏదో ఒక ప్రత్యేక సమయం కేటాయించి, గట్టిగా అమలుచేసి, సామాన్య భక్తులకు ఇబ్బందులులేకుండా, అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నానని అంటూ వర్ల రామయ్య తన విజ్ఞప్తి లో పేర్కొన్నారు.శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవములు

## ఉచిత కరెంట్అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత

**సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

**ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ**




వినాయక చవితి పండుగ పురస్కరించుకుని స్థానిక64వ డివిజన్ కండ్రికలో 8వ సంవత్సర శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొనగా, శ్రీలక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకులు,సభ్యులు ఎమ్మెల్యేకు మేళ తాళాలతో స్వాగతం పలికారు. సోమవారం ఉదయం 10.30నిమిషాలకు ఎమ్మెల్యే స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి, చవితి పందిరిలో వినాయక విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవములు శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 7.30 నిమిషాలకు ప్రాతఃకాలపూజ, 10గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.హిందువులు పరమ పవిత్రంగా పూజించే తొలి పూజార్హుడు ఘన నాధుని పండుగను దేశంలోనే కాకుండా ప్రపంచంలో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం తరుపున చవితి పందిళ్లకు ఉచిత కరెంట్, పర్మిషన్లు ఇచ్చామని, అన్ని మతాలను సమానంగా చూడడమే తమ అభిమతం అన్నారు.శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆర్గనైజర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో గత 8సంవత్సరాల నుండి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.స్వామివారికి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ మధ్యాహ్నం12గంటల నుండి భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.స్వామి సేవకుశ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ సభ్యులు, అనేకమంది దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకుడు కె రవికుమార్ తెలిపారు.రెండో రోజు మంగళవారం జరిగిన వేడుకలలో ఉదయం సుబ్రహ్మణ్యం స్వామి వారికి అర్చన, సాయంత్రం ఆంజనేయ స్వామి వారికి తమలపాకుల సింధూర అర్చన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తనయుడు సిద్ధార్థ ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.ఈకార్యక్రమంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేం శెట్టి నాగమణి,ఇ. హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాగర తీర మహాగణపతిని దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు**

**మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి**





మచిలీపట్నం మంగినపూడి సాగర తీరంలో కొలువుదీరిన 63 అడుగుల సప్తమృత్తిక విజయ మహాగణపతిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగరతీరం భక్తిశ్రద్ధలతో [illegible] సందడిగా మారింది.మంగినపూడి సాగర తీరానికి చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్కు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా గవర్నర్కు రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.భారీ విగ్రహాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మంగినపూడి సాగర తీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.


## ఇంద్రకీలాద్రిపై శ్రవణానందంగా 'సంప్రదాయ నాదస్వర కచేరి'

**కళావేదికపై ఘనంగా దేవస్థాన నాదస్వర బృందం మంగళవాద్య ప్రదర్శన**

**కీర్తనలను ఆలపించి భక్తులను పరవశింపజేసిన కళాకారులు**

**ఆసాంతం తిలకించి కళాకారులను ఘనంగా సత్కరించిన ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్**

**ప్రజాభూమి ప్రతినిధి,ఇంద్రకీలాద్రి,**



విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రాంగణంలోని కళావేదికపై మంగళవారం సాయంత్రం దేవస్థాన నాదస్వర బృందం నిర్వహించిన 'సంప్రదాయ నాదస్వర వాద్య కచేరి' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.రానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో, సనాతన ధర్మ సంస్కృతిని ప్రతిబింబిస్తూ దసరా నగరోత్సవ సంప్రదాయ వస్త్రధారణతో నాదస్వర కళాకారులు ఈ సంగీత విభావరిని నిర్వహించారు. సాయంత్రం 4:00 గంటల నుండి 5.30 వరకు సాగిన ఈ మంగళవాద్య ప్రదర్శన ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభను నింపింది.ఇలా మొత్తం నాద స్వర బృందం కార్యక్రమంలో పాల్గొనడం దేవస్థానం చరిత్రలో ఇదే మొదటి సారి అని సిబ్బంది పేర్కొన్నారు.నాదస్వర విద్వాంసులు శాస్త్రీయ కర్ణాటక సంగీత దిగ్గజాల ప్రసిద్ధ కీర్తనలను సుస్వరాలతో ఆలపించి భక్తజనాన్ని మంత్రముగ్ధులను చేశారు.తొలుత విఘ్నేశ్వరుని స్తుతిస్తూ ప్రదర్శనను శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

## ధర్మవరం సర్కారు విద్యలో కొత్త ఒరవడి

**విద్యార్థులకు అదనపు తరగతుల నిర్వహణ**

**30 కేంద్రాల్లో 843 మందికి ఉచిత బోధన.. 40 ఉన్నత పాఠశాలల్లో 'విద్యా వాహిని'**

**మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో విస్తృత కార్యక్రమాలు**

**సంస్కృతి సేవా సంస్థ ద్వారా చదువుల నుంచి ఉద్యోగాల కల్పన వరకు నిరంతర కృషి**

**ప్రజా భూమి ప్రతినిధి ధర్మవరం**

రాష్ట్రంలో వెనుకబడిన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ప్రభుత్వ విద్యారంగంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యుడు శ్రీ సత్యకుమార్ యాదవ్ సరికొత్త సంప్రదాయంగా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అదనపు బోధన, ఉచిత సైకిళ్లు, పరీక్ష ఫీజు చెల్లింపు, మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి వసతి కల్పించడంతోపాటు యువతకు సివిల్స్ ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు అందేలా చేయడంలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. తన కుమార్తె పేరుతో నెలకొల్పిన సంస్కృతి సేవా సమితి ద్వారా 15 ఏళ్ల నుంచి విద్యార్థులు, యువతకు అండగా నిలుస్తున్నారు మంత్రి.. తాజాగా 'విద్యా వికాసం', 'విద్యా వాహిని' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సహకారంతో 5 మండలాల్లో 30 ఉచిత బోధనా కేంద్రాల్లో మొత్తం 843 మంది విద్యార్థులకు అదనపు బోధన అందుతోంది. మరో 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'విద్యా వాహిని' అమలవుతోంది.పాఠశాలల తర్వాత విద్యార్థులకు అదనపు బోధన అందిస్తూ, ఏ అంశాల్లో వెనకబడి ఉన్నారో గుర్తించి ప్రత్యేక సహాయం చేస్తున్నారు. ప్రాథమిక విద్యలో పట్టు పెంచడంతోపాటు చదువులో సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారు. ధర్మవరం పట్టణం, ధర్మవరం గ్రామీణం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో 30 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 30 కేంద్రాలకు 30 మంది స్థానిక బోధకులను ఎంపిక చేశారు. జులైలో ఏర్పాట్లు పూర్తి చేసి ఆగస్టు 10 నుంచి కేంద్రాల్లో బోధన ప్రారంభించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంచేలా శిక్షణ ఇస్తున్నారు. వారి ప్రతిభ, ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు ఉన్నత చదువులు, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించనున్నారు.'విద్యా వాహిని' ద్వారా 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల చదువు, వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల హాజరు, చదువులో పురోగతిని పరిశీలిస్తూ అవసరమైన సహాయం అందించనున్నారు.సంస్కృతి సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న సుమారు 2 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఇందుకోసం సుమారు రూ.98 లక్షలు ఖర్చు చేశారు. 41 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 2,087 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.2,60,875 చెల్లించారు. దీంతో పేద విద్యార్థులపై పరీక్ష ఫీజు భారం లేకుండా చేశారు.ధర్మవరంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యం కోసం రూ.35 లక్షలతో మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాలలు, వసతిగృహాల్లో శుద్ధి నీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోతుకుంట బీసీ కాలనీలో గంటకు 2,500 లీటర్లు, కేతిరెడ్డి కాలనీలో గంటకు 1,000 లీటర్ల సామర్థ్యంతో నీటి కేంద్రాలను రూ.20 లక్షలతో ఏర్పాటు చేశారు. మరో ఐదు నీటి యంత్రాలకు రూ.15 లక్షలు వెచ్చించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతిభావంతులైన సుమారు 25 మందిని ఎంపిక చేసి రెండేళ్ల సివిల్స్ శిక్షణ అందిస్తున్నారు. ఉచిత శిక్షణ, ఇతర ఖర్చులు కలిపి రెండేళ్లకు సుమారు కోటి రూపాయలు వ్యయం చేయనున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాల ద్వారా వేలాది మంది యువత ఉద్యోగాలు పొందారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నారు. ఎంపిక చేసిన 35 మందికి బ్యాంకు పరీక్షలకు కూడా ఉచిత శిక్షణతో పాటు, వసతి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది

**– ఐదేళ్లు ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టు భర్తీ చేయని వైసీపీకి ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ పుట్టిందా?**

**– 160 ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక తప్పుడు కథనాలతో అడ్డుకునే కుట్ర**

**– అభ్యర్థులు కోరిన విధానాన్నే అమలు చేస్తే అక్రమమా?**

**– కనీసం డైరెక్టర్ ఎవరో తెలుసుకోకుండా కథనం రాస్తారా? ఇదేనా 'సాక్షి' జర్నలిజం?**

**– ఉద్యోగాలు ఇవ్వడం మా విధానం.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**ప్రజా భూమి ప్రతినిధి,అమరావతి,**



నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక, వారి అవకాశాలపై కూడా విషం చిమ్మే స్థాయికి వైసీపీ, దాని కరపత్రం 'సాక్షి' దిగజారాయని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన వారు, కూటమి ప్రభుత్వం 160 పోస్టుల భర్తీకి ముందుకొస్తే ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగం ఇవ్వరు... ఇచ్చేవారిని ఇవ్వనివ్వరు... నియామకాలు చేపడితే అనుమానాలు సృష్టిస్తారు... ఇదే వైసీపీ, సాక్షి మార్కు నిరుద్యోగ వ్యతిరేక రాజకీయం అని మంత్రి వ్యాఖ్యానించారు.గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ప్రస్తుతం సుమారు 300 పోస్టులు ఖాళీగా ఉంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలోనే 160 వెటర్నరీ డాక్టర్ పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన రాలేదు. ఇప్పుడు మేం ఉద్యోగాలు ఇస్తుంటే 'మరో రిక్రూట్మెంట్పై అనుమానాలు' అంటూ విషపు రాతలు రాస్తున్నారు. మీ బాధ ఉద్యోగాలు రావడం గురించా? లేక ఆ ఉద్యోగాలు కూటమి ప్రభుత్వంలో వస్తున్నాయన్నదా? నిరుద్యోగులకు వైసీపీ, సాక్షి సమాధానం చెప్పాలి అని మంత్రి ప్రశ్నించారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి వెటర్నరీ డాక్టర్ల నియామకాలను పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ద్వారానే నిర్వహిస్తున్న విషయాన్ని 'సాక్షి' ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టిందని మంత్రి తెలిపారు. 28.10.2016న జారీ చేసిన +.ా.వీం.చీశీ.52 ప్రకారం మొత్తం 100 మార్కులతో మెరిట్ నిర్ణయించే స్పష్టమైన విధానం ఉందన్నారు. దీూాఏ మార్కులకు 60 మార్కులు, వీూాఏ అర్హతకు 10 మార్కులు, ప్రభుత్వ/కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు లేదా స్థానిక సంస్థల్లో కాంట్రాక్ట్ సేవకు 10 మార్కులు, గ్రాడ్యుయేషన్ పూర్తయినప్పటి నుంచి సీనియారిటీకి సంవత్సరానికి నాలుగు మార్కుల చొప్పున గరిష్ఠంగా 20 మార్కులు కేటాయించే విధానం అమల్లో ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ల నియామకాలు కూడా ఇదే తరహా వెయిటేజీ విధానంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు.జాబ్ క్యాలెండర్లో భాగంగా ఈ పోస్టులను ూూూజ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించిందని మంత్రి వివరించారు. అయితే గత ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా పరీక్షా విధానం తీసుకొస్తే ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు నష్టపోతారని వెటర్నరీ నిరుద్యోగుల సంఘమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. కనీసం ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారని తెలిపారు. నిరుద్యోగుల విజ్ఞప్తిని వినడం తప్పా? ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయడం నేరమా? వారు కోరిన విధానాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే అందులో కూడా కుట్ర కనిపిస్తోందంటే 'సాక్షి' కళ్లకు రాజకీయ కళ్లద్దాలు ఎంత బలంగా అతుక్కుపోయాయో అర్థమవుతోంది అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఇది అత్యంత సాంకేతిక రంగం కావడం, వైద్య ఆరోగ్య శాఖలోనూ వెయిటేజీ విధానం అమలులో ఉండటం, అభ్యర్థుల విజ్ఞప్తిలో న్యాయం ఉండటంతో ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి +.ా.వీం.చీశీ.52 ప్రకారం పరీక్ష లేకుండా మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామకాలు నిర్వహించాలని ూూూజను కోరిందని మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుత పని ఒత్తిడి, పరీక్ష లేకుండా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టేందుకు అవసరమైన సమయం లేకపోవడంతో ఈ ప్రక్రియను నిర్వహించలేమని ూూూజ తెలియజేసిందన్నారు. అందుకే +.ా.వీం.చీశీ.22 ద్వారా ఈ ఒక్కసారికి మాత్రమే పాత విధానంలో పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఇక్కడ దాచింది ఏముంది? రహస్యం ఏముంది? ప్రభుత్వం జారీ చేసిన జీవోలోనే 'ఈ ఒక్కసారికి మాత్రమే' అని స్పష్టంగా ఉంది. భవిష్యత్ నియామకాలను ూూూజ ద్వారా పరీక్షా విధానంలో నిర్వహిస్తామని కూడా స్పష్టంగా పేర్కొన్నాం. అయినా అనుమానాలంటూ పొగ సృష్టించి అందులో రాజకీయ చలి కాచుకోవడం సాక్షికే చెల్లింది అని మంత్రి ఎద్దేవా చేశారు.'సాక్షి' కథనంలో ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ డైరెక్టర్గా దామోదర్ నాయుడు ఉన్నట్లు పేర్కొనడాన్ని మంత్రి తప్పుబట్టారు. ప్రస్తుతం ఆయన డైరెక్టర్గా లేరని, ఒక మహిళా అధికారి ఇన్చార్జి డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఒక శాఖకు ప్రస్తుతం డైరెక్టర్ ఎవరో తెలుసుకోవడానికి కూడా కనీస ప్రయత్నం చేయకుండా కథనం రాసి, ప్రభుత్వంపై బురద చల్లితే దాన్ని జర్నలిజం అంటారా? హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద. వాస్తవాలు సున్నా.. విషప్రచారం వంద. ఇదే ఇప్పుడు సాక్షి పరిస్థితి అని అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఎనిమిదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు చివరిసారిగా పాత విధానంలో అవకాశం కల్పిస్తున్నాం. తర్వాత నుంచి ూూూజ పరీక్షా విధానమే ఉంటుందని ముందుగానే స్పష్టం చేస్తున్నాం. ఇందులో అక్రమం ఎక్కడుంది? అనుమానం ఎక్కడుంది? ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువకుడి చేతిలో అపాయింట్మెంట్ ఆర్డర్ చూడాలని మేం కోరుకుంటున్నాం. ఆ అపాయింట్మెంట్ ఆర్డర్ ఆపి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ కోరుకుంటోంది. ఇదే మాకూ వాళ్లకూ ఉన్న తేడా అని మంత్రి అన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే తన అనుకూల మీడియాతో అనుమానాలు సృష్టించి నియామక ప్రక్రియను వివాదాస్పదం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. యువత భవిష్యత్తుపై రాజకీయ విషం చిమ్మడం మానుకోండి. మీ రాజకీయ కక్షలకు నిరుద్యోగులను బలి చేయొద్దు. వాస్తవాలను వక్రీకరించి ఎన్ని కథనాలు రాసినా నిజాన్ని దాచలేరు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం అవకాశాలు కల్పిస్తుంది. వైసీపీ--సాక్షి ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువతకు న్యాయం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## వైసీపీ నేత భూ ఆక్రమణపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**వైసీపీ వర్గీయుల దౌర్జన్యం.. తాగునీటి పైపులైన్ ధ్వంసం చేసి దాడి**

**వైసీపీ హయాంలో రూపాయి రిజిస్ట్రేషన్ పేరిట నివాస స్థలం కబ్జా.. చర్యలు తీసుకోవాలంటూ వినతి**

**టీడీపీ కార్యకర్తపై వైసీపీ నేతల కక్షసాధింపు.. కోర్టు తీర్పును ధిక్కరిస్తూ భూ దౌర్జన్యాలు**

**కౌలుదారుడి కుట్ర.. వారసత్వ భూమిని దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం**

**అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**

**శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జి**

**ప్రజా భూమి ప్రతినిధి,అమరావతి,**



మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం చినారికట్ల గ్రామానికి చెందిన చిరుగూరి బాలయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 485/3జలో తమ తాతగారికి ప్రభుత్వం కేటాయించిన 0.60 సెంట్ల అసైన్మెంట్ భూమి ఉంది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో, 2019 అక్టోబర్ 2న అప్పటి అధికార పార్టీకి చెందిన గోదా వెలుగొండారెడ్డి అనే వ్యక్తి సదరు భూమిని అక్రమంగా ఆక్రమించి తన పేరిట ఆన్లైన్ చేయించుకున్నాడు. ఈ అక్రమంపై ప్రశ్నించగా మొదట డబ్బులిచ్చి రాజీ చేసుకుంటానని నమ్మబలికాడు. తమకు డబ్బులు వద్దని పూర్వీకుల భూమే కావాలని నిలదీయగా.. "భూమి ఇచ్చేది లేదు, ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ బెదిరింపులకు దిగాడు. ఈ విషయమై అప్పట్లోనే వీఆర్వో, తహసీల్దార్, ఆర్డీవోలకు ఆధారాలతో సహా విన్నవించినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.పల్నాడు జిల్లా గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కాకా సుబ్బారావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తాగునీటి సమస్య ఉండటంతో వేముల రమేష్, కూరపాటి లాలయ్య, తాను ముగ్గురూ కలిసి తలా రూ.2,000 చొప్పున మొత్తం రూ.6,000 వెచ్చించి 'బంగారయ్య గడ్డ' బోరు నుంచి తమ ఇళ్ల వరకు పైపులైన్లు వేసుకున్నాం. అదే బజారుకు చెందిన వేముల కృష్ణయ్య, ముండ్రా రామారావు పాత పైపులను పీకివేసి కొత్తగా పెద్ద పైపులైన్లు వేశారు. అయితే ముగ్గురిలో రమేష్, లాలయ్య ఇళ్లకు నీరు వదిలి.. రాజకీయ కక్షతో తన ఇంటికి మాత్రం నీరు రాకుండా ఉద్దేశపూర్వకంగా నిలిపివేశారు. ఇంటి ముందు నిలిచిపోయిన పైపులైన్ను తవ్వి పరిశీలిస్తుండగా వేముల చలపతి వచ్చి తనను కిందకు నెట్టివేసి, తీవ్ర అసభ్య పదజాలంతో దూషించాడు. ఈ అన్యాయాన్ని పలుచూరి నాగేశ్వరరావు ఇంటి ముందు బజారులో నలుగురితో చెప్పుకుంటుండగా, వేముల శ్రీనివాసరావు వచ్చి తన మెడపై బలంగా కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. ఈ విషయం బజారులో ఎవరికైనా చెబితే ప్రాణాలు తీస్తానని బెదిరింపులకు దిగాడు. మహిళలను కూడా ఉసిగొల్పి దూషించారు. తాను టీడీపీ సానుభూతిపరుడినన్న కారణంతోనే వైఎస్సార్సీపీ వర్గానికి చెందిన వారు తనపై ఇలాంటి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరు గ్రామానికి చెందిన గడ్డం షేక్ ఖాజా షఫీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి 1982వ సంవత్సరంలో తమ గ్రామంలో నివాస స్థలాన్ని కొనుగోలు చేశారు. అక్కడ కొంతకాలం నివాసమున్న అనంతరం తమ కుటుంబం రాయచోటికి మారింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో "రూపాయి రిజిస్ట్రేషన్" పథకం పేరిట తమకు ఎలాంటి సమాచారం లేకుండా, సంబంధం లేని షేక్ హుస్సేన్ పేరిట స్థానిక పార్టీ వ్యక్తులు దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేయించారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.అనంతపురం జిల్లా పామిడి మండలం కత్రిమల గ్రామానికి చెందిన చిన్న ఇస్మాయిల్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబానికి సొంత భూమి ఉంది. గత ప్రభుత్వ హయాం నుంచి తమ భూమిని వివాదాల్లోకి నెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అన్ని రెవెన్యూ రికార్డులు, ఆధారాలు ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ నాయకులు, మరికొందరు వ్యక్తులు కుమ్మక్కై బలవంతపు సెటిల్మెంట్లు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడ్డారు. ఈ భూ వివాదంపై కోర్టులో కేసులు నడిచాయని, కొలతలు సహా అన్ని అంశాల్లో కోర్టు తమకే అనుకూలంగా ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో అడ్డంకులు సృష్టిస్తూ భూమిని స్వాధీనం చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఐదేళ్లుగా సొంత ఇంటికి కూడా దూరమై తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు పడుతున్నాం. తాము టీడీపీ కార్యకర్తలం కావడంతోనే గతంలో తీవ్ర వివక్షకు గురయ్యాము. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు గ్రామానికి చెందిన భీమాల సత్యరాజు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం. 493 లో 2.50 ఎకరాల భూమిని 1954–55 ప్రాంతంలో ప్రభుత్వం తమ తాత భీమాల కాటయ్యకు అసైన్ చేసింది. అప్పటి నుంచి వారసత్వంగా సాగు చేసుకుంటున్నాం. తండ్రి భీమాల భూషణం వృద్ధాప్యంలో ఉండటంతో 2022కి ముందు ఆ భూమిని స్థానికుడైన బొద్దు ప్రకాశం అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. అయితే కౌలుదారుడైన బొద్దు ప్రకాశం తమకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కుట్రపూరితంగా ఆ భూమిని తన కుమారుడు (నాగరాజు), కుమార్తెల పేరిట దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేయించి, ఆన్లైన్ పాస్ పుస్తకాలు పొందాడు. దీనిపై ప్రశ్నిస్తే "మా దగ్గర డాక్యుమెంట్లు ఉన్నాయి, మీ దగ్గర ఆధారాలు ఉంటే తెచ్చుకోండి" అంటూ దౌర్జన్యానికి దిగారు. గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో పూరిల్లు కాలిపోయి చేతిలోని కాగితాలు దగ్ధమైనప్పటికీ, తహసీల్దార్ కార్యాలయ రికార్డుల్లో తాత భీమాల కాటయ్య పేరిటే భూమి నమోదై ఉంది. ఆ రికార్డులు బయటకు తీయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం కొర్రగుంటపాలెం గ్రామానికి చెందిన దూసనపూడి పాల్ ప్రశాంత్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం. 133/1, 2 లలో సుమారు 2.70 ఎకరాల వారసత్వ భూమి ఉంది (రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 4117/2024). ఈ భూమిని తాము స్వయంగా సాగు చేసుకుంటున్నాం. సర్వే నెంబర్లు 111, 112, 129 ల మీదుగా వెళ్లే పంట కాలువ, దాని గట్టును తరతరాలుగా రైతులు పొలాలకు వెళ్లే మార్గంగా ఉపయోగిస్తున్నారు. అయితే, స్థానికులైన పులి సాయి సత్య వరప్రసాద్, బండారు వెంకట నాంచారయ్య, బండి సత్యనారాయణ, బత్తుల భాను కిషోర్, అతని తండ్రి నాగరాజులు కుమ్మక్కై కాలువను, గట్టును తవ్వేశారు. బండి సత్యనారాయణ అనే వ్యక్తి ఏకంగా ముళ్ళ కంచె వేసి రాకపోకలను పూర్తిగా అడ్డుకోవడమే కాకుండా, పొలాలకు సాగునీరు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన గుర్రం నాగేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తనకు నగరంలో 197 గజాల నివాస స్థలం ఉంది. సదరు స్థలాన్ని తన పెద్ద కుమారుడైన వెంకట దుర్గారావు అక్రమంగా కబ్జా చేశాడు. సొంత తండ్రి అని కూడా చూడకుండా తనను ఆ స్థలంలోకి రానివ్వకుండా అడ్డుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఈ విషయంపై పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. ఏలూరు జిల్లా కలిదిండి మండలం ఆరు తెగలపాడు గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 76/4 లోని మొత్తం 39 సెంట్లలో తన తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన 7 సెంట్ల నివాస స్థలం ఉంది. సదరు 7 సెంట్ల స్థలాన్ని మేనమామ కుమారుడైన తోకల జంగం (ధర్మ బసవయ్య) అక్రమంగా ఆక్రమించుకున్నాడు. స్థలానికి రక్షణగా ఉన్న సరిహద్దు రాళ్లను రాత్రికి రాత్రే తొలగించి దౌర్జన్యంగా కబ్జా చేశాడు. ఈ విషయమై కలిదిండి తహసీల్దార్, మండల సర్వేయర్లను పలుమార్లు కలిసి విన్నవించగా.. సమస్యను పరిష్కరిస్తామని చెబుతూ కేవలం కాలయాపన చేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.గుంటూరుకు చెందిన పాతూరి మేరీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పరిధిలోని సర్వే నెంబర్ 962/2 లో 1984 డిసెంబర్ 31న తన భర్త కాకి విజయభాస్కర్ 4 ఎకరాల 74 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. సదరు భూమికి ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు కాలేదు. కాగా, కుటుంబ పెద్ద అయిన తన భర్త విజయభాస్కర్ 2012లో మరణించారు. భర్త మరణానంతరం వితంతువైన తన కుటుంబ పోషణ భారమై, తమకున్న ఏకైక ఆధారమైన ఆ భూమికి హక్కు పత్రాలు (పాసుపుస్తకాలు) లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తమయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం వీరంకి గ్రామానికి చెందిన వీరంకి బసవ శంకరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు సొంత వ్యవసాయ భూమి ఉంది. గత ప్రభుత్వంలో రీ–సర్వే నిర్వహించిన సమయంలో తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే భూమిని పమిడిముక్కల కాకుండా పాలూరు పరిధిలోకి చేర్చి ఎల్పీ నంబర్ కేటాయించారు. ఈ తప్పిదంపై అప్పట్లో కలెక్టర్, సంబంధిత శాఖ మంత్రులు, పార్టీ కార్యాలయాల చుట్టూ తిరగడంతో కొంతవరకు రికార్డులను సరిచేశారు. అయితే, ఇంకా 10 సెంట్ల భూమి సరిచేయకుండా పెండింగ్లోనే ఉంచారు. భూమికి సంబంధించిన స్పష్టమైన దస్తావేజులు, ఆధారాలు తన వద్ద ఉన్నప్పటికీ.. సదరు భూమి తమదంటూ ఇతరులు తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు ఫిర్యాదు చేయడంతో అధికారులు తనకు నోటీసులు జారీ చేశారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి



బుధవారం 16 సెప్టెంబరు 2026

వినాయక నిమజ్జనానికి సంబంధించి

# జిల్లా ఎస్పీ , అధికారులతో జూమ్‌లో కాన్ఫరెన్స్.

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ.

**ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.**
ఏలూరు, జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన సమయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి కలెక్టరేట్ నుండి మంగళవారం సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో ఇంచార్జ్ కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ గౌడ మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాల సమయంలో ముఖ్యంగా నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. డివిజినల్ స్థాయి రెవిన్యూ అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీఓ లతో సమీక్షించి గ్రామ స్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేసి, వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో నీటి ప్రమాదాలు, బాణాసంచా, విద్యుద్ఘాతం, వంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనాలు జరిగే పెద్ద ఘాట్ల వద్ద నీటిలోకి యువతను అనుమతించకుండా క్రేన్ల ద్వారా నిమజ్జన కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ల వద్ద తప్పనిసరిగా బారికేడ్లు, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఎంపిడిఓ లు తమ పరిధిలో నిమజ్జనాలు చేసే ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించాలని, పర్యవేక్షణలోపం కారణంగా ఎక్కడైనా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగేతే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.



అనుమతి లేకుండా బాణాసంచా అనధికార నిల్వలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఒకేరోజు ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు జరగకుండా చూడాలన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.
ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఘాట్ల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. బారికేడ్లు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని, భారీ విగ్రహాలు నిమజ్జన సమయంలో క్రేన్లు ఉపయోగించేలా చూడాలన్నారు. ఘాట్ల వద్ద లైటింగ్ ఏర్పాట్లతోపాటు నిమజ్జన ప్రదేశంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. గతంలో బాణాసంచా అమ్మకాల నిమిత్తం తాత్కాలిక లైసెన్స్ లు పొందిన వారి ఇళ్లను తనిఖీ చేసి, బాణాసంచా నిల్వ ఉంటె, వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. నిమజ్జన సమయంలో పెద్దఎత్తున డి.జె. శబ్దాలు లేకుండా చూడాలన్నారు. నిమజ్జన ప్రదేశంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండేలా మండల జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలు పరిశీలించాలన్నారు. ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకేచోట నిమజ్జనం చేసేందుకు ప్రయత్నిస్తే రద్దీ పెరిగి ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున, నిమజ్జనానికి వివిధ ప్రాంతాలను గుర్తించి, నిమజ్జనం చేసేలా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, డిఎస్పీ లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో సామాన్యుడిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలపై ఆరా..

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**
ప్రజలకు రెవిన్యూ శాఖ సేవలు ఏ విధంగా అందుతున్నాయనే విషయంగా స్వీయ పరిశీలన చేయడానికి పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు సామాన్యుడిలా వస్త్రధారణతో బుట్టాయగూడెం తహసిల్దార్ కార్యాలయంలో హల్ చల్ చేశారు. తహసిల్దార్ కార్యాలయానికి మంగళవారం ఉదయం సామాన్యుడిలా మోటార్ సైకిల్ పై ఎమ్మెల్యే బాలరాజు చేరుకున్నారు. అధికారులు ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నారు.. రెవెన్యూ కార్యాలయాల్లో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సామాన్యుడి అవతారంలో బుట్టాయగూడెం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా సాధారణ వ్యక్తిలా కార్యాలయంలోకి వెళ్లిన ఎమ్మెల్యే.. అక్కడికి వచ్చిన ప్రజలతో కలిసి కార్యాలయంలో సుమారు ఒక గంట పాటు తిరుగుతూ, ప్రజలకు రెవెన్యూ సేవలు అందుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు అందాల్సిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, భూములకు సంబంధించిన రెవెన్యూ సేవలు, ఇతర ప్రభుత్వ సేవలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ప్రజలతో వ్యవహరిస్తున్న తీరును కూడా దగ్గరుండి గమనించారు.సాధారణ ప్రజల మాదిరిగా కార్యాలయంలో కొంతసేపు వేచి



ఉండటంతో పాటు.. తమ పనుల కోసం వచ్చిన ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవంగా స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే స్వయంగా సామాన్యుడి మాదిరిగా కార్యాలయాన్ని సందర్శించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కూటమి నాయకులు.



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
మండల కేంద్రమైన వేలేరు పాడు, రుద్రంకోట గ్రామానికి చెందిన ఇరువురికి మంగళవారం కూటమి నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో అందజేశారు. రుద్రమకోట గ్రామానికి చెందిన మొండెం రాములు, వేలేరుపాడు కు చెందిన వేల్పూరి జయరాజు కుటుంబాలకు ఈ చెక్కులను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్ ల చేతులు మీదుగా బాధితులకు చెక్కులు అందజేయడం జరిగింది. చెక్కులను అందుకున్న బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఊరురా కొలువుదీరిన గణనాథులు

-నిత్య పూజలు చేయడంలో నిమగ్నమైన భక్తులు.



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులను వేద పండితులు శాస్త్ర యుక్తంగా ఏర్పాటు చేశారు. అనంతరం భక్తజనుల సందోహం మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు అయిన వెంటనే భక్తులు విరివిగా తీసుకొచ్చిన పండ్లు, ఫలాలు, నైవేద్యాలు స్వామివార్లకు సమర్పించారు. ఈ విధంగా మండల కేంద్రమైన వేలేరు పాడు, జగన్నాధపురం, రుద్రంకోట, ఎర్రబోరు,శివకాశి పురం, పుచిరాల కాలనీ, బుర్రతోగు, భూదేవి పేట, మేడేపల్లి, మల్లారం తదితర గ్రామాలలో కొలువుదీరిన గణనాధులకు భక్తజనులు నిత్య పూజలు చేసుకుంటున్నారు.

# బాణసంచా దుకాణంలో పోలీసుల తనిఖీ



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బాణసంచా విక్రయాల నేపథ్యంలో రావులపాలెం పోలీసులు అప్రమత్తమయ్యారు. మంగళవారం రావులపాడు జాతీయ రహదారి సమీపంలోని శ్రీ లక్ష్మీ గణపతి బాణసంచా దుకాణాన్ని రావులపాలెం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. రమేష్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాణసంచా దుకాణం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ నిర్వాహకులతో మాట్లాడారు. బాణసంచా నిల్వ, విక్రయాల సమయంలో తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించకుండా దుకాణాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ పి. అమ్మిరాజు పాల్గొన్నారు.

రూ.104.58 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి..

# గ్రామాల రూపురేఖలు మారుస్తున్న మంత్రి నిమ్మల కృషి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**
యలమంచిలి మండలంలోని యలమంచిలి, ఊటాడ గ్రామాల్లో రూ. 104.58 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం కూటమి నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మంజూరు చేసిన నిధులతో ఈ పనులు పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.యలమంచిలి గ్రామంలో రూ.39.58 లక్షలతో ఎనిమిది సీసీ రహదారులు నిర్మించగా, ఊటాడ గ్రామంలో రూ.65 లక్షలతో నాలుగు సీసీ డ్రైన్లు, ఒక గ్రావెల్ రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి నిమ్మల గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తూ గ్రామాల రూపురేఖలు మార్చుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తికావడంతో గ్రామాల్లో రాకపోకలు సులభతరమవడంతో పాటు పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల సమగ్రాభివృద్ధికి అందరూ సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

## అమలాపురంలో కూటమి నాయకుల సమన్వయ సమావేశంలో పాల్గొన్న జనసేన కొత్తపేట ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని అమలాపురంలో సోమవారం కూటమి నాయకుల సమన్వయ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, అమలాపురం పార్లమెంట్ సభ్యుడు గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, అమలాపురం పార్లమెంటరీ జనసేన ఎన్నికల నిర్వహణ కమిటీ కో-ఆర్డినేటర్, బీజేపీ నాయకుడు అయ్యాజీ వేమతో, అమలాపురం పార్లమెంటరీ



ఎన్నికల నిర్వహణ కమిటీ కోఆర్డినేషన్ టీమ్ ప్రధాన సభ్యుడు, జనసేన కొత్తపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేసి అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించే దిశగా కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సమర్థవంతమైన ఎన్నికల వ్యూహాన్ని అమలు చేయాలని, ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేసి కూటమి విజయాన్ని సునాయాసం చేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

## ఏలూరులో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**
ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్‌లో ఇరిగేషన్ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా ఇంజనీర్స్ డే నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య నిజాయితీ, నిబద్ధత, సేవాభావం నేటి యువ ఇంజనీర్లకు ఆదర్శమని కొనియాడారు.ఆయన అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సుమారు 20 మంది ఇంజనీర్లు,ఎన్జీఓ నాయకులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు.అనంతరం ఏఈఈ దేవర రాజశేఖరరావు రచించి, పాడిన ఇంజనీర్స్ డే గీతాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్ చీఫ్ ఆర్. సతీశ్ కుమార్, డీఎస్ఈలు కె. రాజు, పి. ధనుంజయ్, క్వాలిటీ డీఈఈ దేవరకొండ వెంకటేశ్వర్లు, ఏపీ ఎన్జీఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.ఎస్. హరనాథ్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ముసాయిదా జాబితా ప్రదర్శన.

అభ్యంతరాలు ఉంటే తెలపండి ఎంపీడీవో రాంబాబు.



**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా, కాజులూరు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ, జడ్పిటిసిలు పోలింగ్ స్టేషన్ వారీగా సెప్టెంబరు 14 వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా రూపకల్పన చేయడంతో మంగళవారం పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించుట జరిగిందని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.వీటిపై అభ్యంతరములు ఉంటే అభ్యంతరాలు స్వీకరించడంతో పాటు చర్చించడానికి గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ16వ తేదీన మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో పేర్కొన్నారు . అనంతరం సెప్టెంబరు 18 వ తేదీన పోలింగ్ కేంద్రాలు జాబితాకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆమోదించడం జరుగుతుందని, ఎంపీటీసీ జెడ్పిటిసిలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ఈనెల 19వ తేదీన ప్రచురించడం జరుగుతుందని ఎంపీడీవో రాంబాబు తెలియజేసియున్నారు.

# వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా కృష్ణంరాజు

## పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటం ఫలితమే.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జనిపిరెడ్డి కృష్ణంరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ ఆధారిత సాంకేతిక వేదికల ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలు, కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల తరఫున బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు జిల్లా సోషల్ మీడియా వింగ్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించడంలో విశేష కృషి చేసి, ఎల్లప్పుడూ అండగా నిలిచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిర్ల



జగ్గిరెడ్డికి కృష్ణంరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణంరాజు నియామకం పట్ల వైఎస్సార్‌సీపీ జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, సానుభూతి పరులు అభినందనలు తెలిపారు.

ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులుగా

## టి. సుధాకర్ చిట్టిపాటి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా టి. సుధాకర్ కార్యదర్శిగా చిట్టి పార్టీ వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టి. సుధాకర్ తెలిపారు. స్థానిక రామ నరసయ్య భవన్లో మంగళవారం సుధాకర్ విలేకరులతో మాట్లాడుతూ అనంతపురంలో రెండు రోజులు పాటు జరిగిన అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర 9వ మహాసభలో ఎన్నిక జరిగినట్లు చెప్పారు. అదే క్రమంలో మహాసభ కొన్ని తీర్మానాలు చేసిందని, వాటిలో ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు లేవని కరువు పరిస్థితి తీవ్రంగా ఏర్పడిందని రైతాంగాన్ని ప్రజల్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎటువంటి చొరవ చూపడం లేదని దీనిపై రాష్ట్రవ్యాప్తంగా కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. దీర్ఘకాలిక కరువు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 23 వ తారీఖు లలో రాష్ట్రవ్యాప్తంగా మండల డివిజన్ కేంద్రాలలో ఆందోళన చేయాలని మహాసభ పిలుపునిచ్చిందని అన్నారు పొగాకు ప్రత్తి మొక్కజొన్న తదితర పంటల కిట్టుబాటు ధర కల్పించేందుకు కేంద్రం 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు పాత ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి 200 రోజులు పని కల్పించాలని కోరారు. కరువు దృష్ట్యా రైతాంగ రుణాలన్నీ రద్దు చేయాలని ఎరువులు పురు గు మందులు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి పరిసర ప్రాంతాలలో భూగర్భ బొగ్గుని రసాయనక చర్యల ద్వారా లిక్విడ్ గా తీయాలనే చర్యలు చాలా దేశాల్లో నిషేధించారని, భూగర్భ జలాలు కలుషితం పర్యావరణ విపత్తు పంటల వినాశనం అవుతాయని ఈ ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కారం రాఘవ పాల్గొన్నారు.

## నీటి కుంటలు ఇంకుడు కుంటల ద్వారా నీటిని ఆధా చేయండి




ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

చాట్రాయి మండలంలోని రైతులందరూ ఈ పంట నమోదును కచ్చితంగా చేయించుకోవాలి రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇంచార్జ్ని సంప్రదించి పంటల వారీగా ఆధార్ నెంబర్ తో ఈనెల సెప్టెంబర్ 20 తారీకు లోపు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ అన్నారు. మంగళవారం చిత్త పూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూఎల్నీనో ప్రభావం దృష్టిలో పెట్టుకొని రైతులు నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి. నీటి కుంటలు,ఇంకుడు గుంతలు , ఫామ్ పాండ్స్ ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప చేసుకొనిన యెడల నీరు ఆదా అవడమే కాకుండా బోర్ల వద్ద నీటి శాతం పెరుగుతుందఅఱ అన్నారు.. భూమిలో సేంద్రీయ కర్బన పదార్థం ఎక్కువ ఉన్నట్లయితే తేమశాతం ఆవిరి అవ్వకుండా కాపాడుతుందనీ ప్రకృతి వ్యవసాయం పద్ధతులు అయిన జీవామృతం, కోడిగుడ్డు నిమ్మ ద్రావణం, చేప బెల్లశీ ద్రావణం, పంచ కావ్య వంటి కషాయాలు మొక్కలను నీటి ఎద్దడి నుండి కాపాడి మొక్కలను కాపాడుతుందనీ అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్బారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## యనమందలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

వినాయక చవితి సందర్భంగా నూజివీడు మండలం యనమందల గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక మండపంలో గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యనమందల, సుంకోలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మండపం వద్ద భక్తులతో సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ పెద్దలు, సభ్యులు వినాయక చవితి వేడుకలకు హాజరైన భక్తులకు, యనమందల, సుంకోలు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని, గ్రామ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.శ్రీ వరసిద్ధి వినాయకుని కృపాకటాక్షాలతో గ్రామాల్లో శాంతి, సుభిక్షం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఐకమత్యంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు, యనమందల, సుంకోలు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద భక్తులు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గణనాథుని ఆశీస్సులు పొందుతున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిమయ వాతావరణంలో కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యనమందల మరియు సుంకోలు గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వినాయకుని సంబరాలు

### భక్తి శ్రద్ధలతో ఘననాదునికి పూజలు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తనయుడు నితిన్ సాయి కన్స్ట్రక్షన్ అధినేత నితిన్ కృష్ణ నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర మంత్రి వర్యుల క్యాంపు కార్యాలయంలో నెలకొల్పిన వినాయకు ఓనికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ అపార్ట్మెంట్, గాంధీనగర్,ఎంప్లై కాలనీ, ఎమ్, ఆర్, అప్పారావు కాలనీ, ఏ,కె,కార్ వాష్,పట్టణంలో పలువార్డు లు తుక్కులూరు, రామన్న గూడెం రావిచర్ల పలుగ్రామాల్లో పర్యటించి విగ్నేశ్వరునికి ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం నితిన్ కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయంతం కావాలని ప్రార్థించారు. ప్రజలకు, రైతాంగానికి, యువతకు అన్ని విధాలుగా మేలు జరగాలని ఆ గణనాథుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టివినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకుకృషిచెయ్యాలని అన్నారు. వినాయక నవరాత్రులను ప్రజలు అంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపు కోవాలని ఆయన కోరారు. శ్రీగణనాథుని కృపాకటాక్షాలతో ప్రజలు జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి, సుభిక్షతతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై, వాసు, అది,బి, మాధవరావు, రమణ, అనిల్, జగదీష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన నిమజ్జనాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలో వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో వేద పాఠశాల, ఆర్యవైశ్య కల్యాణ మండపం, సగర వీధి, యాదవ, రజక వీధులు, కొండ కాలనీ, గౌడ బజారు తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ ఏడాది నవరాత్రుల్లో తొమ్మిదో రోజు మంగళవారం రావడంతో పలు గ్రామాల్లో ముందుగానే నిమజ్జన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఇందులో భాగంగా ఆగిరిపల్లి గ్రామంలోని గౌడ బజారులో అంకమ్మతల్లి గుడి వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి సోమవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణలతో విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఊరేగింపును పర్యవేక్షించారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. మండలంలోని ఇతర గ్రామాల్లో నిర్వహించనున్న గణపతి నిమజ్జన కార్యక్రమాలను కూడా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై నాగరాజు ప్రజలకు సూచించారు.

# డంపింగ్ యార్డుతో ప్రజలకు అవస్థలు

### దుర్గంధం, పొగతో రామన్నగూడెం రహదారి ప్రయాణికులకు ఇబ్బందులు

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణం నుంచి రామన్నగూడెం మీదుగా వట్టిగుడిపాడు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న పురపాలక సంఘ డంపింగ్ యార్డుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 ఎకరాల్లో ఉన్న ఈ డంపింగ్ యార్డులో పట్టణంలోని చెత్తాచెదారాన్ని రహదారి పక్కనే పారబోస్తుండటంతో దుర్గంధం, పొగతో పాటు దోమలు, ఈగల బెడద ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు స్పందించి చెత్తను రహదారి పక్కన పారబోకుండా చర్యలు తీసుకుని డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరారు.

# కేప్‌టౌన్‌లో ఘనంగా 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు ప్రారంభం

### సదస్సులో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ వేదికగా 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కామన్వెల్త్ దేశాల మధ్య పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య విలువల బలోపేతం, పరస్పర సహకారం తదితర కీలక అంశాలపై లోతుగా చర్చించేందుకు ఈ అంతర్జాతీయ సదస్సును ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు భారత ప్రతినిధి బృందం




తరఫున పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ఈ సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. వీరితో పాటు భారత బృందంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ హరివంశ్, పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి తదితరులు ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాలుపంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులతో కలిసి భారత ప్రజాప్రతినిధులు ఈ సదస్సులో చురుగ్గా పాల్గొంటున్నారు.





తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. బేడీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం మంగళవాయిద్యాల నడుమ శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులకు వేద మంత్రాలతో ఆలయ పండితులు ఆశీర్వచనాలు పలికారు. సీఎంకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీవారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, టీటీడీ ఛైర్మన్ బీఆర్.నాయుడు, బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.







## ఈనెల 29న ఎస్ఎంసి ఎన్నికలు.



ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.

తుమ్మ గూడెం ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంప వెంకట్రావు మాట్లాడుతూ 2026 మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎంసిల పునర్వ్యవస్థీకరణ"2026 సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎంసి మార్గదర్శకాలు" ఆంగ్లం, తెలుగు భాషల్లో గౌరవనీయులైన భారత ప్రభుత్వ డైరెక్టర్ 2026 మే 20వ తేదీన అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు పంపించ టం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల నిర్వహణ కమిటీల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి ఒక మెమోను జారీ చేసిందనీఈ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ 15.09.2026: ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ. 18.09.2026: ఓటర్ల జాబితా ప్రదర్శన. 25.09.2026: ఓటర్ల జాబితా తుది ప్రచురణ. 29.09.2026: ఎన్నికల నిర్వహణ. జరుగుననీ అన్నారు.కావున తల్లిదండ్రులు ఈ ఎన్నికలలో పాల్గొనాలని తెలియజేసినారు.

## వరిలో కాండం తొలుచు పురుగుపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

కొత్త ఈదర రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయాధికారి జె. భవాని ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పురుగు ఈనిక దశలో పంటను ఎక్కువగా ఆశించి నష్టపరుస్తుందని, ఆశించిన కంకులు పాలు పోసుకోక తెల్ల కంకులుగా మారతాయని తెలిపారు. పిలక లేదా దుబ్బు చేసే దశలో ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు లేదా ఎసిఫేట్ 75 ఎస్పీ మందును లీటరు నీటికి 1.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ పథకాలు పొందేందుకు రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడీ) పొందాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆళ్ల నాని మృతి బాధాకరం: రెడ్డి అప్పలనాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ ఏలూరు ఎమ్మెల్యే, టీడీపీ నాయకుడు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) ఆకస్మిక మృతి పట్ల ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్, ఏలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్రియాశీలక రాజకీయాల్లో ఆళ్ల నాని మళ్లీ చురుకైన పాత్ర పోషిస్తారని భావిస్తున్న సమయంలో ఆయన గుండెపోటుతో మృతి చెందారనే వార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. పదవిలో ఉన్నా, లేకపోయినా అందరితో సౌమ్యంగా, ఆత్మీయంగా మెలిగే స్వభావం ఆళ్ల నాని సొంతమని కొనియాడారు.మంచి మనసున్న ప్రజా నాయకుడితో పాటు ఆత్మీయుడిని కోల్పోవడం ఏలూరు ప్రజలకు పూడ్చలేని లోటని రెడ్డి అప్పలనాయుడు విచారం వ్యక్తం చేశారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.